RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 08 మే 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:286

## గంగుల కమలాకర్ కార్యాలయం వద్ద దాడి.. కౌశిక్ రెడ్డి కారు ధ్వంసం!

**బండి సంజయ్ పై వ్యక్తిగత విమర్శలకు దిగిన కౌశిక్ రెడ్డి**

**డ్రగ్స్ తీసుకోవడం వల్ల సంజయ్ కు బట్టతల వచ్చిందని తీవ్ర వ్యాఖ్యలు**

**కౌశిక్ కారు అద్దాలను ధ్వంసం చేసిన బీజేపీ కార్యకర్తలు**



కరీంనగర్ రాజకీయం ఒక్కసారిగా సెగలు పుట్టిస్తోంది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీసు వద్ద చోటుచేసుకున్న ఈ పరిణామాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీడియా సమావేశంలో బండి సంజయ్‌పై వ్యక్తిగత విమర్శలకు దిగారు. బండి సంజయ్‌కు డ్రగ్స్ అలవాటు ఉందని, తంబాకులో డ్రగ్స్ కలిపి తీసుకోవడం వల్లే ఆయనకు బట్టతల వచ్చిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, డ్రగ్స్ టెస్టుకు తాము సిద్ధమని, బండి సంజయ్ కూడా రావాలని సవాల్ విసిరారు. ఎన్నికల ఖర్చు కోసం గతంలో భార్య పుస్తెలు అమ్మినట్లు చెప్పిన సంజయ్, ఇప్పుడు వేల కోట్లు ఎక్కడి నుంచి తెస్తున్నారని ప్రశ్నించారు.

ఈ వ్యాఖ్యలతో ఆగ్రహించిన బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీసును ముట్టడించారు. కౌశిక్ రెడ్డి లోపల ప్రెస్ మీట్ నిర్వహిస్తుండగానే, బయట ఉన్న ఆయన కారుపై దాడి చేసి అద్దాలను ధ్వంసం చేశారు. అంతేకాకుండా, క్యాంప్ ఆఫీసులోని ఫర్నిచర్‌ను కూడా ధ్వంసం చేశారు. బండి సంజయ్‌కు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నినాదాలతో హోరెత్తించారు.

పరిస్థితి అదుపు తప్పుతుండటంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. క్యాంప్ ఆఫీసు ముట్టడికి ప్రయత్నించిన బీజేపీ శ్రేణులను అడ్డుకోవడానికి లాఠీచార్జ్ చేశారు. ఈ తోపులాటలో పలువురు కార్యకర్తలకు గాయాలయ్యాయి. ప్రస్తుతం కరీంనగర్ పట్టణంలో అదనపు పోలీస్ బలగాలను మోహరించి నిఘాను పెంచారు. గంగుల ఆఫీసు వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## తమిళనాడులో ముక్కోణ రాజకీయ చదరంగం

### రసవత్తరంగా మారిన రాజకీయం



చెన్నై మే 7:అటు పూర్తి మెజార్టీ లేదు. ఇటు కాంగ్రెస్ మినహా ఎవరూ కలిసిరావడం లేదు. మరో ఆరుగురు 'సరే' అంటే తప్ప సీఎం కుర్చీ దక్కని పరిస్థితి. ఎమ్మెల్యేలు చీలకుండా అందర్నీ రిసార్ట్?కి తరలించేసింది ఏఐఏడీఎంకే. మరోదారిలో డీఎంకే. వెరసి తమిళ రాజకీయాల్లో ఓనమాలు దిద్దుకున్న టీవీకే అధినేత విజయ్ ఆదిలోనే కఠిన పరీక్ష ఎదుర్కొంటున్నారు. రాజకీయ అనుభవ లేమి ఆయనలో స్పష్టంగా కనిపిస్తుండగా ప్రభుత్వ ఏర్పాటులో మరింత జాప్యం జరుగుతోంది. ప్రజా తీర్పులో మెజార్టీకి కాస్త వెనుకబడిన ఆ పార్టీ అధినేత ఎలాంటి అడుగులు వేయనున్నారు? అని సర్వత్రా యుత్కంఠం నెలకొంది.ఒకపక్క

తమిళనాడులో రాష్ట్రపతి పాలన విధించాలి- మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి అని శ్రీధర్ వెంబు పేర్కొంటున్నారు. తమిళనాడులో ముక్కోణ రాజకీయ చదరంగం రసవత్తరంగా మారింది. శరవేగంగా మారుతున్న పరిణామాలు క్షణక్షణం ఉత్కంఠ రేపుతున్నాయి. "టీవీకే అధికారంలోకి వస్తుందా? విజయ్ సీఎం పగ్గాలను చేపడతారా?" చివరి క్షణంలో పరిస్థితులు తారుమారవుతాయా? అని తమిళులు మాత్రమే కాదు! యావత్ దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న తరుణమిది. అన్నీ అనుకూలిస్తే గురువారమే (ఈ నెల 7న) చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని టీవీకే అధినేత విజయ్ భావించారు.దక్షిణాదిలోనే అత్యధికంగా (కర్ణాటక 224) 234స్థానాలు కలిగిన తమిళనాడులో టీవీకే పార్టీ 107 స్థానాలు (విజయ్ రెండింట పోటీ) దక్కించుకుంది. ప్రభుత్వ ఏర్పాటుకు 118మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం కాగా, ఏపార్టీకీ పూర్తి మెజార్టీ దక్కని పరిస్థితి. డీఎంకే కూటమి73, ఏఐఏడీఎంకే కూటమి 53స్థానాల్లో విజయం సాధించాయి. ఈ నేపథ్యంలో 107 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలంతో ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్ ముందుకువచ్చి ముందుగా ఈ నెల 6న గవర్నర్ రాజేంద్ర అర్లేకర్?ను కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తిరిగి గురువారం మరో సారి గవర్నర్?ను కలవగా ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన పూర్తి మెజార్టీతో రావాలని సూచించినట్లు సమాచారం.

## తమిళనాడు ప్రజలు టీవీకేకు ఇచ్చిన తీర్పును గవర్నర్ అగౌరవపరుస్తున్నారు

**రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న గవర్నర్**

**తమిళనాడు గవర్నర్ తీరుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తి**



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి హైద్రాబాద్ మే 7 :తమిళనాడు ప్రజలు టీవీకేకు ఇచ్చిన తీర్పును గవర్నర్ అగౌరవపరుస్తున్నారు

రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న గవర్నర్ --- ప్రజాతీర్పును గౌరవించి తీరాలనిటీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు

గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ

108 స్థానాలు గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిన టీవీకేను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించకపోవడం దురదృష్టకరం

గవర్నర్ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేట్లు ఉంది

గవర్నర్ తీసుకుంటున్న నిర్ణయాలు ఢిల్లీలో బీజేపీ హైకమాండ్ నుంచి వస్తున్నాయని అనుమానాలు కలుగుతున్నాయి

సింగిల్ లార్జెస్ట్ పార్టీకి అవకాశమివ్వాలని సర్కారియా కమిషన్, బొమ్మై కేసు సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టంగా చెబుతున్నాయి

గవర్నర్‌కు రాజ్యాంగం చదవడం తెలియదా --- లేక రాజ్యాంగానికి వ్యతిరేఖంగా ప్రవర్తించాలని ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారా?

తమిళనాడులో గవర్నర్ ద్వారా పాలించాలని బీజేపీ చూస్తోంది --- 59 సంవత్సరాల ద్రావిడ పార్టీల పాలనకు ప్రజలు చెక్ పెట్టిన మార్పును అడ్డుకోవడానికి గవర్నర్‌ను ఆయుధంగా వాడుకుంటోంది

కాంగ్రెస్ మద్దతు ప్రకటించిన తర్వాత కూడా అవకాశం ఇవ్వకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

గవర్నర్ కేరళ పర్యటన పేరుతో మరింత జాప్యం చేయడం యాదృచ్ఛికం కాదు --- కుట్ర రాజకీయాల్లో భాగమే

విజయ్ రెండుసార్లు రాజ్‌భవన్‌కు వెళ్ళినా వట్టిచేతులతో తిరిగిరావడం చూస్తే --- గవర్నర్ రాజ్యాంగ పదవిలో ఉన్న బీజేపీ గేట్‌కీపర్ అని స్పష్టమవుతోంది

రాజ్యాంగం ప్రకారం గవర్నర్ హోదా నామమాత్రమే --- విచక్షణాధికారాన్ని బీజేపీ కోసం దుర్వినియోగం చేయడం రాజ్యాంగ ద్రోహం అని విమర్శించారు.

కోట్ల మంది ఓట్లు వేసి విజయ్ పార్టీని గెలిపిస్తే --- వారి కలలను గవర్నర్ రాజ్‌భవన్‌లో బంధించడం ప్రజాస్వామ్యానికి మచ్చ

గవర్నర్ పదవి రాజ్యాంగ పదవి --- దాన్ని బీజేపీ రాజకీయ పావుగా వాడుకుంటే దేశంలో ఫెడరల్

## పాకిస్థాన్‌లోని ఏ ఉగ్రవాద స్థావరం సురక్షితం కాదు

### డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్



జైపూర్ మే 7: పాకిస్థాన్‌లోని ఏ ఉగ్రవాద స్థావరం సురక్షితం కాదని 'ఆపరేషన్ సిందూర్' నిరూపించిందని, ఇది ముగింపు కాదని కేవలం ఆరంభం మాత్రమేనని భారత సైన్యం వెల్లడించింది. సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న పాకిస్థాన్?ను శిక్షించడానికి, గత అర్ధ శతాబ్దంలో భారతదేశం చేపట్టిన అత్యంత విస్తృతమైన పోరాట మిషన్‌గా అభివర్ణించింది. ఆపరేషన్ సిందూర్? నిర్వహించి ఏడాది పూర్తైన నేపథ్యంలో అందుకు సంబంధించిన వివిధ అంశాలను వివరిస్తూ త్రివిధ దళాల అధిపతులు జైపూర్?లో సంయుక్త పత్రికా సమావేశం నిర్వహించారు.

ఆపరేషన్ సిందూర్ ముగింపు కాదు ప్రారంభమని వెల్లడి

ఆపరేషన్ సిందూర్ ప్రపంచవ్యాప్తంగా సైనిక వ్యూహాలకు కొత్త పాఠంగా నిలిచిందని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్? లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు నేటితో ఏడాది పూర్తి అయిన వేళ మాట్లాడిన జనరల్ రాజీవ్, సమాచార, నిఘా, దూాఖీ, సైన్యం వంటి అన్ని విభాగాల మధ్య అద్భుతమైన సమన్వయం విజయానికి కారమణన్నారు. ఈ ఆపరేషన్‌లో బ్రహ్మోస్, ఆకాశ్‌తో సహా మరెన్నో స్వదేశీ ఆయుధాలు నిర్ణయాత్మక పాత్ర పోషించాయన్నారు. అత్యంత తక్కువ సమయంలో ఒక సంక్లిష్టమైన ఆపరేషన్‌కు ప్రణాళిక చేసి అమలు చేశామన్నారు. ఏ ఉగ్ర స్థావరం సురక్షితం కాదని ఆపరేషన్ సిందూర్‌తో స్పష్టమైన సందేశం ఇచ్చామని చెప్పారు. ప్రజలు, భద్రత, సార్వభౌమత్వాన్ని భారత్ కాపాడుకోగలదని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు కాదని, ప్రారంభమని జనరల్ రాజీవ్ ఉద్ఘాటించారు.

## నిజాయితీ, సేవాభావంతో పనిచేయండి

**భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని**

**ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు**





హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్: ఎంతో మంది మధ్య పోటీపడి, నిబద్ధతతో కష్టపడి సాధించిన గ్రూప్-1 డిప్యూటీ కలెక్టర్ల ఉద్యోగాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు సూచించారు.

వ్యక్తిగతంగానే కాకుండా ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకురావాలని, ముఖ్యంగా సమాజంలోని "పూరెస్ట్ ఆఫ్ ది పూర్" కు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలవాలని ఉద్బోధించారు.

రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన 44 మంది గ్రూప్-1 ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు గురువారం మంత్రిగారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ... అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల సమస్యలకు వెంటనే స్పందించాల్సిన కీలక బాధ్యత రెవెన్యూ శాఖ అధికారులపై ఉంటుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఛాలెంజ్‌గా స్వీకరించి ముందుకు సాగితే కలిగే సంతృప్తి అమూల్యమని అన్నారు.

ఆదర్శవంతమైన సేవలతో భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని యువ అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

08 మే 2026 శుక్రవారం

# కాంగ్రెస్ పునరాగమనం...

దక్షిణాదిలో కాంగ్రెస్ హవా కొనసాగుతున్నది. ఇప్పటికే కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అధికారాన్ని దక్కించుకున్న హస్తం పార్టీ, ఇప్పుడు కేరళలోనూ జైత్రయాత్రను కొనసాగించింది. రెండేండ్లుగా దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని నిరూపించుకుంటూ వస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కర్నాటకలో మొత్తం 224 స్థానాలకుగాను కాంగ్రెస్ ఏకంగా 135 స్థానాలను గెలుచుకుని భారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇక్కడ బీజేపీని కేవలం 66 స్థానాలకే పరిమితం చేసి తన సత్తా చాటింది. తెలంగాణలోనూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు బ్రేక్ వేస్తూ కాంగ్రెస్ సంచలన విజయం సాధించింది. మొత్తం 119 స్థానాల్లో కాం గ్రెస్ 65 స్థానాలను గెలుచుకొని రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారాన్ని చేజిక్కించుకుంది. కర్నాటక, తెలంగాణ తర్వాత ఇప్పుడు కేరళలోనూ విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలే స్తున్నది. ఈ విజయంతో దక్షిణాదిలో ప్రధాన రాష్ట్రాలన్నీ ఇప్పుడు కాంగ్రెస్ ఖాతాలో చేరాయి.తాజాగా.. వెలువడిన కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) ప్రభంజనం సృష్టించింది. దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్) పాలనకు చరమగీతం పాడుతూ, కేరళ ఓటర్లు యూడీఎఫ్ వైపు మొగ్గు చూపారు.మొత్తం 140 స్థానాలు ఉన్న కేరళ అసెంబ్లీలో, యూడీఎఫ్ 102 స్థానాల్లో విజయం సాధించి స్పష్టమైన మెజారిటీని దక్కించుకుంది. ఇందులో ఒక్క కాంగ్రెస్ పార్టీయే 63 స్థానాలను గెలుచుకోవడం విశేషం. పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ కేవలం 35 స్థానాలకే పరిమితమైంది. 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పశ్చిమ బెంగాల్, అస్సాంలలో బీజేపీకి అధికారాన్ని కట్టబెట్టి ఉండవచ్చు. కానీ ఈ గణాంకాల వెనుక భారత రాజకీయ గమనాన్ని మార్చగల ఒక లోతైన కథ దాగి ఉంది. అది 'కాంగ్రెస్ పార్టీ పునరాగమనం'. పైకి ఓటమిలా కనిపిస్తున్నా, వ్యూహాత్మకంగా చూస్తే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీయే అతిపెద్ద రాజకీయ లబ్ధిదారుగా అవతరించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ముఖ్యంగా మలబార్ రీజియన్‌లో ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) తో కలిసి కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది.క్షిణ భారతదేశం కాంగ్రెస్ ఒక అభేద్యమైన కంచుకోట అని, ఇక్కడ బీజేపీ గడ్డు రాజకీయ పరిస్థితులను ఎదుర్కొంటోందని కేరళ ఫలితాలు మరోసారి నిరూపిస్తున్నాయి. ఈ విధంగా దక్షిణాన కర్ణాటక, తెలంగాణల తర్వాత కేరళలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడనుంది. నిజానికి కేరళలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల చరిష్మా, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు సురక్షిత ప్రాంతంగా మార్చాయి. కర్ణాటక, తెలంగాణ తర్వాత కేరళలోనూ గెలవడంతో దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్ ఒక తిరుగులేని శక్తిగా ఎదిగింది. ఇక్కడ బీజేపీ ఎంత ప్రయత్నించినప్పటికీ, తన స్థానాలను పెంచుకోలేకపోయింది.2021లో బెంగాల్‌లో కాంగ్రెస్ రాష్ట్రంలో పూర్తిగా కనుమరుగు అయ్యింది. కానీ ఈ దఫా జరిగిన ఎన్నికల్లో బెంగాల్‌లో కాంగ్రెస్ 3% ఓట్ల వాటాను సంపాదించి, రెండు సీట్లను కూడా గెలుచుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ బలహీనపడటం కాంగ్రెస్‌కు వరంగా మారింది. టీఎంసీ పతనం తర్వాత ఏర్పడిన ప్రతిపక్ష శూన్యతను పూరించడానికి లౌకికవాద ఓటర్లు మళ్లీ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో ఇక్కడ పోరు బీజేపీ వర్సెస్ కాంగ్రెస్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత 15 ఏళ్లుగా మమతా బెనర్జీతో సంబంధం ఉన్న ముస్లిం ప్రాబల్య ప్రాంతంలో తన రాజకీయ పట్టును బలపరుచుకునేందుకు కాంగ్రెస్‌కు ఇప్పుడు అవకాశం ఉంది. బెంగాల్‌లో అధికార మార్పిడి భవిష్యత్తులో బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటీకి దారితీయవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక తమిళనాడులో నిజానికి రాష్ట్రంలో కాంగ్రెస్ ద్రావిడ రాజకీయ పార్టీల కారణంగానే అధికారం కోల్పోయి, తిరిగి రాలేక కేవలం ఒక 'జూనియర్ భాగస్వామి'గా మిగిలిపోయింది. కానీ ఇప్పుడు విజయ్ పార్టీ గెలుపు, అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి టీవీకేకు కాంగ్రెస్ అవసరం ఏర్పడటం చూస్తుంటే.. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. అస్సాంలో మైనారిటీ ఓటర్లు పూర్తిగా కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. బద్రుద్దీన్ అజ్మల్ ఓటమి అస్సాం భవిష్యత్ రాజకీయాలను ద్విముఖంగా మార్చేసింది. ఇప్పుడు బీజేపీకి ఓట్లను చీల్చే పార్టీలు ఏవీ మిగలకపోవడంతో, భవిష్యత్తులో కాంగ్రెస్‌కు అధికార పీఠం సులువుగా చేజిక్కించుకునే మార్గం కనిపిస్తోంది. ఐదు రాష్ట్రాల్లోని ఎన్నికల ఫలితాలు మమతా బెనర్జీ, స్టాలిన్, బద్రుద్దీన్ అజ్మల్ వంటి నాయకులను బలహీనపరిచి, ప్రతిపక్ష "ఇండియా" కూటమిలో కాంగ్రెస్‌ను అత్యంత శక్తివంతమైన పాత్రలో నిలబెట్టాయి. గత కొన్ని దశాబ్దాలుగా ప్రాంతీయ పార్టీలైన టీఎంసీ, డీఎంకే బలంగా ఉండటం కాంగ్రెస్‌కు అతిపెద్ద సమస్యగా ఉండేది. ఈ 2026 ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు దేశ వ్యాప్తంగా ఒక కొత్త "అవకాశాన్ని" కల్పించాయని విశ్లేషకులు చెబుతున్నారు. బీజేపీ 'సాంస్కృతిక జాతీయవాదం'కు వ్యతిరేకంగా 'రాజ్యాంగ జాతీయవాదం'ను నిలబెట్టి ఓట్లు గెలుచుకోగలమని నిరూపించుకోవడానికి కాంగ్రెస్‌కు ఒక అవకాశం లభించిందని అంటున్నారు.2026 ఎన్నికల ఫలితాలు బీజేపీకి అధికారాన్ని ఇవ్వడంతో పాటు, కాంగ్రెస్‌కు ఒక ఆశాకిరణాన్ని కూడా అందించాయి. ఇకపై కాంగ్రెస్ కేవలం ఒక పార్టీ మాత్రమే కాదని, బీజేపీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న ఏకైక శక్తి అని నిరూపించుకుంది.

# పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

**భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన**

**అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా అభివృద్ధి ప్రణాళికలు**

**'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు**




అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా... పదేళ్లలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా... భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. గురువారం ముంబైలో నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల 'అర్బన్ కొలాప్స్' కోరల్లో చిక్కుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. కేవలం టెక్ కంపెనీలే కాకుండా... బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్యం తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయన్నారు. గతేడాది 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది కొత్తగా 100 జీసీసీలను ప్రారంభించి... వాటిల్లో కొత్తగా లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకే పరిమితం చేయకుండా... వాటిని 'గ్లోబల్ వాల్యూ సెంటర్లు'గా మార్చేలా ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లో ఉన్న 'సిలికాన్ డెన్సిటీ (విభిన్న రంగాల నిపుణుల లభ్యత)'ని అందిపుచ్చుకుని 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాస్కాం ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 6న మలేషియాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కేటీఆర్ కు ఆహ్వానం



హైదరాబాద్, మే 2026:బీఆర్ఎస్ మలేషియా ఆధ్వర్యంలో జూన్ 6, 2026న కౌలాలంపూర్‌లోని మాట్రేడ్ ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేష్ బిగాల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మలేషియా ప్రతినిధులు మారుతి కుర్మా, చిట్టిబాబు, శ్రీధర్, ప్రియా తదితరులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారిని కలిసి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు.

ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ స్వీకరించి, జూన్ 6న మలేషియాలో జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరవుతున్నట్లు ధృవీకరించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎల్. రమణ గారు, మాజీ ఎమ్మెల్యే జి. కిషోర్ గారు కూడా పాల్గొన్నారు.

తెలంగాణ మరియు తెలుగు ప్రజలను ఒక వేదికపైకి తీసుకువచ్చి, ఈ చారిత్రాత్మక వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ మలేషియా విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.

## కరీంనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై బీజేపీ శ్రేణులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## ...మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు

ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా? లేనట్లా?

ఏకంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం అత్యంత దురదృష్టకరం.

దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని, రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

ఇలాంటి దాడులు ఆపకపోతే... ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నాం.

# కాశినాయన మండలంలో వైఎస్ఆర్సీపీకి భారీ షాక్.. రితేష్ రెడ్డి సమక్షంలో టీడీపీలోకి 20 కుటుంబాల చేరిక!



బద్వేలు వైఎస్ఆర్సీపీ నుంచి గురువారం టీడీపీలోకి భారీగా చేరికలు సాగుతున్నాయి.కాశినాయన మండలం, ఇటుకలపాడు పంచాయతీ కొట్టాలపల్లి గ్రామంలో వైఎస్ఆర్సీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రితేష్ రెడ్డి సమక్షంలో సుమారు 20 కుటుంబాలు వైఎస్ఆర్సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. కాశినాయన మండలం సొసైటీ అధ్యక్షుడు బంగారు గురువు రెడ్డి, కొట్టాలపల్లి టీడీపీ నాయకుడు కె. మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రితేష్ రెడ్డి పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు:ఎం. నారాయణరెడ్డి, ఎం. మల్లికార్జునరెడ్డి, వి. కేశవరెడ్డి, కే. వెంకటరామిరెడ్డి, ఎం. నర్సింహులు, జి. పోలయ్య, ఎం. వెంకటసుబ్బయ్య, ఎం. రవీంద్రారెడ్డి, వి. పెద్ద ఖాదర్ రెడ్డి, జి. నాగరాజు, కే. కృష్ణారెడ్డి, వీరయ్య, పోలయ్య, దేవినేని కృష్ణారెడ్డి మరియు ఇతర కుటుంబ సభ్యులు.ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారదర్శక పాలన పట్ల ప్రజల్లో పూర్తి నమ్మకం ఏర్పడిందని, అందుకే స్వచ్ఛందంగా టీడీపీలోకి వస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిష్కరించడమే తన బాధ్యత అని, పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి , రోహిత్ రెడ్డి బాలయ్య పల్లె కృష్ణారెడ్డి దుగ్గిరెడ్డి రామచంద్రయ్య నాయుడు రామ సుబ్బారెడ్డి రమణారెడ్డి ఎల్ ఎస్ బి డ్యామ్ చైర్మన్ ఈగ వెంకట రమణ రెడ్డి బద్వేలు మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి బద్వేల్ మాజీ ఎంపీపీ ప్రతాపరెడ్డి రంగసముద్రం పంచాయతీ ఎంపీటీసీ కల్వకూరి రమణ మండల స్థాయి నాయకులు, గ్రామ ముఖ్య నేతలు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్' భారత శౌర్యానికి నిదర్శనం


**ఉగ్రవాదానికి ఆశ్రయం ఇచ్చే శక్తులకు ఇది గట్టి హెచ్చరిక**
**బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు**

హైదరాబాద్ మే7: 'ఆపరేషన్ సిందూర్' భారత శౌర్యానికి నిదర్శనమని, ఉగ్రవాదానికి ఆశ్రయం ఇచ్చే శక్తులకు ఇది గట్టి హెచ్చరిక అని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు.



పాకిస్థాన్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తూ భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. బిజెపి రిటైర్డ్ ఆర్మీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు ముఖ్య అతిథిగా పాల్గొని, తొలుత ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపుతూ, పహల్గామ్ దాడికి ప్రతీకారంగా లష్కర్, జైష్ వంటి ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం విరుచుకుపడి ఉగ్రవాదులను మట్టుబెట్టడం భారత శౌర్యానికి నిదర్శనమని కొనియాడారు. ఈ విజయం దేశ భద్రత పట్ల నరేంద్ర మోదీ ప్రభుత్వ కఠిన వైఖరిని చాటిచెబుతోందని ఆయన పేర్కొన్నారు.

# చైనాలో అవినీతికి పాల్పడిన ఇద్దరు మాజీ రక్షణ మంత్రులకు మరణ శిక్ష



న్యూ డిల్లి మే 7:చైనాలో అవినీతికి పాల్పడిన ఇద్దరు మాజీ రక్షణ మంత్రులకు ఆ దేశ న్యాయస్థానం మరణ శిక్ష విధించింది. మాజీ రక్షణ మంత్రులు వీ ఫెంగ్, లీ షాంగ్‌ఫులు భారీస్థాయిలో అవినీతికి పాల్పడినట్లు తేలడంతో వారికి మరణ శిక్ష విధిస్తూ అక్కడి న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అయితే రెండేళ్ల పాటు వీరికి శిక్ష అమలుపై తాత్కాలిక నిలిపివేత ఇచ్చింది. రెండేళ్ల పాటు సత్ప్రవర్తనతో ఉంటే ఈ మరణశిక్ష జీవిత ఖైదుగా మారే అవకాశం ఉంటుంది. తమ పదవులుఅడ్డం పెట్టుకుని ఫెంగ్, షాంగ్‌ఫులు భారీగా ముడుపులు స్వీకరించినట్లు దర్యాప్తులో తేలింది. చైనా సైన్యంలోని కీలకమైన రాకెట్ ఫోర్స్ విభాగంలో నిధుల మళ్లింపు, పరికరాల కొనుగోలులో అవకతవకలకు పాల్పడినట్లు బయటపడింది.

# జూన్ 8న హైదరాబాద్‌లో చేప ప్రసాదం పంపిణీ..



హైదరాబాద్ మే 7 హైదరాబాద్ నగరంలో ఏటా ఇచ్చే చేప ప్రసాదం పంపిణీకి ముహూర్తం ఖరారైంది. ఈ ఏడాది జూన్ 8వ తేదీన బత్తిని కుటుంబం ఈ మందును పంపిణీ చేయనుంది. ఆస్తమా, శ్వాసకోశ ఇబ్బందులతో బాధపడే వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా భారీగా జనం వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. చేప మందు పంపిణీ కార్యక్రమం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరగనుంది. మృగశిర కార్తె సందర్భంగా బత్తిని హరినాథ్ గౌడ్ వారసులు ఈ సేవను అందిస్తారు. వేలాది మంది వచ్చే అవకాశం ఉన్నందున ఎగ్జిబిషన్ మైదానంలో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రసాదం కోసం వచ్చే వారు ముందుగానే వేదిక వద్దకు చేరుకోవడం మంచిది.

దశాబ్దాల కాలంగా బత్తిని కుటుంబ సభ్యులు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. దీనిని తీసుకోవడానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా జనం వస్తుంటారు. ప్రభుత్వం కూడా భక్తుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటోంది. జూన్ 8న ఉదయం నుంచే పంపిణీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుంది.

# విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతి ఘనంగా నివాళులర్పించిన జిల్లా పోలీసులు

అనకాపల్లి, మే 7: మన్యం వీరుడు, భారత స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా, అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.??జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి, పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఆయన త్యాగాలను స్మరిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి సమర్పించారు.?ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శ్రీ ఎల్.మోహన రావు గారు మాట్లాడుతూ... బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన ధీశాలి అల్లూరి అని, సాయుధ పోరాటం ద్వారానే స్వేచ్ఛ సాధ్యమని నమ్మిన మహనీయుడని కొనియాడారు.?గిరిజనుల హక్కుల కోసం, వారిపై జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా మన్యం ప్రజలను ఏకం చేసిన తీరు అద్వితీయమని పేర్కొన్నారు.?1924 మే 7న ఆయన భౌతికంగా మనకు దూరమైనా, ఆయన చూపిన ధైర్యం, దేశభక్తి ప్రతి భారతీయుడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు.??ఈ కార్యక్రమంలో ఎస్.బి డిఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, ఇన్స్పెక్టర్లు టీ.లక్ష్మి, సేనం రమేష్, పిల్లా రమేష్, బి.రామకృష్ణారావు, ఎస్సైలు ప్రసాద్, సురేష్ బాబు, సురేంద్ర కుమార్ మరియు జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొని అల్లూరి కి నివాళులు అర్పించారు.?అల్లూరి వంటి మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, దేశ సేవలో ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా పోలీసు శాఖ పిలుపునిచ్చింది.

# అబ్బాయిల కోసం పోస్టాఫీస్ అద్దిరిపోయే పథకాలు – తక్కువ రిస్క్ పెట్టుబడితో ఎక్కువ లాభాలు!




న్యూ డిల్లి మే 7;ఏ తల్లిదండ్రులైనా పిల్లలు తమ కన్నా మంచి స్థానంలో ఉండాలని కోరుకుంటారు. చదువుల దగ్గర నుంచి వాళ్లు ఆర్థికంగా స్థిరపడేవరకు అండగా నిలిచేందుకు ప్రయత్నిస్తారు. అందుకే పిల్లల చిన్నతనం నుంచే వారి పేరు మీద సేవింగ్స్? ప్రారంభిస్తుంటారు. ఈ క్రమంలోనే రిస్క్? లేని, ఆకర్షణీయమైన వడ్డీలు అందించే పోస్టాఫీసులో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. అయితే పోస్టాఫీస్?లో కేవలం అమ్మాయిలకు మాత్రమే పథకాలు ఉన్నాయని భావిస్తుంటారు. కానీ మగపిల్లల కోసం కూడా ఎన్నో పథకాలు ఉన్నాయి. ఇంతకీ ఆ పథకాలు ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.

కిసాన్ వికాస్ పత్ర పథకం : 1988లో కిసాన్ వికాస్ పత్ర స్కీమ్?ను ఇండియన్? పోస్టాఫీస్? ప్రారంభించింది. ఇది మగ పిల్లల కోసం ఒక స్వల్పకాలిక పొదుపు పథకం. ఇది తక్కువ ఆదాయంతో పాటు మధ్యతరగతి కుటుంబాలకు సరిపోతుంది.

18 సంవత్సరాలు నిండిన ఎవరైనా ఈ పథకానికి అర్హులు. మైనర్? అయితే వారి కుటుంబ సభ్యులు స్టార్ట్? చేయవచ్చు.

కనీస పెట్టుబడి రూ.1000 ఉండగా, గరిష్ఠంగా ఎంతైనా పెట్టుబడి పెట్టుకోవచ్చు.

మే 2026 నాటికి ఈ పథకంలో వడ్డీ రేటు సంవత్సరానికి 7.9 శాతంగా ఉంది.

ఈ స్కీమ్?లో పెట్టిన నిధులను ముందుగానే విత్?డ్రా చేసుకోవచ్చు.

ఈ స్కీమ్?ను ఒక పోస్టాఫీసు నుంచి మరో పోస్టాఫీసుకు బదిలీ చేసుకోవచ్చు.

ఈ పథకం మెచ్యూరిటీ పీరియడ్ 10 సంవత్సరాల 4 నెలలు. లోన్ తీసుకునే వెసులుబాటు ఉంది.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్: ఇది తక్కువ రిస్క్? కలిగి ఫిక్స్?డ్ ఇన్?కమ్ ఉన్న పథకం. పన్ను ప్రయోజనాలతోపాటు చిన్న, మధ్య తరగతి ప్రజలను పొదుపు చేసేలా ప్రోత్సహించడం ఈ పథకం లక్ష్యం

18 సంవత్సరాలు ఉన్న వారు అర్హులు. అంతకంటే తక్కువ వయసు ఉంటే తల్లిదండ్రులు లేదా సంరక్షకులు అప్లై చేసుకోవచ్చు.

ఈ పథకంలో మినిమమ్? రూ.1000 పెట్టుబడి పెట్టొచ్చు. గరిష్ఠ పెట్టుబడిపై పరిమితి లేదు.

ఈ పథకంలో వడ్డీరేటు సంవత్సరానికి 7.7 శాతంగా ఉంది.

ఎన్?ఎస్?సీ మెచ్యూరిటీ కాలం– 5 సంవత్సరాలు.

లాక్ ఇన్ టెన్యూర్–5 సంవత్సరాలు.

ఈ పథకం ద్వారా లక్షన్నర రూపాయల వరకు పన్ను ప్రయోజనాలను క్లెయిమ్ చేయవచ్చు.

పోస్టాఫీస్? మంత్లీ ఇన్?కమ్? స్కీమ్?: మగపిల్లల కోసం పోస్టాఫీస్ అందిస్తున్న మరో పొదుపు స్కీమ్ మంత్లీ ఇన్?కమ్? స్కీమ్?. ఇందులో పెట్టుబడి పెడితే స్థిరమైన ఆదాయం పొందొచ్చు. తక్కువ రిస్క్ ఉండటంతో పాటు నెలనెలా డబ్బులు పొందవచ్చు.

ఈ పథకంలో కనిష్ఠంగా రూ.1000, గరిష్ఠంగా రూ.9లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. జాయింట్?గా అయితే 15 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టొచ్చు.

ఈ పథకంలో వడ్డీ రేటు మే 2026 నాటికి 7.4 శాతంగా ఉంది. నెలవారీగా ఇందులో వడ్డీ చెల్లింపులు ఉంటాయి.

మెచ్యూరిటీ కాలం 5 సంవత్సరాలు.

పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్ పథకం : మగపిల్లల కోసం పోస్టాఫీస్ అందిస్తున్న మరొక మంచి పథకం రికరింగ్? డిపాజిట్?. బ్యాంక్‌లోని సేవింగ్స్? ఖాతాతో పోలిస్తే ఇది అధిక వడ్డీ రేటును అందించే రికరింగ్ డిపాజిట్ ప్లాన్. ఈ పథకం కింద తల్లిదండ్రులు 5 సంవత్సరాల పాటు ప్రతి నెలా నిర్దిష్ట మొత్తాన్ని ఖాతాలో ఆదా చేసుకోవచ్చు.

ఈ పథకం కాలవ్యవధి 5 సంవత్సరాలు. లాక్ ఇన్ పీరియడ్ 3 నెలలు.

కనిష్ఠ పెట్టుబడి రూ.100, గరిష్ఠ పెట్టుబడిపై పరిమితి లేదు.

ఈ స్కీమ్?లో ప్రస్తుత వడ్డీ రేటు సంవత్సరానికి 6.7శాతంగా ఉంది.

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్ : ఈ స్కీమ్ పన్నులను ఆదా చేయడానికి బెస్ట్?. తక్కువ రిస్క్?తో ఎక్కువ లాభం పొందవచ్చు. ఇందులోనూ నామినేషన్ సదుపాయం ఉంటుంది. ప్రాఫీ అనేది ఆకర్షణీయమైన వడ్డీ రేటుతో లభించే పెట్టుబడిపై మంచి రాబడిని అందిస్తుంది

ఈ స్కీమ్?లో కనిష్ఠంగా రూ.500, గరిష్ఠంగా రూ.1.5లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

ప్రాఫీ 15 సంవత్సరాల లాక్ ఇన్ పదవీకాలంతో వస్తుంది.

సమయం ముగిసిన తర్వాత కాల వ్యవధిని మరో 5 ఏళ్లు పొడిగించవచ్చు.

ఈ పథకంలో మైనర్ పేరుతో ఖాతా తెరవవచ్చు. మూడు సంవత్సరాల తర్వాత లోన్? తీసుకోవచ్చు.

ఈ స్కీమ్?లో మే 2026 నాటికి వడ్డీ రేటు 7.1%గా ఉంది.

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80జ ప్రకారం లక్షన్నర రూపాయల వరకు పన్ను ప్రయోజనాలు లభిస్తాయి.

# బీసీల ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన తర్వాతే ప్రధాని తెలంగాణకు రావాలి

**లేదంటే పదిన రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ర్యాలీలు చేపడతాం**
**బీసీ సమస్యలు పరిష్కరించకుండా బీసీలను నమ్మించి మోసం చేస్తున్న కేంద్రశీ**
**ప్రధాని సమయం ఇస్తే అఖిలపక్షంతో కలుస్తాం**
**ఇవ్వకపోయినా బీసీ కులగణనపై ప్రధాని స్పందిస్తే, వారి పర్యటనను స్వాగతిస్తాం**
**అఖిలపక్ష బీసీ నేతల వెల్లడి**

నరేంద్ర మోడీ బీసీలకు చేసిన మేలు ఏమీ లేదని, పైగా దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగణన చేపడతామని చెప్పి, తీరా ఇప్పుడు కులగనన చేయకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు .ఈ సమావేశం లో వి.హనుమంత రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్,తదితరులు మాట్లాడారు

ఈ సందర్భంగా ప్రధానికి అందించిన పది ప్రశ్నలను జాజుల శ్రీనివాస్ గౌడ్ మీడియాకు విడుదల చేసారు.



హైద్రాబాద్ మే 7: బీసీల ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన తర్వాతే ప్రధాని తెలంగాణకు రావాలని

లేదంటే పదిన రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ర్యాలీలు చేపడతామని బిసి అఖిలపక్ష నేతలు వెల్లడించారు.గురువారం బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది.ఈ సమావిహానికి బిసి కుల సంఘాల జేఏసీ చెర్మెన్ కుందారపు గణేష్ చారి సమనవ్యయ కర్తగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా

నేతలు మాట్లాడుతూ బీసీ సమస్యలు పరిష్కరించకుండా బీసీలను నమ్మించికేంద్రం మోసం చేస్తున్నదాని విమర్శించారు.

ప్రధాని సమయం ఇస్తే అఖిలపక్షంతో కలుస్తాం ఇవ్వకపోయినా బీసీ కులగణనపై ప్రధాని స్పందిస్తే, వారి పర్యటనను స్వాగతిస్తాం మన్నారు గత 11 ఏళ్ల పాలనలో బిజెపి బీసీలకు వరగబెట్టింది ఏమీ లేదని, ముచ్చటగా మూడోసారి ప్రధానిగా పదవి బాధ్యతలు చేపట్టిన

ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందరం గణేష్ చారి,

బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, టీజేఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జస్వంత్ కుమార్, డెమొక్రటిక్ ఫ్రంట్ చైర్మన్ కోల జనార్దన్ గౌడ్, బూడిద మల్లికార్జున్ యాదవ్, పానుగంటి విజయ్ గౌడ్, గూడూరు భాస్కర్ మేరు,

తదితరులు పాల్గొన్నారు.

# రఘువీరాకు రాజ్యసభ...?

అనంతపురం, మే 7, ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి ప్రారంభం అయింది. జూన్లో నలుగురు రాజ్యసభ సభ్యులు ఏపీ నుంచి పదవీ విరమణ చేయనున్నారు. అయితే ఆ నాలుగు పదవులు కూడా కూటమికి దక్కనున్నాయి. ఎందుకంటే ఏపీలో కూటమి ఏకపక్షంగా బలంగా ఉంది. అందుకే ఆ నాలుగు పదవులు కూటమి ఖాతాలో పడనున్నాయి. అయితే అనూహ్యంగా ఏపీకి చెందిన ఓ కాంగ్రెస్ నేతకు రాజ్యసభ పదవి దక్కనున్నట్లు పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన ఆ నేత ప్రస్తుతం.. ఏఐసీసీలో చోటు దక్కించుకున్నారు. ఆయనకు రాజ్యసభ పదవి దక్కడం ఖాయమన్న టాక్ నడుస్తోంది. అయితే అది ఏపీ నుంచి కాదు. కర్ణాటక నుంచి ఆయన నామినేట్ కానున్నట్లు తెలుస్తోంది. ఆయనే నీలకంఠాపురం రఘువీరారెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ మంత్రిగా వ్యవహరించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. ప్రస్తుతం ఏఐసీసీ మెంబర్ గా ఉన్న ఆయనకు ఈసారి రాజ్యసభ ఛాన్స్ తప్పదు అన్న టాక్ నడుస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గం నుంచి తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించారు రఘువీరారెడ్డి. 1985లో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ఆయన స్వల్పకాలంలోనే ఎమ్మెల్యే అయ్యారు. 1989లో తొలిసారిగా మడకశిర నియోజకవర్గం నుంచి గెలిచారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి మంత్రివర్గంలో పశుసంవర్ధక శాఖ మంత్రిగా పదవి చేపట్టారు. 1994 ఎన్నికల్లో మాత్రం ఓడిపోయారు. 1999లో రెండోసారి గెలిచారు. 2004లో గెలిచి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి అయ్యారు. 2009లో సైతం కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసి గెలిచారు రఘువీరారెడ్డి. మూడోసారి మంత్రి పదవి చేపట్టారు. రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్లలో కొనసాగుతూ వచ్చారు. రాష్ట్ర విభజనతో చాలామంది కాంగ్రెస్ పార్టీ నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇతర పార్టీల్లో చేరిపోయారు. రఘువీరారెడ్డి మాత్రం ఆ పని చేయలేదు. పైగా ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం ఏఐసీసీ మెంబర్గా కొనసాగుతున్నారు.అనంతపురం జిల్లా బెంగళూరుకు దగ్గరగా ఉంటుంది. కర్ణాటక రాజకీయాల్లో అక్కడ నేతలు యాక్టివ్ గా ఉంటారు. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కర్ణాటకలో కాంగ్రెస్ ఇన్చార్జిగా కూడా కొన్ని నియోజకవర్గాలకు వ్యవహరించారు రఘువీరారెడ్డి. బెంగళూరు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో పర్యటనలు చేసి ఎన్నికల ప్రచారం చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. అందుకే ఇప్పుడు కర్ణాటక నుంచి రాజ్యసభకు రఘువీరారెడ్డిని ప్రమోట్ చేస్తారని తెలుస్తోంది. ఆ రాష్ట్రం నుంచి నాలుగు రాజ్యసభ పదవులు ఖాళీ అవుతున్నాయి. అందులో మూడు పదవులు కాంగ్రెస్ కూటమికి దక్కడం ఖాయం. అందుకే రఘువీరా పేరును కర్ణాటక కాంగ్రెస్ పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. తప్పకుండా ఆయన రాజ్యసభ పదవికి ఎంపిక చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# గుంటూరు చుట్టూ ఆరు కారిడార్లు

గుంటూరు, మే 7, గుంటూరు నగర రూపురేఖలను సమూలంగా మార్చేందుకు నగరపాలక సంస్థ భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. రాజధాని ప్రాంతంలో కీలకమైన నగరంగా ఉన్న గుంటూరును మరింత సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు ఆరు ప్రధాన మార్గాలను 'మోడల్ కారిడార్లు'గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. సుమారు రూ. 210 కోట్ల అంచనా వ్యయంతో 39.3 కిలోమీటర్ల మేర ఈ రహదారులను ఆధునిక హంగులతో తీర్చిదిద్దనున్నారు.

అభివృద్ధి చేయనున్న ఆరు కారిడార్లు..

చుట్టుగుంట సెంటర్ ? గోరంట్ల రోడ్డు: 8 కి.మీ పొడవునా అమరావతి రోడ్డు వరకు విస్తరణ.

మద్రాసు గుంటూరు రోడ్డు: దండిమార్చి విగ్రహం నుండి అంకిరెడ్డిపాలెం వరకు 8 కి.మీ మేర అభివృద్ధి.

ఇన్నర్ రింగ్ రోడ్డు: మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు నుండి జాతీయ రహదారి అనుసంధానం వరకు 12 కి.మీ.

పొన్నూరు రోడ్డు: బీఆర్ స్టేడియం నుండి బైపాస్ వరకు 4.5 కి.మీ.

గుంటూరు ? హనుమాన్ పాలెం రోడ్డు: చాకలి చెరువు నుండి బైపాస్ వరకు 3.8 కి.మీ.

గుంటూరు వీఐపీ రోడ్డు: వెస్ట్ పోలీస్ స్టేషన్ నుండి బైపాస్ వరకు 3 కి.మీ మేర ఆధునికీకరణ.

ప్రత్యేకంగా వెండింగ్ జోన్లు..

ఈ ప్రాజెక్టులో భాగంగా కేవలం రోడ్ల విస్తరణే కాకుండా.. పాదచారుల కోసం ప్రత్యేక నడక మార్గాలు, సైకిల్ ట్రాకులు, కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు స్మార్ట్ బస్ స్టాప్‌లు, ఆధునిక మరుగుదొడ్లు, డివైడర్ల మధ్య పచ్చదనం, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఆధునిక బోలార్డ్స్‌ను ఏర్పాటు చేస్తారు. చిరువ్యాపారుల కోసం ప్రత్యేకంగా వెండింగ్ జోన్లను కూడా క్రమబద్ధీకరించనున్నారు. ఈ కారిడార్ల ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా, నగర జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని కమిషనర్ మయూర్ అశోక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# యువతుల ఫోటోలతో నకిలీ ప్రొఫైల్స్

గుంటూరు, మే 7, సైబర్ నేరగాళ్ల మాయలో సామాన్యులే కాదు, చదువుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు సైతం పడి లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో అందమైన యువతుల ఫోటోలతో నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి, పెళ్లి పేరుతో నమ్మించి నిలువునా ముంచేస్తున్న ముఠాలు గుంటూరులో పంజా విసిరాయి. కేవలం నెల రోజుల వ్యవధిలో ఇద్దరు ఐటీ ఉద్యోగులు ఈ కేటుగాళ్ల చేతిలో చిక్కి సుమారు 11 లక్షల రూపాయలు కోల్పోయారు.నేరగాళ్లు ముందుగా మ్యాట్రిమోనీ సైట్లలో పరిచయమై, ఆ తర్వాత వాట్సాప్ కాల్స్ ద్వారా బాధితులతో సన్నిహితంగా మాట్లాడుతున్నారు. తాము కూడా ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నామని, ఆస్తులు ఉన్నాయని నమ్మబలుకుతున్నారు. నమ్మకం కుదిరిన తర్వాత, "మన భవిష్యత్తు కోసం ఈ వెబ్‌సైట్‌లో ఇన్వెస్ట్ చేద్దాం.. మంచి లాభాలు వస్తాయి" అని ఆశ చూపుతున్నారు. వారి మాటలు నమ్మిన బాధితులు వారు పంపిన లింకుల్లో డబ్బులు డిపాజిట్ చేస్తున్నారు.పాతగుంటూరుకు చెందిన ఒక ఇంజనీర్ సుమారు రూ. 7 లక్షలు, అరండల్‌పేటకు చెందిన మరో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రూ. 4 లక్షలు ఈ విధంగా పోగొట్టుకున్నారు. బాధితులు డబ్బులు జమ చేసిన కొద్దిరోజులకే సదరు యువతుల ఫోన్ నంబర్లు స్విచ్ఛాఫ్ అవ్వడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. ఈ సొమ్ము విదేశీ ఖాతాల్లోకి వెళ్లడం వల్ల రికవరీ చేయడం సవాలుగా మారిందని పోలీసులు చెబుతున్నారు. అపరిచిత వ్యక్తుల పెట్టుబడి సలహాలను నమ్మి మోసపోవద్దని సైబర్ క్రైమ్ విభాగం హెచ్చరిస్తోంది.

# పవన్ తప్పటడుగులు వేశారా...
# సోషల్ మీడియాలో ప్రశ్నలు



కాకినాడ, మే 7, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వేసిన రాజకీయ అడుగు ఆయనను ముఖ్యమంత్రిని కానివ్వకుండా చేశాయి. ఆయనసరైన సమయంలో ఎంట్రీ ఇవ్వకపోవడంతో పాటు, పార్టీ పెట్టిన వెంటనే ఇతర పార్టీలకు మద్దతు ప్రకటించడం కూడా ఆయన ముఖ్యమంత్రి కాకపోవడానికి కారణాలయ్యాయి. 2014లో పార్టీ పెట్టి పోటీ చేయకుండా బీజేపీ, టీడీపీకి బేషరతుగా మద్దతు ఇవ్వడంతోనే ఆయన రాజకీయ ప్రయాణం డిప్యూటీ సీఎం వరకే నిలిచిపోయిందంటున్నారు. పవన్ కళ్యాణ్ తమిళనాడు ఎన్నికలను చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. ధైర్యాన్ని ప్రదర్శించలేకపోవడం, రాజకీయ శూన్యత ఉందా? లేదా? అన్నది చూసుకోకుండా పార్టీ పెట్టడం కూడా పవన్ ను సీఎం కుర్చీకి దూరం చేసింది.టీవీకే చీఫ్ విజయ్ పార్టీ పెట్టిన రెండేళ్లకే అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చిన తీరుపై ఆంధ్రప్రదేశ్ లోనూ చర్చ జరుగుతుంది. పవన్ కళ్యాణ్ విజయ్ లాగే చరిష్మా ఉన్న వ్యక్తి. లక్షలాది మంది అభిమానులు పవన్ సొంతం. ఇక కాపు సామాజికవర్గం మొత్తం ఆయన వెనక ఉంది. అదే ఆయనకు ప్లస్ పాయింట్ అయ్యేది. 2024 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఉంటే ఖచ్చితంగా సీఎం పదవి సులువుగా దక్కేదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. కానీ పవన్ కళ్యాణ్ అది చేయకుండా పొత్తులతో సరిపెట్టుకుని, జగన్ ను ఓడించడమే ధ్యేయంగా పెట్టుకోవడం ఆయన డిప్యూటీ సీఎం వరకే ఆగిపోవాల్సి వచ్చింది.ఏదైనా పార్టీ పెట్టిన తొలి నాళ్లలో ఉన్న క్రేజ్, ఇమేజ్ రాను రాను తగ్గుతుంది. అది పవన్ కైనా, విజయ్ కైనా ఒకటే ఫార్ములా. రాజకీయ పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్ తొలుత బీజేపీని తిట్టిపోశారు. తర్వాత అదే పార్టీతో చేతులు కలిపారు. తర్వాత బీఎస్పీ, కమ్యునిస్టులతో కలసి నడిచారు. మళ్లీ టీడీపీ, బీజేపీతో జత కట్టారు. తనకంటూ ఒక సిద్ధాంతం ఉందని ప్రజలను నమ్మించలేకపోయారు. ఏదో వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించామని గొప్పలు చెప్పుకోవడం కాదు... అది జగన్ వైఫల్య పాలన వచ్చిందని తెలుసుకుంటే మంచిది. రాజకీయ పార్టీ పెట్టినప్పుడు, మార్పు కావాలనుకుంటున్నప్పుడు అన్నీ ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆవేశంతో తీసుకున్న నిర్ణయాలు పవన్ ను అక్కడి వరకే ఆపివేస్తాయి. ఇక అడుగు ముందుకు పడాలంటే పవన్ కు కష్టమే. ఈ సూత్రాన్ని అర్థం చేసుకోని పవన్ కళ్యాణ్ పొలిటికల్ గా ఫెయిల్ అయినట్లేనన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా.

# మారిపోతున్న ఎన(ర్న) లిస్టులు

విజయవాడ, మే 7, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సంక్లిష్ట పరిస్థితి కనిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని ఓ వాతావరణం ఇప్పుడు ప్రధానంగా కనిపిస్తుండడం చర్చకు దారితీస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా టీవీ డిబేట్లతోపాటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండేవారు ఇప్పుడు అదే పార్టీకి వ్యతిరేకంగా మారుతున్నారు. ఆ పార్టీ అగ్రనేతలపై ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అయితే వారిని దూరం పెట్టడం వల్ల అలా చెబుతున్నారా? లేకుంటే ఆశించిన స్థాయిలో వారికి చెల్లింపులు చేయడం లేదా? అందుకే వారు ఎదురు తిరిగారా? అనేది తెలియడం లేదు. ప్రధానంగా పాషా, కె ఎస్ ప్రసాద్ ఇప్పుడు వరుసగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు వ్యతిరేకంగా ఒకరికొకరు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఇక సాక్షి ఛానల్ లో జరిగే డిబేట్ కు హాజరు కాబోమని తేల్చి చెబుతున్నారు. అయితే ఇంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీరిని పెంచి పోషించిందన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు ఈ ఇద్దరు ఆ పార్టీ అగ్ర నేతలను వ్యతిరేకిస్తుండడం చూస్తుంటే తెర వెనుక ఏదో జరిగిందన్న అనుమానం వ్యక్తం అవుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాతో పాటు డిజిటల్ మీడియాలో పనిచేసే వారికి ఆశించిన స్థాయిలో చెల్లింపులు జరగడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. పార్టీలో ఇటువంటి వాటిని సజ్జల రామకృష్ణారెడ్డి హ్యాండిల్ చేసేవారు. అయితే ఇప్పుడు చెల్లింపులు నిలిపివేయడంతో ఆయన టార్గెట్ అవుతున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. సాక్షి ఛానల్ డిబేట్ లు అంటే ముందుగా పాషా, కె ఎస్ ప్రసాద్ గుర్తుకు వస్తారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా డిబేట్లు ఇచ్చే వీరు అవసరం అనుకుంటే వ్యక్తిగత దాడికి దిగుతారు కూడా. అంతలా ఉంటుంది వీరి జోరు. అయితే క్రమేపి ఇటీవల వారి నోరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై పడుతోంది. తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ప్రధానంగా సాక్షిలో కనిపించే వీరు ఇకనుంచి ఆ ఛానల్ వైపు వెళ్ళమని చెబుతుండడం కూడా విశేషం.మొన్న మధ్యన జగన్మోహన్ రెడ్డి మావిగన్ ప్రతిపాదన తెచ్చిన సంగతి తెలిసిందే. మచిలీపట్నం-విజయవాడ= గుంటూరును కలుపుతూ మావిగన్ అని పేరు పెట్టాలని సూచించారు జగన్మోహన్ రెడ్డి. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్స్ కు గురయ్యారు. ఆ సమయంలో విశ్లేషకుడి రూపంలో కేఎస్ ప్రసాద్ జగన్మోహన్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అయితే ఆ తర్వాత సాక్షి ఛానల్ డిబేట్లో పాల్గొని భిన్నంగా స్పందించారు. దీంతో అందరూ పేటీఎం డబ్బులు దక్కకపోవడంతోనే కేఎస్ ప్రసాద్ అలా మాట్లాడారని.. సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెట్టారు. అదే సమయంలో పాషా సైతం జగన్ మావిగన్ ప్రతిపాదనను గట్టిగానే తిప్పి కొట్టారు. అయితే ఇప్పుడు ఏకంగా ఇద్దరూ ఒకరికొకరు ఇంటర్వ్యూలు ఇస్తూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలపై విరుచుకుపడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి చుట్టూ వలయంగా ఏర్పడి పార్టీని పాతాళంలోకి నెట్టేస్తున్నారంటూ ఆరోపణలు చేస్తున్నారు.ప్రధానంగా సజ్జల రామకృష్ణారెడ్డి తీరుపై ఆ ఇద్దరూ ఇప్పుడు బాహాటంగానే ఆరోపణలు చేస్తున్నారు. కోవర్టు అంటూ కొత్త ముద్ర వేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డికి ఎలివేషన్లు ఇచ్చి.. పక్కదారి పట్టించి.. పార్టీని పూర్తిగా భ్రష్టు పట్టించారన్న ఆరోపణలతో రెచ్చిపోతున్నారు. అయితే వీరికి చెల్లింపులు నిలిచిపోయాయని.. అందుకే అలా మాట్లాడుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అయితే సాక్షి ఛానల్ కు వెళ్తుంటే.. తమను పెయిడ్ ఆర్టిస్టుల మాదిరిగా చూస్తున్నారని.. అందుకే అటువైపు వెళ్ళమని చెబుతున్నారు. మొత్తానికి ఇద్దరు ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకులుగా మారిపోవడం చూస్తుంటే మాత్రం ఆ పార్టీలో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది.

# రైల్వే జోన్ రాజకీయం...

విశాఖపట్టణం, మే 7, ఎట్టకేలకు విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం గెజిట్ ఇచ్చింది. జూన్ ఫస్ట్ నుంచి విశాఖ కేంద్రంగా యాక్టివిటీ స్టార్ట్ కానుంది. అయితే రైల్వే జోన్ చుట్టూ ఇప్పుడు రాజకీయ రచ్చ నడుస్తోంది. కేకే లైన్ లేకుండా జోన్ ఎందుకు అంటూ పోరాటానికి సై అంటోంది వైసీపీ. ఇటు ప్రజా పోరాటాల వల్లే జోన్ వచ్చిందని వామపక్ష పార్టీలు చెప్పుకుంటుంటే..చంద్రబాబు కృషి వల్లే కేంద్రం జోన్ ఏర్పాటునకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది టీడీపీ నేతలు చెబుతున్నారు. దీంతో ఉత్తరాంధ్ర వేదికగా రైల్వే జోన్ సెంట్రిక్‌గా పొలిటికల్ ఫైట్ ఇంట్రెస్టింగ్‌గా మారింది.ఏపీ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది.

విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ జూన్ ఫస్ట్ నుంచి స్టార్ట్ కానుంది. ఇప్పుడున్న గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లతో పాటు విశాఖ డివిజన్‌ను కలిపి కొత్త రైల్వే జోన్ పని చేయనుంది. దక్షిణ కోస్తా జోన్ పేరుతో ఏర్పాటైన ఈ రైల్వే జోన్ కోసం ఉత్తరాంధ్ర ప్రజలు రాజకీయాలకు అతీతంగా సుదీర్ఘ పోరాటం చేశారు.

రాష్ట్ర విభజన తర్వాత ప్రత్యేక రైల్వే జోన్ లేకుండానే ఇన్నాళ్లూ ఏపీలో రైల్వే యాక్టివిటీ నడిచింది.ఆంధ్రప్రదేశ్ వార్తలుప్రధాని నరేంద్ర మోదీ 2019 ఎన్నికల ప్రచారంలో విశాఖపట్నం వచ్చినపుడు రైల్వే జోన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని హామీ అమలు కావడానికి ఏడేళ్ల సమయం పట్టింది. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటించిన తర్వాత ప్రధాన కార్యాలయం నిర్మాణానికి అప్పట్లో కేంద్ర ప్రభుత్వం రూ.150 కోట్ల వరకు మంజూరు చేసింది. అయితే అవసరమైన భూముల కేటాయింపులో నాటి వైసీపీ ప్రభుత్వం జాప్యం చేసిందని టీడీపీ ఆరోపిస్తోంది. ఒక విధంగా రైల్వే జోన్ పనులను ముందుకు వెళ్లకుండా వైసీపీ అడ్డుకుందనే వాదన వినిపిస్తోంది.అయితే విశాఖ రైల్వే జోన్ క్రెడిట్ సీఎం చంద్రబాబు, కేంద్ర ప్రభుత్వానిదే అంటూ టీడీపీ నేతలు ప్రచారం చేసుకుంటుండగా..వైసీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కొత్తవలస-కిరండూల్ లైన్ లేకుండా విశాఖ రైల్వేజోన్ ప్రకటించి తీవ్ర అన్యాయం చేశారని అంటోంది వైసీపీ. కేకే లైన్ లేకుండా విశాఖ రైల్వే జోన్ ఇచ్చి లాభమేంటి అంటూ ప్రశ్నిస్తోంది. కేకే లైన్‌ను మినహాయించి రైల్వే జోన్ ఇవ్వడమంటే..చనిపోయిన బిడ్డను చేతిలో పెట్టినట్టుగా ఉందని విమర్శిస్తోంది. సీఎం చంద్రబాబు అసమర్థత వల్లే కేకే లైన్, అరకు కోరాపుట్ లేని రైల్వేజోన్ విశాఖకు దక్కిందని మండిపడుతోంది వైసీపీ. ఈ తరహా విశాఖ రైల్వేజోన్ రాష్ట్రానికి భారమే తప్ప మరొకటి కాదంటున్నారు

ప్రతిపక్ష నేతలు.కేకే లైన్‌తో కూడిన విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అంటోంది వైసీపీ. కేకే లైన్, అరకు, కోరాపూట్ వంటి టూరిజం ప్రాంతాలు లేకుండా కేంద్రం ప్రకటించిన రైల్వేజోన్ ఏపీకి గుదిబండగా మారుతుందనే వాదన వినిపిస్తున్నారు. 446 కిలోమీటర్ల పొడవున్న ఉన్న కేకే లైన్ ఐరన్ ఓర్, మాంగనీస్, బాక్సైట్ ట్రాన్స్‌పోర్ట్‌కు ప్రధాన మార్గమే కాదు..విశాఖ రైల్వే జోన్‌కు అతిపెద్ద ఆదాయ వనరు అన్న విషయాన్ని మర్చిపోతుయారని ఫైర్ అవుతున్నారు వైసీపీ లీడర్లు. ఇక ప్రజా పోరాటాల ఫలితమే రైల్వే జోన్ అంటున్న వామపక్షాలు..కేకే లైన్ విషయంలో వైసీపీ డిమాండ్‌నే వినిపిస్తున్నాయి.ప్రతిపక్ష వైసీపీ వాదనపై..టీడీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. విశాఖపట్నం రైల్వేజోన్ విషయంలో వైసీపీ క్రెడిట్ చోరీకి పాల్పడుతోందని?రాజకీయ లబ్ధి కోసమే జగన్ అండ్ కో లేనిపోని విమర్శలు చేస్తున్నారని రివర్స్ అటాక్ చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. 2019 నుంచి ఐదేళ్ల పాటు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ప్రత్యేక రైల్వే జోన్‌ను సాధించలేకపోయారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వల్లే రైల్వేజోన్ వచ్చిందన్న విషయం అందరికీ తెలుసు అంటున్న తెలుగు తమ్ముళ్లు..విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ కావాలన్న ఉత్తరాంధ్ర ప్రజల కల ఫలించిందని చెప్తున్నారు. తెలుగు వార్తలుకేంద్రంలో ఎన్డీయే భాగస్వామిగా ఉంది టీడీపీ. పైగా రాష్ట్రంలో కూటమి సర్కార్ ఉంది.

ఈ ఈక్వేషన్స్ నేపథ్యంలోనే రైల్వే జోన్ సాధ్యమైందన్నది కూటమి నేతల వాదన. కేంద్రం అలా రైల్వే జోన్‌పై గెజిట్ రిలీజ్ చేసిందో లేదో..ఇలా పొలిటికల్ ఫైట్ స్టార్ట్ అయింది. విశాఖ కేంద్రం ఉత్తరాంధ్ర లీడర్లు..ఎవరి వాదన వాళ్లు వినిపిస్తున్నారు. ప్రజల చిరకాల కోరిక నెరవేరింది సరే కానీ..రైల్వే జోన్ చుట్టూ కొనసాగుతున్న రాజకీయ యుద్ధం ఎటు దారితీస్తుందో చూడాలి.

# ఇక ప్రజల్లోనే లోకేష్



గుంటూరు, మే 7, యువ నాయకుడు లోకేష్ ప్రభావం ఇప్పుడు ఏపీలో కనిపిస్తోంది. జాతీయస్థాయిలో కూడా ఆయన పేరు వినిపిస్తోంది. మొన్ననే ఆయన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కూడా అయ్యారు. పేరుకే టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఉన్నారు. కానీ ఆయనకు మించి అన్నట్టు లోకేష్ వ్యవహారం నడుస్తోంది. ఆయన కనుసన్నల్లోనే పార్టీ ఉంది. పార్టీ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం పార్టీపై పూర్తి పట్టు సాధించారు లోకేష్. ప్రభుత్వంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజల్లో మాస్ లీడర్ గా ఎదగాలని గట్టి ప్రయత్నం లో ఉన్నారట నారా లోకేష్. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువగళం పాదయాత్ర చేపట్టారు. తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. ఇప్పుడు మంత్రిగా ఉండడంతో పాటు పార్టీ బాధ్యతలు తీసుకున్న దృష్ట్యా.. మరింత ప్రభావంతమైన నేతగా మారాలన్న ఆలోచనలో లోకేష్ ఉన్నట్లు తెలుస్తోంది.లోకేష్ పొలిటికల్ ఎంట్రీ సమయంలో ఆయన ఒక సాధారణ వ్యక్తి. చంద్రబాబు తనయుడు మాత్రమే. రాజకీయ వారసుడు అనిపించుకోలేకపోయారు. చాలా ఇబ్బందులు పడ్డారు కూడా. పైగా చంద్రబాబు లోకేష్ ను ఎమ్మెల్సీ చేసి ఆపై మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ప్రత్యక్ష ఎన్నికల ద్వారా కాకుండా పరోక్షంగా ఆయనకు పదోన్నతి కల్పించారు. లోకేష్ కెరీర్ కు అది కూడా ఒక రకమైన ఇబ్బందికరమే. చంద్రబాబు రాజకీయ ప్రత్యర్థులంతా లోకేష్ ను వ్యతిరేకించడం ప్రారంభించారు. ఆయన వ్యక్తిత్వాన్ని కూడా హననం చేశారు. నిత్యం వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. అయితే అన్నింటిని మించి అన్నట్టు రాటు తేలారు నారా లోకేష్. రాజకీయంగా పూర్తిగా పట్టు సాధించారు. వ్యక్తిగతంగా తన శరీర ఆకృతిని మార్చుకున్నారు. పరిపూర్ణమైన నాయకుడిగా ఎదిగారు. అయితే ఇది చాలదు అనేది టిడిపిలో ఉన్న ఒక భావన.రాజకీయాల్లో మాస్ లీడర్ గా ఎదిగితేనే నాలుగు కాలాలపాటు గుర్తిస్తారు. అయితే చంద్రబాబు పాలనా ధక్షుడు. ఆయన మాస్ లీడర్ కాదు. ప్రారంభంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న చంద్రబాబు ఇప్పుడు చివరి దశలో మాత్రం చాలా గౌరవాన్ని దక్కించుకున్నారు. అయితే చంద్రబాబు మాదిరిగా కాకుండా లోకేష్ ఒక మాస్ లీడర్ గా ఎదగాలి అంటే ప్రజలతో మమేకమై పని చేయాల్సి ఉంటుంది. 2029 ఎన్నికలను టార్గెట్ చేసుకొని ఇప్పుడు లోకేష్ ప్రజల మధ్యకు వచ్చేందుకు పక్కాగా ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలుస్తోంది. తరచూ జిల్లాల్లో పర్యటిస్తూ పార్టీని అభివృద్ధి చేయడమే కాదు ప్రజల్లో తన ఇమేజ్ను పెంచుకునే ప్రయత్నంలో ఉన్నారట. త్వరలో రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు శ్రీకారం చుడతారట. చూడాలి మరి అందులో ఎంతవరకు సక్సెస్ అవుతారో..

# కోదాడ బస్టాండ్ ముందు మహిళ హత్య



సూర్యాపేట అందరూ చూస్తుండగానే భార్య శిరీషను భర్త మణిదీప్ కత్తితో పొడిచి చంపాడు. కుటుంబ కలహాల నేపద్యంలో హత్య జరిగినట్టు అనుమానం.
ఏపీ లోని కృష్ణా జిల్లా జగ్గయ్యపేటకు చెందిన దంపతులు శిరీష,మణిదీప్ ఆరెళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. శిరీష్ (24) కు తల్లితండ్రులు లేరు. మణిదీప్ లారీ డ్రైవర్. వీరికి రెండేళ్ల బాబు ఉండగా, ఏడాది క్రితం ఇద్దరి మధ్య గొడవలు జరగడంతో పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకొని కలిసి ఉంటున్నారు.
వీరి మధ్య మరోసారి గొడవ జరగగా పోలీస్ స్టేషన్కు వెళ్లడంతో పోలీసులు వారికి నచ్చజెప్పి పంసారు. పోలీస్ స్టేషన్ నుండి బయటికి వచ్చి తన పెద్దమ్మతో కలిసి జగ్గయ్యపేట వెళ్లేందుకు ఆటో ఎక్కుతుండగా, ఒక్కసారిగా ఆమెను ఆటో నుండి మణిదీప్ భార్యను లాగాడు. ప్రాణభయంతో ఆమె టీ స్టాల్లోకి పరుగులు తీయగా, ఆమెను వెంటాడి అందరు చూస్తుండగానే కత్తితో పొడిచి చంసాడు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మణిదీప్ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడింది డిఎంకే

హైదరాబాద్ కాంగ్రెస్ ఇలా వెన్నుపోటు పొడుస్తుందని అనుకోలేదు. కాంగ్రెస్ వారి నిజస్వరూపాన్ని బయటపెట్టారని డీఎంకే నాయకుడు టీ.ఆర్. బాలు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కష్టంలో ఉన్నప్పుడు డీఎంకే దానికి మిత్రపక్షంగా వారికి నిలిచినందుకు ఇవాళ మూల్యం చెల్లించుకున్నాము. సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ తో మెజారిటీ సీట్లు గెలుచుకుని, కూటమి కార్యకర్తల కృషితో ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి.. సిగ్గులేకుండా ఐదుగురు ఎమ్మెల్యేలతో ప్రతిపక్షంలోకి వెళ్లిపోయారు. బీజేపీ అన్ని రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి చేసినట్లు కాంగ్రెస్ తమిళనాడులో కూడా అదే చేసిందని అయన ఆరోపించారు. 2019 ఎన్నికలలో, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించడానికి కాంగ్రెస్ పార్టీయే సంకోచించినప్పుడు.. మా పార్టీ నాయకుడు, ప్రధాన కార్యదర్శి స్టాలిన్, రాహుల్ గాంధీకి మద్దతుగా నిలిచారని అయన గుర్తు చేసారు.

# వర్ధన్నపేటలో రైతుల రాస్తారోకో

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో రైతులు ధర్నా కు దిగారు. మార్కెట్లో వడ్లు పోసి వారం రోజులైనా కొనుగోలు చేయడం లేదని ఇల్లంద అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నాకు దిగారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు రైతులను బీఆర్ఎస్ రైతులు, బీజేపీ రైతులు, కాంగ్రెస్ రైతులు అని విభజించి ఇబ్బందులకు గురి చేస్తున్నారంటు మండిపడ్డారు. కాంటాలు ప్రారంభిచాలని కలెక్టర్ చెప్పినా అధికారులు వినడంలేదని నినాదాలు చేసారు. దేశానికి అన్నం పెట్టే రైతులు పంట కొనమని కాళ్లు మొక్కాల్సి వస్తుందని ఆవేదన పడ్డారు. వడ్ల కొనుగోలు ప్రారంభించే వరకు ధర్నా విరమించేది లేదని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బైఠాయించారు.

# కశ్మీరానికి వస్తున్న పండిట్స్...ఘర్ వాపసీ

శ్రీనగర్, మే 7, మ్మూ?కశ్మీర్లో ధ్వంసమైన హిందూ ఆలయాల పునరుద్ధరణ కాశ్మీరీ పండిట్ల సంస్కృతిక, భావమయమైన పునరుజ్జీవనానికి ప్రతీకగా మారుతోంది. ముస్లిం సోదరులు, ప్రభుత్వ యంత్రాంగం కలిసి చేస్తున్న పునరుద్ధరణ కార్యక్రమం సామాజిక సహజీవనం, సంస్కృతి పునరుద్ధరణ రెండింటికీ కొత్త శకని సూచిస్తోంది.1989?90 సమయంలో కశ్మీర్లో ఉగ్రవాద హింస, సామూహిక భయం కారణంగా కాశ్మీరీ పండిట్లు పెద్ద ఎత్తున వలస వెళ్లారు. ఆ సమయంలో అనేక హిందూ ఆలయాలు మూసేసి, కొన్ని ధ్వంసమై, ఇంకొన్ని శిథిలావస్థకు చేరాయి. ఇప్పుడు ఈ ఆలయాలను పునరుద్ధరించడం కేవలం భవనాల రిపేరు కాకుండా, 35?36 ఏళ్ల విరామానికి తర్వాత హిందూ సాంస్కృతిక హెచ్చుతగ్గులను సరిదిద్దే ప్రయత్నంగా కనిపిస్తోంది.తాజాగా కుప్వాడా జిల్లాలోని చంద్రిగ్రామ్ ఆలయం, బారాముల్లా జిల్లాలోని వినాయక ఆలయం పునరుద్ధరణ జరిగింది. ఈ రెండు ఆలయాలు 1989లో కాశ్మీరీ పండిట్లు వలస వెళ్లిన తర్వాత ధ్వంసమై, ఆ ప్రాంతంలో గంటలు మూగబోయాయి. వేదమంత్రాలు ఆగిపోయాయి. ఇప్పుడు విగ్రహాల పునఃప్రతిష్ఠ, హవనం, పూజలతో 36?37 ఏళ్ల తర్వాత మళ్లీ ఆ గడ్డపై గంటలు మోగడం, వేదమంత్రాలు వినిపించడం గ్రామ సమీకరణను భావపరంగా పునరుజ్జీవింపచేసిందనే భావన కలిగిస్తుందిపునరుద్ధరణ కార్యక్రమాలకు ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ యంత్రాంగం మద్దతు ఇస్తున్నారు. ప్రధాన పాత్ర పోషిస్తున్నది కాశ్మీరీ పండిట్లు, స్థానిక ముస్లిం సమాజం. 1989?90 కాలంలో కొంతమంది కాశ్మీరీ పండిట్లను పారిపోనీయడానికి సహకరించిన వ్యక్తులే ఇప్పుడు వారి ఆలయాల పునరుద్ధరణకు సహకరిస్తున్నారు. ఇది విభేదాల నుంచి సహబాధ్యత వైపు మారే ఒక సూచనగా కనిపిస్తోంది. ముస్లిం స్థానికులు ఆలయ భూమి హద్దుల గుర్తింపు, భద్రత, స్థల పరిరక్షణలో చేయూతనిస్తున్నారు.పునరుద్ధరించిన ఆలయాల్లో పూజలు, హవనం, హోమం, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కాశ్మీరీ పండిట్లు పాల్గొనే జాతరలు ప్రాముఖ్యం పొందాయి. కాశ్మీరీ హిందూ పండిట్లు ఏటా జాతరలు నిర్వహించాలని నిర్ణయించడం వారి సంస్కృతిక, ధార్మిక జీవనాన్ని పునరుద్ధరించుకునే పథకం లాగా కనిపిస్తోంది. వేదమంత్రాలు, శంఖం శబ్దాలు తిరిగి వినిపించడం కేవలం ధార్మిక చర్యలకు పరిమితం కాక, కశ్మీర్ లోయలో హిందూ సాంస్కృతిక వారసత్వం మళ్లీ పునరుజ్జీవిస్తోందనే సందేశం కూడా ఇస్తుంది.
ప్రస్తుతం 3,729 కణాల ఆలయ భూములను స్వాధీనం చేసుకోవడం ద్వారా ఆలయాల పరిరక్షణ, భవిష్యత్ నిర్వహణ కోసం ప్రభుత్వం చాలా ప్రణాళికాబద్ధంగా పని చేస్తోందనే భావన కలిగిస్తుంది. వేడుకల తర్వాత ఆలయాల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వం స్వీకరించడం ద్వారా భద్రత, నిర్వహణ, నిధుల ప్రవాహం క్రమబద్ధం అవుతుంది; ఇది కాశ్మీర్లో హిందూ ధర్మం పై ప్రత్యక్ష ప్రభుత్వ మద్దతు ఉందనే సందేశాన్ని పంపుతుంది.

# నా మొగుడు నాకే సొంతం...

# యూటర్న్ తీసుకున్న సంగీతా...

చెన్నై, మే 7, తమిళనాడులో విజయ్ త్వరలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఆయన పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాకపోయినప్పటికీ.. విజయ్ ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. పైగా ఇప్పటికే తన పార్టీ కీలక నేతల ద్వారా కాంగ్రెస్ అగ్ర నాయకత్వంతో మంతనాలు జరుపుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై డిఎంకె అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ విజయ్ ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదని తమిళ మీడియాలో వార్తలు వస్తున్నాయి.. పార్టీ నాయకులతో చర్చలు జరుపుతున్న విజయ్ ఇప్పటికే మంత్రివర్గం కూర్పు పై ఒక క్లారిటీకి వచ్చినట్టు తెలుస్తోందిరాజకీయంగా విజయ్ దూకుడు కొనసాగించినప్పటికీ.. కుటుంబ జీవితంలో మాత్రం విజయ్ ఇబ్బంది పడుతూనే ఉన్నారు. విజయ్ భార్య సంగీత ఎన్నికలకు ముందు ఆయనతో విడాకులు కావాలని కోర్టు మెట్లు ఎక్కారు. ఆయన ఒక నటి తో సంబంధాలు కొనసాగిస్తున్నారని.. అందువల్లే ఆయన నుంచి తనకు విడాకులు మంజూరు చేయాలని ఆమె ఆ ఫిర్యాదులో కోరారు. సంగీత భారీగా భరణాన్ని కోరిన నేపథ్యంలో.. విజయ్ అంత మొత్తం ఇవ్వలేదని చెప్పినట్టు అప్పట్లో తమిళ్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత సంగీత కోరిన భరణం మొత్తం ఇస్తానని సంకేతాలు పంపినట్టు కూడా వార్తలు వచ్చాయి.సంగీత, విజయ్ విడాకుల వ్యవహారం కోర్టు మెట్ల దాకా ఎక్కిన నేపథ్యంలో.. ఈ కేసును మే 15 కు చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టు వాయిదా వేసింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి హోదాలో విజయ్ కోర్టు ఎదుట హాజరవుతారా.. లేదా మినహాయింపు కొడతారా.. అనే విషయాలపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చర్చ ఎలా సాగుతుండగానే విజయ్, సంగీత కు సంబంధించిన మరో వ్యవహారం ఇప్పుడు ఒకటి వెలుగులోకి వచ్చింది..విజయ్ ముఖ్యమంత్రి అవుతున్న నేపథ్యంలో తమిళనాడు ప్రధమ మహిళ హోదాను వదులుకోవడానికి సంగీత సిద్ధంగా లేరని తెలుస్తోంది. అందువల్లే తాను విజయ్ భార్యగా ఉండేందుకు సిద్ధమని సంకేతాలు పంపినట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.. త్రిష రెండో భార్యగా ఉన్నప్పటికీ తనకు ఇబ్బంది లేదని.. తను విజయ్ తో ఉంటానని సంగీత చెప్పినట్టు తెలుస్తోంది. అయితే ఇంతవరకు సంగీత ఈ విషయంలో ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. కనీసం తన సోషల్ మీడియా ఖాతా ద్వారా కూడా ఈ విషయాన్ని చెప్పలేదు. కొంతమంది గాసిప్ రాయుళ్లు మాత్రం పిచ్చిపిచ్చిగా వార్తలను ప్రసారం చేస్తున్నారు.. వాస్తవానికి విడాకుల కేసు కోర్టు మెట్ల దాకా వచ్చినప్పుడు సంగీత తన నిర్ణయాన్ని ఎలా వెనక్కి తీసుకుంటారని చాలామంది ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే విజయ్ కొడుకు తండ్రితో చాలా రోజులుగా దూరంగా ఉంటున్నాడు. తన పేరులో ఉన్న విజయ్ ని తొలగించుకున్నాడు.. విజయ్ కూతురు దివ్య కూడా తల్లితో ఉంటున్నది. ఆమె విదేశాలలో చదువుతున్నది. తన తండ్రి ఈ స్థాయిలో విజయం సాధించినప్పటికీ జేసన్, దివ్య ఇంతవరకు ఎటువంటి ప్రకటనలు సోషల్ మీడియాలో చేయలేదు. కనీసం తన తండ్రికి శుభాకాంక్షలు చెప్పినట్టు కూడా వార్తలు రాలేదు. విజయ్ భారీ విజయం సాధించిన తర్వాత ఆయన ఇంట్లో సంబరాలు జరిగాయి. అక్కడ దివ్య కనిపించలేదు.. జేసన్ కూడా లేడు. అలాంటప్పుడు విజయ్ తో కలిసి ఉంటానని సంగీత ఎలా అంటారని తమిళ విశ్లేషకులు చెబుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో తమిళ పాలిటిక్స్ హీట్

హైదరాబాద్, మే 7, విజయ్ విజయం తమిళనాడు పాలిటిక్స్లో హిస్టరీని క్రియేట్ చేసింది. కానీ తెలుగు స్టేట్స్లో దళపతి విక్టరీ రీసౌండ్ చేస్తోంది. ఏకంగా అధికార కూటమి, ప్రతిపక్ష వైసీపీ మధ్య సోషల్ మీడియా వార్కు దారితీసింది. ఇక సినీ స్టార్గా కెరీర్ ప్రారంభించి..పాలిటిక్స్లోకి వచ్చిన పవన్ను..విజయ్ విజయంతో పోలుస్తూ ట్రోల్ చేస్తున్న పరిస్థితి.
ఇటు కేసీఆర్ను కూడా వదలడం లేదు సోషల్ మీడియా. విజయ్ విజయంపై ఇక్కడెందుకు ఇంత చర్చ? టీవీకే గ్రాండ్ విక్టరీ సెంట్రిక్గా ఒకరినొకరు ఎందుకు టార్గెట్ చేసుకుంటున్నట్లు?తెలుగు వార్తలుపార్టీ పెట్టిన రెండేళ్లలోనే విజయం. ఎంజీఆర్, ఎన్టీఆర్ తర్వాత ఆ స్థాయి రికార్డు విక్టరీ. అందుకే విజయ్ విజయం దేశం మొత్తం రీసౌండ్ చేస్తోంది. తెలుగు స్టేట్స్లో అయితే పొలిటికల్ హీట్ను..సోషల్ మీడియా ఫైట్ను మరో స్టేజ్కు తీసుకెళ్లింది. విజయ్ సాధించిన గెలుపుతో అందరూ ఆ క్రెడిట్లో భాగమయ్యేందుకు గేమ్ షురూ చేశారు. విజయ్ ప్రచారంలో ఓ అభిమాని జగన్తో ఆయన కలిసి ఉన్న ఫోటోను ఇస్తే..విజయ్ ఆ ఫోటోను తీసుకుని జనాలకు చూపించారు. ఆ విజువల్స్ను పోస్ట్ చేసి వైసీపీ సోషల్ మీడియా క్రెడెట్ కొట్టేసే ప్లాన్ చేస్తోంది. తమ అధినేత ఫోటో పెట్టుకుని విజయ్ గెలిచారన్నట్లుగా ఫ్యాన్ పార్టీ కలరింగ్ ఇస్తే..టీడీపీ స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తోంది. జగన్ ఫోటో పెట్టుకుని విజయ్ గెలిస్తే..జగనే అధ్యక్షుడిగా ఉండి వైసీపీని ఎందుకు 11 సీట్లకే పరిమితం చేశారో చెప్పాలని కూటమి నుంచి అటాక్ స్టార్ట్ అయింది. ఇక వైసీపీ మాజీమంత్రి రోజాను కూడా వదిలిపెట్టడం లేదు సోషల్ మీడియా.
ఆమె డీఎంకేకు ప్రచారం చేశారని..ఆమె ఎక్కడ అడుగు పెడిగే అక్కడ నాశనమే..ఐరన్ లెగ్ అంటూ ట్రోల్స్ చేస్తున్నారు.ఇక అన్నింటికి మించి పవన్ సెంట్రిక్గా సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చ అంతా ఇంతా కాదు. విజయం అంటే విజయ్ది అని..ఒంటరిగా పోటీ చేసి తన బలంతో ..తానే 234 చోట్ల అభ్యర్థినని చెప్పి గెలిచారని హోరెత్తిస్తున్నారు. విజయ్తో పవన్ను పోలుస్తూ..ఏపీలో జనసేన పార్టీ పెట్టిన పదేళ్ల తర్వాత పవన్ డిప్యూటీ సీఎం అయ్యారంటూ ఎద్దేవా చేస్తున్నారు ఆయన రాజకీయ ప్రత్యర్థులు. 21 సీట్లు గెలిచే వంద శాతం స్ట్రైక్ రేట్ అని చెప్పుకుంటున్న జనసేనాని..విజయ్ సాధించిన విజయం తర్వాత ఎలా రియాక్ట్ అవుతారో అంటూ పోస్టులు పెడుతున్నారు. ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందన్నట్లుగా ఉందని..విజయ్ విజయం..పవన్కు హెడెక్గా మారిందని వైసీపీ నేత అంబటి రాంబాబు ట్వీట్ చేసి చర్చకు దారితీశారు.సేమ్టైమ్ తెలంగాణ మాజీ కేసీఆర్ను కూడా కాంగ్రెస్ సోషల్ మీడియా ఓ రేంజ్లో ట్రోల్ చేస్తోంది. విజయ్ పార్టీ పెట్టే ముందు గులాబీ బాస్ను కలిశారని..ఆ తర్వాత తమిళనాడు ఎన్నికల్లో ఘన విజయం సాధించారని బీఆర్ఎస్ సోషల్ మీడియా పోస్టులు పెడుతుంది. అయితే గులాబీ పార్టీకి అదే స్థాయిలో కాంగ్రెస్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చేస్తోంది. స్టాలిన్ నుంచి మమత వరకు..కేజ్రీవాల్ నుంచి పినరయ్ విజయన్ వరకు..కేసీఆర్ను కలిసిన అందరూ..చివరకు జగన్ కూడా..సీఎం పదవిని కోల్పోయారని ట్రోల్స్ చేస్తున్నారు. దొర హ్యాండ్ ఎంత దరిద్రమైందో అంటూ కాంగ్రెస్ సోషల్ మీడియా పెట్టిన పోస్ట్ ఫుల్ వైరల్ అవుతోంది.
ఆంధ్రప్రదేశ్ వార్తలుఇలా విజయ్ విజయం చుట్టూ తెలుగు స్టేట్స్లో పెద్ద రచ్చే జరుగుతోంది. టీవీకే విక్టరీని తమకు అడ్వాంటేజ్గా మలుచుకునేందుకు..ఏపీలో వైసీపీ కార్యకర్తలు, నేతలు టపాసులు కాల్చి, కేక్లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. క్రెడిట్ ఫైట్లో భాగంగా..ఎవరికి వారు సెల్ఫ్ ఎలివేషన్కు ప్రయారిటీ ఇవ్వడంతో వార్ పీక్స్కు చేరింది. దీంతో విజయ్ సెంట్రిక్గా ఒకరిని టార్గెట్ చేసుకుంటూ మరొకరు పోటాపోటీ పోస్టులతో హోరెత్తిస్తున్నారు. విజయ్ విజయం చుట్టూ తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న చర్చ ఇంకెంత దూరం వెళ్తుందో చూడాలి.

# మే 17 తర్వాతే సౌత్ కు నైరుతి రుతుపవనాలు

చెన్నై మే 7 తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఇటీవలే వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. మే 17న రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవులను తాకుతాయని వెల్లడించింది. దీంతో ఈసారి ముందస్తు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ క్రమంలో తాజాగా ఐఎండీ మరో షాకింగ్ విషయం తెలిపింది. తూర్పు, మధ్య పసిఫిక్ ఉపరితల జల ఉష్ణోగ్రతల్లో కొంత సమయం తటస్థ స్థితిలో ఉన్న తర్వాత ఇప్పుడు అవి ఎల్నినో సూచక స్థాయి దిశలో కదలడంతో ప్రపంచ వాతావరణ సంస్థలు ఎల్నినో ప్రారంభం అయిందని అధికారికంగా ప్రకటించింది. ఈ మార్పులు గత తటస్థ కాలంతో పోలిస్తే సముద్ర వాతావరణంలో శక్తి విడుదల, గాలుల నమూనాల్లో మార్పులకు దారి తీస్తాయి. ఇన్కాయిస్ ప్రక్రియలో ఈ ఏడాది ఏప్రిల్లో వరకు సాధారణ పరిస్థితులు కొనసాగాయని, తాజా డేటా ఆధారంగా ఎల్నినో దశలోకి మారినట్లు ప్రకటించింది. ప్రస్తుత మే నుంచి 2027 జనవరి వరకు ఈ పరిస్థితులు స్థిరంగా కొనసాగొచ్చని బులిటెన్ విడుదల చేసింది.పసిఫిక్ జల ఉష్ణోగ్రతలను పరిశీలించేందుకు ఇన్కాయిస్ ప్రత్యేక డీప్ లెర్నింగ్ మోడల్ బేయేసియన్ కన్వల్యూషనల్ న్యూరల్ నెట్వర్క్ను అభివృద్ధి చేసింది. ఈ మోడల్ గత ఎల్నినో, లా నినా నమూనాలతోపాటు ఇప్పటి డేటాను కలిపి భవిష్యత్ పరిస్థితులను విశ్లేషిస్తుంది. ఇది వచ్చే ఎల్నినో లేదా లా నినా ప్రక్రియలను సుమారు 24 నెలల ముందుగా అంచనా వేసే సామర్థ్యాన్ని అందిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ఇది దేశాలు, వ్యవసాయ, నీటి నిర్వహణ, విద్యుత్ విభాగాలకు ప్రణాళిక రూపకల్పనకు కీలక సాధనంగా మారుతుంది.భూమధ్యరేఖ వెంబడి పసిఫిక్లో ఎల్నినో స్థితి ఏర్పడితే, అది భారత నైరుతి రుతుపవనాల ప్రవేశం, బలం, వర్షపాత పంపిణీ మీద గణనీయ ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు పలుమార్లు గుర్తించారు. ఈ సందర్భంలో సాధారణ కంటే తక్కువ లేదా అసమంగా వర్షాలు కురుస్తాయి. కొన్ని ప్రాంతాల్లో అనావృష్టి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇప్పటికే కొన్ని అధ్యయనాలు ఈ ఏడాది భారత్లో వర్షపాతం సగటు కంటే తక్కువగా ఉండొచ్చని, రుతుపవన రాక కొంత ఆలస్యమవుతుందని సూచిస్తున్నాయి. ఇది వ్యవసాయం, నీటి లభ్యత, విద్యుత్ ఉత్పత్తి, ఆహార ధరల వంటి అనేక రంగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.ఎల్నినో ప్రభావం పసిఫిక్తో పరిమితం కాకుండా, ఉత్తర హిందూ మహాసముద్రంలో కూడా బలమైన, దీర్ఘకాలిక సముద్రపు వేడిగాలుల ఏర్పాటుకు దారి తీస్తోంది. ఈ వాతావరణ ప్రస్థానాలు స్థానిక ఉష్ణోగ్రతల్లో పెరుగుదలతో పాటు పవన వేగం, చక్రవాతాల నమూనాల్లో మార్పులు కలిగిస్తాయి. ఇవి సముద్ర జీవవైవిధ్యం, చేపబట్టు ప్రదేశాలు, ద్వీపు పర్యావరణాలు వంటి అనేక విభాగాలపై ఒత్తిడిని పెంచుతాయి. పర్యావరణ సమతౌల్యం దెబ్బతినడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థలు, ఆహార భద్రత, మానవ ఆరోగ్యానికి పొడుగు సమయ ప్రభావాలు కొనసాగే అవకాశం ఉంది.

# ఒకే ఫ్యామిలీ నుంచి ముగ్గురు గెలుపు

చెన్నై, మే 7, (న్యూస్ పల్స్) ఈసారి తమిళనాడు ఎన్నికల్లో విజయ్ తర్వాత స్థాయిలో మీడియాను ఆకర్షించిన వ్యక్తి పేరు శాంటియాగో మార్టిన్. ఇతడేమీ మామూలు వ్యక్తి కాదు. అన్ని రాజకీయ పార్టీలకు కావలసిన వాడు. భారీగా డబ్బున్నవాడు. అంతకుమించి పలుకుబడి ఉన్నవాడు.
లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ కుటుంబం నుంచి ఈసారి ముగ్గురు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. మార్టిన్ సతీమణి లీమారోస్ లాల్ గుడి నియోజకవర్గం నుంచి అన్న డీఎంకే తరఫున పోటీ చేసి గెలిచారు. ఈమె అన్న డీఎంకే పార్టీకి మహిళా విభాగ సంయుక్త కార్యదర్శిగా కొనసాగుతున్నారు. మార్టిన్ అల్లుడు అధవ్ అర్జున టీవీకే కు జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్నారు. ఇతడు విక్కీ వక్కం తాళం నుంచి విజయం సాధించారు. మార్టిన్ కుమారుడు చార్లెస్ పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. ఇక్కడ కామరాజు నగర్ స్థానం నుంచి ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. ఈయన లాచీయ జననాయక కట్చి పార్టీ తరఫున పోటీ చేశారు.మార్టిన్ ఇప్పుడంటే ఆగర్భ శ్రీమంతుడు. కానీ ఒకప్పుడు ఆయన మయన్మార్లో కూలి. 1988లో మన దేశానికి తిరిగి వచ్చాడు. తమిళనాడు రాష్ట్రంలో లాటరీ వ్యాపారం ప్రారంభించాడు. ఆ తర్వాత దానిని కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు విస్తరించాడు. ఆ తర్వాత ఈశాన్య భారతదేశం వెళ్లిపోయాడు. అక్కడ ప్రభుత్వాలతో కలిసి లాటరీ స్కీమ్ లు నిర్వహించాడు. భూటాన్, నేపాల్ ప్రాంతాలలో కూడా ఈ వ్యాపారాలు సాగించాడు. రియల్ ఎస్టేట్, కన్స్ట్రక్షన్, టెక్స్టైల్, హాస్పిటాలిటీ రంగాల్లోకి ప్రవేశించాడు. ఈయన ఆధ్వర్యంలో ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కొనసాగుతోంది. దీనికి వరల్డ్ లాటరీ అసోసియేషన్ లో మెంబర్షిప్ ఉంది. క్యాసినో, ఆన్లైన్ గేమింగ్ వంటి వాటిని ఇది నిర్వహిస్తూ ఉంటుంది.మార్టిన్ లాటరీ స్కీమ్ లతో వ్యాపారాన్ని మొదలుపెట్టాడు. అయితే అందులో మోసాలకు పాల్పడ్డాడు. వేలకోట్ల ఆర్థిక సామ్రాజ్యాన్ని నిర్మించాడు. నీతో కేంద్ర దర్యాప్తు సంస్థలు అతని కార్యాల మీద దాడులు చేశాయి. ఈ సంస్థ నుంచి వచ్చిన ఆదాయంతో మార్టిన్ కోట్లు ఖర్చుపెట్టి ఆయా రాజకీయ పార్టీల బాండ్లు కొనుగోలు చేశారు. 2019, 24 కాలంలో అనేక రాజకీయ పార్టీలకు ఈయన విరాళాలు ఇచ్చాడు.

## గ్యాస్ బండతో సామాన్యుడి జేబుకు చిల్లు



హైదరాబాద్, మే 7, నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ముఖ్యంగా వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరగడంతో, హోటళ్లు, టీఫిన్ సెంటర్లు పిజి వసతి గృహాల్లో అల్పాహారం నుండి భోజనం వరకు అన్నింటి ధరలు సామాన్యుడికి భారంగా మారుతున్నాయి. ప్రస్తుత ధరల పెరుగుదల వల్ల హోటల్ యజమానులు తమ వ్యాపారాన్ని కొనసాగించడం కష్టతరంగా మారింది. వాణిజ్య సిలిండర్ ధర ఏకంగా రూ. 3,314 కి చేరడంతో, ఇడ్లీ, వడ, దోశ వంటి టిఫిన్లపై రూ. 5 నుండి రూ. 10 వరకు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల సామాన్యుడి జేబుకు చిల్లు పడుతోందిధరల భారాన్ని తట్టుకోలేక చాలా మంది టిఫిన్ సెంటర్ల యజమానులు గ్యాస్ స్టౌలను పక్కనపెట్టి, మళ్లీ పాతబడిన కట్టెల పొయ్యిలను వినియోగిస్తున్నారు. అమీర్పేట, దిల్సుఖ్నగర్, ఎస్ఆర్ నగర్, కూకట్పల్లి ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. ఇది కేవలం హోటళ్లకే పరిమితం కాలేదు, పిజి హాస్టళ్లలో కూడా వడ్డించే భోజనం టిఫిన్ల ధరలు భారీగా పెరిగాయి. నెలకు ఉండే మెస్ ఛార్జీలను యాజమాన్యాలు ఇప్పటికే రూ. 1,000 నుండి రూ. 1,500 వరకు పెంచేశాయి. ఈ పెంపుతో తక్కువ వేతనాలతో జీవించే ఉద్యోగులు విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.నిరుద్యోగులు చిరుద్యోగులు తమ రోజువారీ బడ్జెట్ను ఎలా సర్దుబాటు చేసుకోవాలో తెలియక సతమతమవుతున్నారు. మరోవైపు, చిన్న హోటళ్లు కనీసం 5 కేజీల సిలిండర్లను వాడుకుందామన్నా అవి దొరకడం గగనంగా మారింది. దొరికినా, వాటికి కూడా అదనంగా రూ. 800 వరకు వసూలు చేస్తున్నారని హోటల్ యజమానులు వాపోతున్నారు. ధరలను మరోసారి పెంచితే హాస్టల్ వదిలి సొంతూళ్లకు వెళ్లాల్సిందేనని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని వాణిజ్య గ్యాస్ ధరలను నియంత్రించాలని, లేదంటే హోటల్ పరిశ్రమ విద్యార్థుల బడ్జెట్ పూర్తిగా కుప్పకూలుతుందని యజమానులు, ప్రజలు కోరుతున్నారు.

# మళ్లీ బంగారం పరుగులు

ముంబై, మే 7, (న్యూస్ పల్స్)అంతర్జాతీయ రాజకీయ పరిణామాల ప్రభావంతో బంగారం ధరలు మరోసారి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. అమెరికా మరియు ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు తొలగి, శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉందన్న వార్తలతో బుధవారం మార్కెట్లో బంగారం ధరలు ఒక్కసారిగా పుంజుకున్నాయి. భారతదేశంలో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ1,52,140లకు పడిపోయింది. అదే 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.1,39,460లకు చేరింది. వెండి సైతం బంగారం బాటలోనే పయనిస్తోంది. వెండి ధర గ్రాముకు రూ. 265.10లు ఉండగా, భారత మార్కెట్‌లో కిలో వెండి ధర రూ. 2,65,100ల వద్ద కొనసాగుతోంది. దేశంలోని ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి.

హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,52,140, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,39,460 ఉంది. వెండి కిలో ధర రూ.2,75,100 ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,52,140, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,39,460 ఉంది. వెండి కిలో ధర రూ.2,75,100 ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,52,290, 22 క్యారెట్ల ధర రూ.1,39,610 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,65,100 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,52,140, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,39,460 ఉంది. వెండి కిలో ధర రూ.2,65,100 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,830, 22 క్యారెట్ల ధర రూ.1,41,010 ఉంది. వెండి కిలో ధర రూ.2,75,100 లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,49,170, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,36,740 ఉంది. వెండి కిలో ధర రూ.2,65,100 లుగా ఉంది.

కోల్‌కత్తాలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,52,140, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,39,460 ఉంది. వెండి కిలో ధర రూ.2,65,100 లుగా ఉంది.

మార్కెట్ నిపుణులు అభిప్రాయం ప్రకారం, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గడం, అమెరికా డాలర్ విలువ పడిపోవడం బంగారానికి కలిసొచ్చింది. ముఖ్యంగా వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు ఒక ప్రాథమిక ఒప్పందం సిద్ధమవుతుందన్న వార్తలు మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచాయి. ఇరాన్ కీలకమైన హార్ముజ్ జలసంధిని తిరిగి తెరుస్తుందని ప్రకటించడం గమనార్హం.

# తిరుమల తరహాలో కొడంగల్‌లో వెంకటేశ్వర స్వామి ఆలయం

హైదరాబాద్, మే 7, వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన మహాలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయానికి మహర్దశ పట్టనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.110 కోట్లు మంజూరు చేశారు. తిరుమల తరహాలో కృష్ణశిలలతో, రాజగోపురాలతో 5.63 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నారు. పుష్కరిణి, కళ్యాణకట్ట, అన్నదాన సత్రం వంటి అత్యాధునిక సదుపాయాలతో 18 నెలల్లో ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం భక్తుల దర్శనం కోసం బాలాలయం అందుబాటులో ఉంచారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 'పేదల తిరుపతి'గా విరాజిల్లుతున్న కొడంగల్ మహాలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయం ఇకపై సరికొత్త ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుంది. 56 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరడంతో.. దీనిని తిరుమల క్షేత్రాన్ని తలపించేలా పునర్నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.110 కోట్ల భారీ నిధులను మంజూరు చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రతిష్టాత్మక ఆలయ నిర్మాణం కోసం స్థల సమస్య తలెత్తకుండా సమీపంలోని 96 నివాసాలను ఖాళీ చేయించి, వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందజేసింది. దీంతో ఇప్పుడు 5.63 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణాలు జరగనున్నాయి. ఏపీలో సిద్ధమవుతున్న కృష్ణశిలలను ఈ నిర్మాణానికి వినియోగిస్తుండటం విశేషం. పనుల పర్యవేక్షణ బాధ్యతను దేవాదాయ శాఖ అధికారులతో పాటు సీఎం ప్రత్యేక కార్యదర్శి శ్రీనివాసరాజు, కలెక్టర్ దీపక్ తివారికి అప్పగించారు. ఈ మొత్తం పనులను 18 నెలల్లోగా పూర్తి చేయాలనే గడువును ప్రభుత్వం విధించింది. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ప్రధాన ఆలయానికి రూ.28.68 కోట్లు వెచ్చిస్తున్నారు. గర్భగుడికి కుడివైపున మహాలక్ష్మి అమ్మవారు, ఎడమవైపున గోదాదేవి, ఎదురుగా గరుడాళ్వారు ఆలయాలను నిర్మిస్తారు. తూర్పు వైపున ఐదంతస్తుల భారీ రాజగోపురం, మిగిలిన మూడు వైపులా మూడంతస్తుల రాజగోపురాలు కొలువుదీరనున్నాయి. ఉపాలయాలైన భూ వరాహ స్వామి, బేడీ ఆంజనేయస్వామి, భీమేశ్వరస్వామి ఆలయాల కోసం మరో రూ.7.17 కోట్లు కేటాయించారు.

ఆలయ వెలుపల భక్తుల సౌకర్యార్థం రూ.20.86 కోట్లతో వివిధ పనులు చేపట్టనున్నారు. వరాహ స్వామి ఆలయం ఎదురుగా శ్రీవారి పుష్కరిణిని, భక్తులు తలనీలాలు సమర్పించేందుకు కళ్యాణకట్టను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు పరిపాలనా భవనం, అత్యాధునిక వంటశాల, నిత్యాన్నదాన సత్రం వంటి వసతులు అందుబాటులోకి రానున్నాయి. 40 అడుగుల మాడవీధుల నిర్మాణం భక్తులకు తిరుమల అనుభూతిని కలిగిస్తుంది. హైదరాబాద్‌కు 120 కి.మీ, కర్ణాటకకు కేవలం 22 కి.మీ దూరంలో ఉన్న ఈ ఆలయం జాతీయ రహదారుల కూడలిలో ఉండటం వల్ల భక్తుల తాకిడి మరింత పెరగనుంది. ప్రస్తుతం పనుల నేపథ్యంలో ప్రధాన ఆలయాన్ని మూసివేసి పక్కనే నిర్మించిన బాలాలయంలో స్వామివారి దర్శనం కల్పిస్తున్నారు.

# నివేదికలుగానే ఫీజు నియంత్రణ

హైదరాబాద్, మే 7, మధ్యతరగతి కుటుంబాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆశగా ఎదురుచూస్తున్న ఫీజుల నియంత్రణ చట్టం అటకెక్కినట్టుగా కనిపిస్తున్నది. ప్రభుత్వం దీనిపై ఏమాత్రం ఉలుకు పలుకు లేకుండా నిమ్మకునీరెత్తినట్టు కనిపిస్తున్నది. దీంతో ఈ విద్యాసంవత్సరం కూడా తల్లిదండ్రుల జేబులకు చిల్లు తప్పదనిపిస్తున్నది. పలు కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేస్తామన్న ప్రభుత్వ హామీ ఈ ఏడాది కూడా అమలుకు నోచుకునేలా కనిపించడంలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లవుతున్నది. దీన్ని ఇప్పటి వరకు అమలు చేయని పరిస్థితి ఉంది. జూన్ 12 నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కూడా కాబోతోంది. ఫీజులను నియంత్రిస్తామన్న ప్రకటన ప్రభుత్వం నుంచి రాకపోవడంతో తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా ఫీజులను పెంచకుండా నియంత్రించే చర్యలు ప్రతి ఏటా మాటలకే పరిమితమవుతున్నాయి. విద్యాసంవత్సరం ప్రారంభమవుతోందంటే తల్లిదండ్రుల జేబులు అదురుతున్నాయి. ని యంత్రణకు చట్టం తెచ్చేందుకు బిల్లు సిద్ధమై ఏడాదవుతున్నా ఈసారి కూడా అది చట్టరూపం దాల్చలేదు. ఇదే అదునుగా ప్రైవేట్ పాఠశాలలు తమ ఇష్టారాజ్యంగా 20 --30 శాతం వరకు ఫీజులను పెంచేసుకుంటున్నాయి. ప్రైవేట్ పాఠశాలలు 2026-27 విద్యాసంవత్సరానికి ఫీజులు ఖరారు చేసి ఏకంగా అడ్మిషన్లు కూడా చేపడుతున్నారు. ఒకవైపు పుస్తకాలు, యూనిఫామ్స్ మోత.. మరోవైపు ఫీజుల వాత అన్నట్టుగా తల్లిదండ్రుల పరిస్థితి ఉన్నది. చెప్పాలంటే ఇంజినీరింగ్ వార్షి క ట్యూషన్ ఫీజు కంటే కూడా స్కూల్ ఫీజు లు ఎక్కువగా ఉన్న పాఠశాలలూ ఉన్నాయి. ఈ తరహా ఫీజులున్న పాఠశాలలు ఎక్కువగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉన్నాయి. రాష్ట్రంలో ఇంజినీరింగ్ విద్యకు అత్యధిక వార్షిక ట్యూషన్ ఫీజు రూ.1.83 లక్షలు, ఆతర్వాత రూ.1.75 లక్షలు కాగా, కనీస ఫీజు రూ.45 వేలే ఉన్నది. అదే పాఠశాలల విషయానికి వస్తే రూ.5 లక్షలకుపైగా వసూ లు చేసే స్కూళ్లు దాదాపు 10కిపైనే ఉన్నాయి. తమ వద్దే పుస్తకాలు, నోట్ బుక్స్, టై, బెల్టు, షూస్, యూనిఫామ్స్ కొనుగోలు చే యిస్తూ వాటిపైనా బాదుతున్నారు. ఫీజుల నియంత్రణకు సంబంధించిన డ్రాఫ్ట్ ఎప్పుడో సిద్ధమైంది. పాఠశాల విద్యాశాఖ డ్రాఫ్ట్ రూపొందించి గతంలో ప్రభుత్వానికి కూడా సమర్పించింది. తెలంగాణ విద్యాకమిషన్ కూడా తెలంగాణ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మా నిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్- 2025ను గతేడాది జనవరిలో ప్రభుత్వానికి రిపోర్టును అందించింది. రెండు నెలల క్రితం తెలంగాణ విద్యావిధానం--2026 పేరుతో కమిషన్ నివేదిక కూడా ఇచ్చింది. ఈ నివేదికల ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు ప్రతి రెండేండ్లకోసారి 8 శాతం వరకు ఫీజులు పెంచుకోవచ్చని వెసులుబాటు కల్పించాలని ప్రతిపాదించారు. ఒకవేళ 8 శాతం ఫీజు మించితే జిల్లాస్థాయి ఫీజు రెగ్యులేటరీ కమిటీ అనుమతి తీసుకోవాల్సి ఉం టుంది. స్కూళ్లను బట్టి కూడా ఫీజులుండాలనే ప్రతిపాదన ఉన్న ది. క్యాబినెట్ సమావేశంలో దీనిపై చర్చించి అసెంబ్లీ సమావేశాల్లో చట్టం చేస్తారని అంతా అ నుకున్నారు.

కానీ అది కార్యరూపం దాల్చలేదు. గతంలో ఎన్నోసార్లు ఇలా ఫీజుల అంశంపై కమిషన్/కమిటీలు ప్రభుత్వానికి నివేదికలను సమర్పించాయి. ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ కూడా దీనిపై 2017లో ప్రభు త్వానికి నివేదిక ఇచ్చింది.

అందులోనూ ఏటా 10 శాతానికి ఫీజులు మించ కూడదని స్పష్టంచేశారు. కానీ అదీ కూడా అటకెక్కింది. పుష్కర కాలంగా ప్రభుత్వాలు, కమిటీలు నివేదికలకే పరిమితమవుతుంటే.. పాఠశాలలు మాత్రం తమ పని తాము చేసుకుంటామన్నట్టు ఏటా ఫీజులు పెంచుతున్నాయి

# టీ కాంగ్రెస్ ఇంచార్జీలకు అదృష్టం

హైదరాబాద్, మే 7 తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలు కొందరికి అస్సలు కలిసి రాకుంటే? మరికొందరు మాత్రం ఇక్కడ అడుగు పెడితే నక్కతోక తొక్కినట్టు ఫీలవుతున్నారా? రాష్ట్ర వ్యవహారాలు చూసిన కొందరికి అదృష్టం తేనెపట్టు పట్టినట్టు పడుతోందా? ఇక్కడి వ్యవహారాలు ఎవరికి కలిసి రావడం లేదు? ఎవరెవరికి కలిసి వచ్చాయి..? అసలా లక్కీ భాస్కర్స్ ఎవరు? కాంగ్రెస్ పార్టీలో ఒక రాష్ట్రానికి ఏఐసీసీ ఇన్చార్జ్ పదవితో పాటు.. కార్యదర్శుల నియామకం కూడా ఉంటుంది. ఆ రకంగా స్టేట్‌లో ప్రస్తుతం ఏఐసీసీ నుంచి ఇద్దరు కార్యదర్శులు పనిచేస్తున్నారు. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా ఇన్చార్జ్‌ల హోదాలో పార్టీ వ్యవహారాలను చక్కబెడుతున్నారు. అయితేతాజాగా ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడ్డ క్రమంలో ఓ సరికొత్త చర్చ మొదలైంది. తెలంగాణకి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్‌లుగా వస్తున్న వాళ్లకు కలసి రావడం లేదుగానీ?.. కార్యదర్శులుగా వచ్చే వాళ్లకి మాత్రం కలిసి వస్తోంది, వాళ్ళకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతున్నట్టు విశ్లేషిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్‌కు ఇన్చార్జ్‌లుగా పనిచేసిన వాళ్లలో కుంతియా నుంచి మొదలుకొని దీపాదాస్ మున్షీ వరకు చూస్తే.. వాళ్ళు ఎవ్వరికీ రాజకీయంగా పెద్దగా కలిసి వచ్చింది లేదు. వివాదాలతో ఠాగూర్‌ను రాష్ట్ర ఇన్చార్జ్‌గా తొలగించారు. ఎన్నికలకు ముందున్న ఠాక్రేను ప్రభుత్వం ఏర్పడగానే. ఇక్కడి నుండి షిఫ్ట్ చేశారు. ఇక దీపాదాస్ మున్షీని కూడా వివాదాలు.. విమర్శలతోనే తప్పించింది అధిష్టానం. ఐతే ఇన్చార్జ్‌లకు కలిసి రాకున్నాఎఐసిసి కార్యదర్శులకు మాత్రం తెలంగాణ కలిసి వస్తోంది. ఎన్నికల సమయంలో ఇక్కడ ఎఐసిసి కార్యదర్శిగా పనిచేసిన బోసురాజు ప్రస్తుతం కర్ణాటక క్యాబినెట్లో ఉన్నారు. ఠాక్రే తోపాటుగా బోస్ రాజు తెలంగాణ కాంగ్రెస్ నాయకులను సమన్వయం చేయడంలో కీలకంగా పని చేశారు. ఇక ప్రస్తుతం కేరళ తమిళనాడు ఎన్నికల ఫలితాలు వచ్చిన వేళ ఏఐసీసీ కార్యదర్శుల అవకాశాలు చర్చకు వస్తున్నాయి. ఇక్కడ పనిచేసిన జూఇ విష్ణునాథ్, జూ. విశ్వనాథ్ ఇద్దరూ విజయం సాధించారు. కేరళలోని కుందర నియోజకవర్గం నుండి ఖఅ విష్ణునాథ్ పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు. కేరళ ప్రభుత్వంలో ఆయనకు మంత్రి పదవి కూడా దక్కే అవకాశం ఉంది. ఇక మరో కార్యదర్శి ఖ. విశ్వనాథన్.. తమిళనాడులోని మెల్లూర్ నియోజకవర్గం నుండి పోటీ చేసి విజయం సాధించారు. డీఎంకేతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసినా.. ప్రస్తుతం అక్కడ హంగ్ ఏర్పడ్డ క్రమంలో కాంగ్రెస్ టీవీకేతో చేతులు కలవవచ్చని అంటున్నారు. అదే జరిగితే?. తమిళనాడు ప్రభుత్వంలో విశ్వనాథన్‌కు మంత్రి పదవి దక్కవచ్చన్న అంచనాలున్నాయి. మొత్తానికి తెలంగాణ కాంగ్రెస్‌కు ఇన్చార్జ్‌లుగా వచ్చేవాళ్ళకు కలిసి రాకున్నా కార్యదర్శులకు మాత్రం బాగా కలిసొస్తోందన్న టాక్ మొదలైంది. ఇప్పుడు కేరళ?తమిళనాడులోగెలిచిన ఇద్దరూ కార్యదర్శులు కొనసాగుతారా..? లేక సొంత రాష్ట్రాల్లో బిజీ అయిపోతారా..? అన్నది ఒక డౌట్ అయితే వాళు ్ళ అక్కడ బిజీ అయిపోతే.. కొత్తగా ఎవరికి ఛాన్స్ వస్తుందన్నది ఇంకో క్వశ్చన్. ఎవరొచ్చినా మళ్లీ వాళ్ళు కూడా లక్కీ భాస్కర్స్ అవుతారేమోనంటూ చమత్కరిస్తున్నాయి కాంగ్రెస్ వర్గాలు.

# నిధుల సంగతేంటీ...

హైదరాబాద్, మే 7 ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఖజానా పూర్తిగా ఖాళీ అయిపోయింది. రాయడానికి కొంచెం ఇబ్బందిగా ఉన్నప్పటికీ.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి బదులు తీసుకొస్తే తప్ప బండి నడిచే పరిస్థితి లేదు. పైగా అప్పులను కూడా కాల వ్యవధి అధికంగా పెంచి తీసుకొస్తున్నారు.. ఓపెన్ మార్కెట్లో బాండ్లను కూడా విక్రయిస్తున్నారు.. ఇంత చేసినప్పటికీ ఆర్థికంగా ఒత్తిడి తప్పడం లేదు. రిటైర్డ్ ఉద్యోగులు తమ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆ మధ్య కొత్తగూడెం జిల్లా చెందిన ఓ రిటైర్డ్ ఉద్యోగి స్టంట్ వేసుకోవడానికి డబ్బులు లేక చనిపోయాడు. చివరికి తన ఆవేదనను ఒక లేఖ రూపంలో రాసి తనువు చాలించాడు.. ఇలాంటి ఆర్థిక ఇబ్బందికరమైన స్థితి ఉన్న తెలంగాణలో.. ఇప్పుడు రేవంత్ రెడ్డి సరికొత్త పాచిక వేశారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ప్రభుత్వం తరఫున 11 కార్పొరేషన్లకు చైర్మన్లు, వైస్ చైర్మన్ ప్రకటిస్తూ సర్కులర్ విడుదల చేశారు. ఇందులో 11 కులాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు..11 కార్పొరేషన్లకు చైర్మన్లు, వైస్ చైర్మన్ లను ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్పొరేషన్ల ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం అయినప్పటికీ.. నిధుల కేటాయింపు ఎలా ఉంటుందనేది ఇక్కడ ప్రశ్నార్థకం. గతంలో కెసిఆర్ అనే కార్పొరేషన్లను ఏర్పాటు చేశారు. ఆ కార్పొరేషన్ల పేరుతో రుణాలు తీసుకొచ్చారు. తద్వారా కార్పొరేషన్లు కేవలం అప్పులు తీసుకురావడానికి మాత్రమే పరిమితమయ్యాయి. కనీసం వాటి ద్వారా జరిగిన ప్రగతి దాదాపు శూన్యం. ఇప్పుడు తెలంగాణ ఆర్థిక రంగం తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. వాటికి నిధులను ఏ విధంగా ఇస్తుందనేది చూడాల్సి ఉంది. రిటైర్డ్ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలను చెల్లిస్తామని ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేసిన నేపథ్యంలో.. వారి డిమాండ్లను నెరవేర్చుతామని అన్నారు. పెండింగ్ బకాయిలు ఇంకా చాలానే ఉన్నాయి. ఈ ప్రకారం చూసుకుంటే కొత్త కార్పొరేషన్లు తెలంగాణ ఆర్థిక రంగం మీద అదనపు భారం తప్ప.. ఉపయోగం లేని వ్యవహారం.. రాజకీయ నిరుద్యోగులకు పదవులు కల్పించడానికి తప్ప.. ఈ కార్పొరేషన్లు దేనికి పనికిరావునేది రాజకీయ విశ్లేషకులు అంటున్న మాట.

# సైబర్ నేరలపై పోలీసుల ఉక్కుపాదం

హైదరాబాద్, మే 7, పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇతరులను కించపరిచినా, అసభ్యకరంగా పోస్టులు చేసినా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. కేవలం గత నాలుగు నెలల్లోనే ఇలాంటి ఉల్లంఘనలకు పాల్పడిన సుమారు 100 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఒక యువకుడు పోలీస్ ఉన్నతాధికారిపై అనుచిత పోస్ట్ చేయడంతో, అతనిపై కేసు నమోదైంది. విషయం తెలుసుకున్న సదరు సంస్థ అతడిని ఉద్యోగం నుంచి తొలగించింది. నల్గొండ జిల్లాకు చెందిన మరో యువకుడు ఓ నటి ఫోటోను మార్ఫింగ్ చేసి అసభ్యకర కామెంట్లతో పోస్ట్ చేయడంతో పోలీసులు అరెస్ట్ చేశారు. సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు గురిచేస్తున్న సుమారు 20 మంది పోకిరీలను పోలీసులు అరెస్ట్ చేయగా, మరో 25 మంది జాబితా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. సైబర్ పోలీసులు నిరంతరం సామాజిక మాధ్యమాలపై 'సైబర్ పెట్రోలింగ్' నిర్వహిస్తున్నారు. బాధితులు ఫిర్యాదు చేయకపోయినా, సుమోటోగా కేసులు నమోదు చేస్తూ అనుచిత పోస్టులు చేసే వారి ఖాతాలపై నిఘా ఉంచుతున్నారు. వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే మార్ఫింగ్ ఫోటోలు, వీడియోలకు స్పందించి చాలామంది తెలియక ఇరుక్కుంటున్నారని సైబరాబాద్ సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. కొందరు ఈ అనుచిత పోస్టుల వల్ల తమ ఉపాధిని కోల్పోతున్నారు. వేధింపుల కారణంగా బాధితుల కుటుంబాల్లో తీవ్ర ఆవేదన నెలకొంటోంది. ఒక యువకుడు సోషల్ మీడియాలో చేసిన వేధింపుల వల్ల బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనివల్ల తన కొడుకు భవిష్యత్తు నాశనమైపోతుందని ఆందోళన చెందిన తండ్రి, మనస్తాపంతో ఆత్మహత్యకు ప్రయత్నించాడు. సామాజిక మాధ్యమాల్లో చేసే పోస్టులు ఇతరుల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించేలా లేదా కించపరిచేలా ఉండకూడదని నగర సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్‌బాబు సూచించారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లేదా 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలని కోరారు.

# ట్రాఫిక్ బ్యూరో....

హైదరాబాద్, మే 7 సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన పర్యటనల సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోనున్నారు. ఈ మేరకు ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీని ఆదేశించారు. ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలిపివేయొద్దని డీజీపీ సీవీ ఆనంద్‌కు సీఎం సూచించారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టు వద్ద ట్రాఫిక్ జామ్ పై ముఖ్యమంత్రి రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాన్వాయ్ కోసం ప్రజల పనులకు ఆటంకం కలిగించొద్దని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఎదురుగా వచ్చే వాహనాలను కూడా ఆపి ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారురాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు డీజీపీ ఆనంద్. ట్రాఫిక్ సమస్యలపై క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం త్వరలో 'ట్రాఫిక్ బ్యూరో' ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ ప్రకటించారు. కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్ పూర్తిగా ఆపకుండా సింగిల్ లైన్‌లో వాహనాలు పంపే ప్రణాళిక రూపొందిస్తున్నారు. రద్దీ సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలు ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎయిర్‌పోర్టు పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షా కాలం ముందు నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలన్నారు. సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డుపై అక్రమ పార్కింగ్ నివారణపై దృష్టి పెట్టాలన్నారు. ఐఎస్‌డబ్ల్యూ, సీఎస్‌డబ్ల్యూ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని డీజీపీ చెప్పారు. శాంతిభద్రతల విభాగం కూడా ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం అవ్వాలని ఆదేశించారు డీజీపీ సీవీ ఆనంద్.

# అల్లూరి సీతారామరాజుకు నివాళులు

అమరావతి విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ భవనం కమిటీ హాల్లో అల్లూరి చిత్రపటానికి అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర. అలాగే ఉప కార్యదర్శులు రాజ్ కుమార్,వణితా రాణి పలువురు ఉప కార్యదర్శులు,ఇతర. పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# వ్యాపారవేత్తను హతమార్చిన కానిస్టేబుల్ దంపతులు

సిద్ధిపేట బకాయిలు తిరిగి ఇమ్మనందుకు కానిస్టేబుల్ అతడి భార్య ఒక వ్యాపావేత్తను హతమార్చారు. నిందితులు ఆన్లైన్ బెట్టింగుల వల్ల చేసిన అప్పులు తీర్చేందుకే హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని సీసీఎస్ విభాగంలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న చిన్నకోడూరుకు చెందిన గౌటి ప్రవీణ్, గత రెండేళ్లుగా భార్య రజితతో కలిసి బెట్టింగులకు పాల్పడుతూ రూ. 60 లక్షలు నష్టపోయి ఎలాగైనా అప్పులు తీర్చాలని నిర్ణయించుకున్నాడు. సిద్ధిపేట పట్టణానికి చెందిన బెల్దె విశ్వనాథం(57) అనే వ్యాపారవేత్త వద్ద స్థలం తాకట్టు పెట్టి బెట్టింగ్ కోసం రూ.12 లక్షలు అప్పు తెచ్చాడు. అప్పు తిరిగి ఇవ్వకపోవడంతో స్థలం అమ్మేస్తానని వ్యాపారవేత్త బెదిరించడంతో, మీకు వేరే స్థలం చూపిస్తానని గత శనివారం విశ్వనాథంను మెట్టుబండల శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి ప్రవీణ్, రజిత తీసుకువెళ్లారు. కారులో విశ్వనాథం కాళ్లు, చేతులు కట్టేసి వైరుతో గొంతు బిగించి హత్య చేసి, అతని ఒంటి మీద ఉన్న 10 తులాల బంగారాన్ని లాక్కుని మృతదేహన్ని ఇమాంబాద్ వద్ద కాలువలో పడేసి హైదరాబాద్ వెళ్లి బంగారం విక్రయించారు.

తన భర్త కనిపించడంలేదని విశ్వనాథం భార్య చేసిన ఫిర్యాదుతో మృతదేహన్ని గాలించి, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కానిస్టేబుల్ దంపతులను పోలీసులు అరెస్ట్ చేసారు. గత నెల 25వ తేదీన ప్రవీణ్, రజిత దంపతులు తమ ఇంటి వద్ద ఉండే వృద్ధురాలిని ఆసుపత్రికి తీసుకెళ్తామని నమ్మించి ఆమె మెడలో ఉన్న పుస్తెల తాడు దొంగలించినట్లు పోలీసులు గుర్తించారు,.

## ఫైల్స్ షుడ్ నాట్ మూవ్...

## రిజల్ట్స్ షుడ్ మూవ్..

అమరావతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభమయింది. సచివాలయం ఐదో బ్లాకులోని కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్సుకు సీఎస్ సాయి ప్రసాద్, జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యార.

బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు దక్కించుకున్నందుకు సీఎం చంద్రబాబుకు కలెక్టర్ల కాన్ఫరెన్స్ అభినందనలు తెలిపింది.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లాలని... రిజల్ట్ ఓరియేంటేషనుతో పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఆఫీస్ టెల్స్ యూ డేటా... ఫీల్డ్ టెల్స్ యూ ట్రూత్.. దీన్ని గుర్తు పెట్టుకోవాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఈజ్ నాట్ స్లోగన్... గవర్నెన్స్ డిసైడ్స్ ద స్పీడ్ ఆఫ్ గ్రోత్. ఫైల్స్ షుడ్ నాట్ మూవ్... రిజల్ట్స్ షుడ్ మూవ్.. అప్పుడే ఫలితాలు వస్తాయి. సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ అయ్యాయని అన్నారు.

# వడ్ల కుప్పల మీదే రైతులు ప్రాణాలు విడుస్తున్నా సీఎం రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు.

**ఏసీ రూముల్లో కూర్చుని అబద్ధాలు చెప్పే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. చౌటుప్పల్ మార్కెట్‌కు వచ్చి రైతుల గోస వినాలి.**

**రేవంత్ రెడ్డి పాలన ఎట్లా ఉందంటే.. ఢిల్లీకి నజరానా, రైతులకేమో జరిమానా అన్నట్టుగా తయారైంది.**

**తరుగు పెడితే తోలు తీస్తా అన్న ముఖ్యమంత్రి.. ఇప్పుడు బస్తాకు 3 కిలోల కోత పెడుతుంటే ఏంచేస్తున్నాడు?**

**ధాన్యం కొనుగోళ్లు గాలికి వదిలేసి, యూరియా అమ్మకాలపై నిషేధం పెట్టి 'రైతు వారోత్సవాలు' చేయడం సిగ్గుచేటు.**

**చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీశ్ రావు**

**వడ్ల కుప్పల వద్దనే రోజుల తరబడి రైతుల నిరీక్షణ, ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి.**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు గారు సందర్శించారు. నెల రోజులైనా వడ్లు కొనడం లేదని, తరుగు పేరుతో దోచుకుంటున్నారని రైతులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. కల్లాల్లో తడిసిన వడ్ల కుప్పలను పరిశీలించిన హరీశ్ రావు, రైతులకు ధైర్యం చెప్పారు. అకాల వర్షాలకు గుండెలు అరచేతిలో పెట్టుకుని పడిగాపులు కాస్తున్న రైతుల పక్షాన నిలబడి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు.

మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వడ్ల కొనుగోలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. వడ్ల కుప్పల వద్దనే రైతుల గుండెలు ఆగిపోతున్నా, సీఎం రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు.

కేసీఆర్ ప్రభుత్వంలో వడ్ల కొనుగోళ్లలో ఏనాడూ ఇంతటి దారుణ పరిస్థితులు లేవు.

కాంగ్రెస్ పాలనలో రైతులకు యూరియా, రైతుబంధు, సాగునీరు, కరెంటు, చివరికి పండిన పంట అమ్ముకునే దాకా అడుగడుగునా ఇబ్బందులే ఎదురవుతున్నాయి.

జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిన్న ప్రెస్ మీట్ పెట్టి మేం చాలా బాగా వడ్లు కొంటున్నాం, ఎవరికీ ఇబ్బంది లేదు అని గొప్పలు చెప్పారు.

అయ్యా ఉత్తమ్.. నేను ఏసీ రూమ్ లో కూర్చుని మాట్లాడటం లేదు. నీ జిల్లాలోని చౌటుప్పల్ మార్కెట్లో రైతుల మధ్య నిలబడి మాట్లాడుతున్నా. ఈ తల్లీ, ఈ చెల్లెలు వడ్లు మార్కెట్ కు తెచ్చి 24 రోజులైంది. 30వ తేదీన మాయిశ్చర్ చూసి పాస్ అన్నాక కూడా 8 రోజులుగా కాంటా పెట్టే దిక్కే లేదు.

44 డిగ్రీల ఎండలో రైతులు నెల రోజులుగా పడిగాపులు కాస్తూ, పిట్టల్లాగా రాలిపోతున్నారు. ఇది పూర్తిగా మీ ప్రభుత్వ చేతగానితనమే.

మాయిశ్చర్ చూడటానికి పది రోజులు, సంచులివ్వడానికి వారం, కాంటాకు వారం, మిల్లుకు వెళ్లడానికి మరో వారం పడుతోంది.

తీరా మిల్లుకు వెళ్లాక తాలు ఉందని చెప్పి లారీకి 4, 5 బస్తాలు కటింగ్ పెడుతున్నారు. అటు మార్కెట్లో తరుగు, ఇటు మిల్లులో కోత.. అసలు మీకు వడ్లు కొనడం చేతవుతోందా?

ఉత్తమ్ కుమార్ రెడ్డి . గల్లీలకు వచ్చి రైతుల గోస వినండి. మీ రేవంత్ రెడ్డి పాలన ఎట్లా ఉందంటే.. ఢిల్లీకి నజరానా, రైతులకేమో జరిమానా అన్నట్టుగా తయారైంది.

69 సార్లు ఢిల్లీకి పోయి కప్పం కట్టే బదులు రైతులను పట్టించుకోండయ్యా..

తరుగు పెడితే తోలు తీస్తా అన్న సీఎం.. ఇప్పుడు ఎవరి తోలు తీస్తాడో చెప్పాలి. ప్రతి బస్తాకు 2-3 కిలోల తరుగు తీస్తుంటే ఏం చేస్తున్నారు?

మంచిర్యాలలో అకాల వర్షాలకు గోడ కూలి వడ్ల కుప్పల వద్ద ముగ్గురు రైతులు, కొడుకు చనిపోయారు.

నల్గొండ జిల్లాలో వడ్ల కుప్పల మీదనే రైతు గుండె ఆగి చనిపోయాడు. ఇంకెంత మంది బలైతే మీకు సోయి వస్తుంది?

బీఆర్ఎస్ హయాంలో మేము 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నాము. మీరు కొనడం చేతగాక అబద్ధాలు చెబుతున్నారు.

నేను మార్కెట్ కు వస్తున్నానని తెలిసి ఈరోజు 4, 5 లారీలు పంపించారు.. మేమొస్తే తప్ప మీరు లారీలు పంపరా..

రైతు భరోసా వారోత్సవాలు అని సిగ్గులేకుండా సంబరాలు చేస్తున్నారు. ఎకరాకు చొప్పున విడతల వారీగా విదిలిస్తూ సంబరాలు ఏ మొహం పెట్టుకుని చేస్తున్నారు?

రైతుబంధు, యూరియా, రుణమాఫీ, కొనుగోళ్లు అన్నీ ఎగ్గొట్టినందుకు చేస్తున్నారా ఈ వారోత్సవాలు?

రాష్ట్ర, దేశ చరిత్రలో యూరియా అమ్మకాలపై నిషేధం విధించిన ఏకైక ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ దే.

కూరగాయలు, ఆయిల్ పామ్ పండించే రైతులకు యూరియా అమ్మొద్దని బోర్డులు పెట్టడం మీ ప్రభుత్వ మూర్ఖత్వానికి నిదర్శనం.



మొక్కజొన్నలు, సన్ ఫ్లవర్ కొని నెలలు దాటుతున్నా రైతులకు ఒక్క రూపాయి వేయలేదు. జొన్నలు, శనగలు కొననే లేదు. కానీ 48 గంటల్లో పైసలు వేస్తున్నామని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు.

కేసీఆర్ గారు కరెంటు, సాగునీరు, రైతుబంధు ఇచ్చి వ్యవసాయాన్ని పండుగ చేశారు. కానీ మీరు ధాన్యం కొనకుండా జాప్యం చేసి, రైతులు దళారులకు అగ్గువకు అమ్ముకునేలా కుట్ర చేస్తున్నారు.

వాతావరణ శాఖ అకాల వర్షాలు, తుఫాను హెచ్చరికలు జారీ చేస్తోంది. వర్షం వస్తే చౌటుప్పల్ మార్కెట్ అంతా నీట మునిగి వడ్లు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని రైతులు భయపడుతున్నారు.

ప్రభుత్వం తక్షణమే మేల్కొని మార్కెట్లకు సరిపడా లారీలు, గన్నీ బ్యాగులు పంపాలి. మిల్లర్లకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేసి యుద్ధప్రాతిపదికన వడ్లు కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

## రూ.9.74 లక్షల కోట్ల అప్పులు

విజయవాడ, మే 7 సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ గురువారం సచివాలయంలో ప్రారంభమైంది. రాష్ట్ర పాలనలో కీలకమైన ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సదస్సు ప్రారంభంలో 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు దక్కించుకున్నందుకు ముఖ్యమంత్రికి మంత్రులు, అధికారులు స్టాండింగ్ ఓవేషన్‌తో ఘనంగా అభినందనలు తెలిపారు. ఇది తన ఒక్కడి విజయం కాదని, గ్రామ స్థాయి అధికారి నుంచి మంత్రుల వరకు అందరి సమష్టి కృషి ఫలితమని సీఎం పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతోపన్యాసం చేస్తూ, రాష్ట్ర పరిపాలనపై తన దార్శనికతను, ప్రభుత్వ ప్రాధాన్యతలను స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. "గత పాలకుల నుంచి రూ.9.74 లక్షల కోట్ల అప్పులు మనకు సంక్రమించాయి. అంతేకాకుండా, 94 కేంద్ర పథకాల నుంచి సుమారు రూ.10 వేల కోట్లను గత ప్రభుత్వం దారి మళ్లించింది. చెల్లించాల్సిన బిల్లులు రూ.1.30 లక్షల కోట్లు కూడా మనపైనే రుద్దారు. రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంతలు పడి విధ్వంసమయ్యాయి" అని చంద్రబాబు వివరించారు.ప్రస్తుతం తమ ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా పాలన సాగిస్తోందని ఆయన అన్నారు. "సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి అనేవి ఒకదానికొకటి ముడిపడిన చక్రం లాంటివి. అభివృద్ధి లేకుండా సంపద రాదు, సంపద లేకుండా సంక్షేమం సాధ్యం కాదు. డబ్బులు లేవని కూర్చోవడం కాదు, సంపదను సృష్టించే పని చేయాలి, చేద్దాం" అని అధికారులకు పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వం విజయవంతమవుతుందని స్పష్టం చేశారు.పరిపాలనలో జవాబుదారీతనం అత్యంత ముఖ్యమని చంద్రబాబు ఉద్ఘాటించారు. "ప్రజల నుంచి వచ్చే ఆర్థికేతర ఫిర్యాదులను 100 శాతం పరిష్కరించాల్సిందే. కొందరు అధికారులు వాటిని పైకి కిందకు తిప్పుతున్నారు, ఈ వైఖరి మారాలి. ఆర్థికపరమైన ఫిర్యాదులపైనా విచారణ జరిపి, అర్హమైన వాటిని వెంటనే పరిష్కరించాలి. 2027 మార్చి నాటికి రెవెన్యూ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేయాలి" అని అధికారులకు గడువు విధించారు.రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం సాధిస్తున్న ప్రగతిని సీఎం వివరించారు. "నా కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేయడం గర్వంగా భావించేవాళ్లం. అలాంటి దిగ్గజ సంస్థను ఇప్పుడు ఏపీకి తీసుకువచ్చాం. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలు మన రాష్ట్రానికి వచ్చాయి. రూ.23 లక్షల కోట్ల విలువైన ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఇవి సాకారమైతే 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి" అని చంద్రబాబు తెలిపారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌తో పాటు డేటా, ఏఐ, క్వాంటం టెక్నాలజీలకు ఏపీ కేంద్రంగా మారనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంత్రుల సింగపూర్ పర్యటన వివరాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, విద్య-వైద్యం వంటి అంశాలపై కూడా ఈ సదస్సులో సమీక్షించనున్నారు.

## ఏపీకి మోటార్‌సైకిల్ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్

విజయవాడ, మే 7 ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగానికి భారీ ఊతం లభించింది. ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం, ఐకానిక్ మోటార్‌సైకిల్ బ్రాండ్ రాయల్ ఎన్‌ఫీల్డ్ తన నూతన తయారీ యూనిట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయనుంది. 1901లో సంస్థ ప్రారంభమైన నాటి నుంచి తమిళనాడు వెలుపల ఇంత భారీ స్థాయిలో విస్తరించడం ఇదే తొలిసారి కావడం విశేషం.తిరుపతి జిల్లా సత్యవేడులో ఈ అత్యాధునిక తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం కంపెనీ రెండు దశల్లో సుమారు రూ. 2,200 కోట్లు పెట్టుబడిగా పెట్టనుంది. ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదం తెలిపింది. ఈ ప్లాంట్ ద్వారా రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ సామర్థ్యం దాదాపు 9 లక్షల యూనిట్లు పెరగనుంది.ఈ ప్రాజెక్టు కోసం సత్యవేడు మండలంలోని వన్నెలూరు (233.76 ఎకరాలు), రాళ్ళకుప్పం (42.38 ఎకరాలు) గ్రామాల్లో ప్రభుత్వం మొత్తం 267 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 5,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మొదటి దశలో ప్రధాన తయారీ యూనిట్‌తో పాటు, ఒక ప్రత్యేక వెండర్ పార్క్‌ను కూడా అభివృద్ధి చేయనున్నారు. దీనివల్ల సంస్థకు చెందిన సరఫరాదారులు కూడా ఏపీకి తరలివచ్చి, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి ఆటోమోటివ్ తయారీ క్లస్టర్ ఏర్పడటానికి దోహదపడుతుంది. మొదటి దశ 2029 నాటికి, రెండో దశ 2032 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ పరిణామంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. "రాయల్ ఎన్‌ఫీల్డ్ కేవలం ఒక మోటార్‌సైకిల్ బ్రాండ్ కాదు, అది వారసత్వం, నాణ్యతకు ఒక ప్రతీక. ఇంతటి ఐకానిక్ కంపెనీని ఏపీకి స్వాగతిస్తున్నందుకు గర్వంగా ఉంది. వ్యాపార నిర్వహణలో ఏపీ వేగం, ఇక్కడి మౌలిక సదుపాయాలకు ఈ పెట్టుబడి నిదర్శనం.

ఈ ప్లాంట్‌తో పాటుగా వచ్చే అనుబంధ పరిశ్రమలతో రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి ఆటోమొబైల్, అడ్వాన్స్‌డ్ మానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న మా లక్ష్యం మరింత బలపడుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి మరింత వేగవంతం కానుంది.

## కేటీఆర్ క్రిమినల్ కేసు

హైదరాబాద్, మే 7 బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై వరంగల్‌లో క్రిమినల్ కేసులు నమోదు కావడం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఉత్కంఠ రేపుతోంది. హన్మకొండ 'రైతు సంగ్రామ సదస్సు' వేదికగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చట్టపరమైన చిక్కులకు దారితీశాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలను ఉద్దేశించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయని కాంగ్రెస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి తదితరుల ఫిర్యాదు మేరకు సుబేదారి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కేటీఆర్‌పై బీఎన్ఎస్ (ఃబొ) యాక్ట్‌లోని సెక్షన్ 504 (శాంతి భంగం కలిగించేలా ఉద్దేశపూర్వకంగా అవమానించడం), సెక్షన్ 505 (ప్రజా విద్వేషాన్ని ప్రేరేపించే ప్రకటనలు చేయడం) కింద కేసులు నమోదు చేశారు.

## బెట్టింగ్ మాయలో పడి... కానిస్టేబుల్ దొంగతనాలు, హత్య


మెదక్, మే 7 సిద్ధిపేట సీసీఎస్ విభాగంలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న గౌటి ప్రవీణ్ కుమార్, గత కొన్నేళ్లుగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసయ్యాడు. 2007లో విధుల్లో చేరిన ఇతను, సమాజంలో గౌరవప్రదమైన హోదాలో ఉండి కూడా ఆన్‌లైన్ బెట్టింగ్ ఊబిలో కూరుకుపోయాడు. ప్రవీణ్ కుమార తన భార్య రజితతో కలిసి గత రెండేళ్లుగా విపరీతంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లు ఆడుతూ సుమారు 60 లక్షల వరకు నష్టపోయినట్టు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో రూ. 30 లక్షల వరకు అప్పుల పాలై, వాటిని తీర్చే మార్గం లేక నేరాల బాట పట్టారు. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో తమకు తెలిసిన వారినే లక్ష్యంగా చేసుకొని కుట్రలు చేశారు. ఈ కేసులో ప్రధాన బాధితుడు సిద్ధిపేటకు చెందిన రియల్టర్ బెల్దె విశ్వనాథం. ప్రవీణ్ కుమారు తన తమ్ముడికి చెందిన ఒక స్థలాన్ని విశ్వనాథం బంధువు వద్ద తాకట్టు పెట్టించి 12 లక్షల అప్పు ఇప్పించాడు. అయితే ఆ ప్లాటును విక్రయించాలని విశ్వనాథం చెప్పగా, ప్రవీణ్ అందుకు నిరాకరించి, మోర మంచి ప్లాటు చూపిస్తానని నమ్మించాడు. గత శనివారం పథకం ప్రకారం, ప్రవీణ్ రజిత ఇద్దరూ విశ్వనాథాన్ని తమ కారులో ఎక్కించుకొని మెట్టుబండల శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. కారులోనే ఉన్న సమయంలో విశ్వనాథం కాళ్లూచేతులు కట్టేసి మెడ చుట్టూ వైరు బిగించి అత్యంత దారుణంగా హత్య చేశారు. హత్య అనంతరం అతని ఒంటిపై ఉన్న సుమారు పది తులాల బంగారు నగలను దొంగిలించారు. ఆధారాలు దొరక్కుండా ఉండేందుకు మృతదేహాన్ని ఇమాంబాద్ సమీంపలోని ఒక కాలువలో పడేశారు. ఆ తర్వాత దంపతులిద్దరూ కారులో నేరుగా హైదరాబాద్ వెళ్లి, అక్కడ ఒక బంగారు దుకాణంలో నగలను విక్రయించారు. విశ్వనాథం కనిపించకపోవడంతో అతని భార్య వనిత చిన్నకోడూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆదివారం రాత్రి మృతదేహాన్ని గుర్తించారు.ఏసీపీ రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో సీసీఎస్ టాస్క్ ఫోర్స్ పోలీసులు లోతైన దర్యాప్తు చేశారు. పోలీసులు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు విశ్లేషించారు. టెక్నికల్ అనాలసిస్ ఆధారంగా విచారణ జరపగా, ప్రవీణ్ కుమార్ కారు కదలికలు అనుమానాస్పదంగా కనిపించాయి. గట్టిగా విచారించడంతో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు. మంగళవారం వీరిని అరెస్టు చేసి, బుధవారం రిమాండ్‌కు తరలించారు. విశ్వనాథం హత్య కేసు దర్యాప్తులో ప్రవీణ్ కుమార్ చేసిన మరో ఘోరం వెలుగులోకి వచ్చింది. గత నెల 25న తన ఇంటికి సమీపంలో ఉండే నర్సవ్వ అనే వృద్ధురాలిని ఆసుపత్రికి తీసుకెళ్తానని కారులో ఎక్కించుకున్నారు.

దారి మధ్యలో ఆమెను ఏమార్చి, మెడలోని బంగారు పుస్తెల తాడు చోరీ చేశారు. బంగారం పోయిందని ఏడుస్తున్న వృద్ధురాలిని స్వయంగా ప్రవీణ్ కుమార్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు చేయించాడు. ఎవరికీ తెలియకుండా డ్రామా ఆడాడు. దొంగిలించిన నగలను కూడా హైదరాబాద్‌లో విక్రయించాడు.

## సువేందు అధికారి పీఏ దారుణ హత్య

కోల్ కత్తా, మే 7 పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో మరోసారి రక్తపాతం చోటు చేసుకుంది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 207 స్థానాలతో ప్రభంజనం సృష్టించి, తృణమూల్ కాంగ్రెస్ 15 ఏళ్ల పాలనకు చరమగీతం పాడింది. ఈ విజయాన్ని ఉత్సవంగా జరుపుకుంటున్న వేళ విషాదం చోటు చేసుకుంది. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతగా ఉండి ఈ గెలుపులో కీలక పాత్ర పోషించిన సువేందు అధికారికి కుడి భుజంగా పేరుగాంచిన చంద్రనాథ్ రథ్ దారుణ హత్యకు గురయ్యారు. కోల్‌కతా శివారు ప్రాంతమైన మధ్యమ్‌గ్రామ్‌లో బుధవారం రాత్రి ఈ దుర్ఘటన జరిగింది. బుధవారం రాత్రి సుమారు పదిన్నర గంటల సమయంలో చంద్రనాథ్ రథ్ తన నివాసానికి మహీంద్రా స్కార్పియో వాహనంలో తిరిగి వెళ్తుండగా ఈ దాడి జరిగింది. మధ్యమ్‌గ్రామ పరిధిలోని దోహారియా జంక్షన్ వద్ద దుండగులు ఆయన వాహనాన్ని అడ్డుకున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఒక కారు చంద్రనాథ్ కారును ముందు నుంచి అడ్డుకోగా, వెనుక నుంచి మోటార్ సైకిళ్లపై వచ్చిన దుండగులు కారుపై విచక్షణరహితంగా కాల్పులు జరిపారు. చంద్రనాథ్ కారులో డ్రైవర్ పక్క సీటులో కూర్చొని ఉండగా, దుండగులు పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కిటికీ అద్దాల గుండా కాల్పులు జరిపారు. మొత్తం మూడు నుంచి నాలుగు రౌండ్ల కాల్పులు జరిగినట్టు ప్రాథమిక సమాచారం. ఈ దాడిలో చంద్రనాథ్ శరీరంలోకి మూడు బుల్లెట్లు దూసుకుపోయాయి. తీవ్రంగా గాయపడిన ఆయనను వెంటనే సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనలో చంద్రనాథ్ కారు డ్రైవర్ కూడా బుల్లెట్ గాయాలకు గురై, ప్రస్తుతం కోల్‌కతా ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. చంద్రనాథ్‌ను పరీక్షించిన వివా సిటీ ఆసుపత్రి వైద్యులు షాకింగ్ వివరాలు వెల్లడించారు. ఆయన ఛాతీ ఎడమ భాగంలో రెండు బుల్లెట్లు, పొత్తికడుపులో ఒక బుల్లెట్ దిగింది. ఛాతీలోకి దూసుకెళ్లిన బుల్లెట్ ఆయన గుండెను పూర్తిగా చీల్చివేసి అవతలి వైపు నుంచి బయటకు వచ్చాయని, దీని వల్ల ఆయన స్పాట్‌లోనే మృతి చెందారు. ఆసుపత్రికి తీసుకొచ్చే సమయానికే ఆయనలో స్పందన లేని డాక్టర్ ప్రతిమ్ సేన్‌గుప్తా వెల్లడించారు. చంద్రనాథ్ రథ నేపథ్యం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడి అనుచరుడు మాత్రమే కాదు, దేశం కోసం పని చేసిన మాజీ సైనికుడు. చంద్రనాథ్ రథ్ దాదాపు రెండు దశాబ్దాల పాటు భారత వైమానిక దళంలో పని చేశారు. రామకృష్ణ మిషన్‌లో విద్యాభ్యాసం చేసిన ఆయనపై రామకృష్ణ మిషన్ సిద్ధాంతాల ప్రభావం ఎక్కువగా ఉండేది. ఒక దశలో ఆయన ఆధ్యాత్మిక జీవితం వైపు వెళ్లాలని కూడా భావించారు. వైమానిక దళం నుంచి స్వచ్ఛంద పదవి విరమణ పొందిన తర్వాత కొంత కాలం కార్పొరేట్ రంగంలో పని చేశారు 2019లో సువేందు అధికారి మమతా బెనర్జీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సమయంలో చంద్రనాథ్ ఆయన అధికారిక బృందంలో చేరారు. సువేందు అధికారి 2020లో టీఎంసీని వీడి బీజేపీలో చేరినప్పుడు చంద్రనాథ్ కూడా ఆయన వెంట నడిచారు. తక్కువ కాలంలోనే సువేందుకి అత్యంత సన్నిహితుడిగా, రాజకీయ వ్యూహకర్తగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మమతా బెనర్జీపై సువేందు సాధించిన విజయంలో చంద్రనాథ్ కీలక పాత్ర పోషించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఘటన జరిగిన వెంటనే ఆసుపత్రికి చేరుకున్న సువేందు అధికారి తీవ్ర ఆవేశానికి గురయ్యారు. ఇది సాధారణ హత్య కాదని, పక్కా ప్రణాళికతో జరిగిన కోల్డ్ బ్లడెడ్ మర్డర్ అని అన్నారు. గత రెండు మూడు రోజులుగా దుండగులు చంద్రనాథ్ కదలికలపై నిఘా ఉంచి, రెక్కీ నిర్వహించినట్టు సువేందు ఆరోపించారు. కారులో చంద్రనాథ్ ఎక్క కూర్చుంటారో కూడా ముందే తెలుసుకుని సరిగ్గా కిటికీ అద్దాల గుండా కాల్పులు జరపడం ఇది ప్రొఫెషనల్ హంతకుల పనేనని ఆయన అన్నారు. గత 15 ఏళ్లుగా రాష్ట్రంలో కొనసాగుతున్న మహా జంగ్ల రాజ్ ఫలితమే ఇదని ఇలాంటి గూండాలను ఏరిపారేసే పనిని బీజేపీ ప్రారంభిస్తుందని ఆయన హెచ్చరించారు.

# ఆశిష్, ఆదిత్య రావు గంగాసాని, దిల్ రాజు & శిరీష్ కల్చరల్ డ్రామా 'దేత్తడి' సెకండ్ షూటింగ్ షెడ్యూల్ ప్రారంభం



రౌడీ బాయ్స్, లవ్ మీ సినిమాలతో పాపులరైన యంగ్ ట్యాలెంటెడ్ ఆశిష్ హీరోగా, సక్సెస్‌ఫుల్ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ తమ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం 'దేత్తడి'. ఈ ప్రాజెక్ట్ తో దర్శకుడిగా ఆదిత్య రావు గంగసాని పరిచయం అవుతున్నారు. హైదరాబాద్ కల్చర్ బ్యాక్‌డ్రాప్‌లో కొత్త స్టోరీని ప్రజెంట్ చేస్తున్నారు.

ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్, గ్లింప్స్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ సెకండ్ షూటింగ్ షెడ్యూల్ ప్రారంభించారు. ఆశిష్ తో పాటు కీలక నటీనటులు ఈ షెడ్యూల్ లో పాల్గొంటున్నారు."'దేత్తడి" సినిమాలో హై ఎమోషన్‌తో పాటు కొత్తగా చూపించే కల్చరర్ బ్యాక్‌డ్రాప్ స్టోరీ ఉండబోతోంది. ఆశిష్ పూర్తిగా మాస్ లుక్‌లో కనిపించడమే కాకుండా, ఒరిజినల్ హైదరాబాద్ స్లాంగ్‌లో డైలాగ్స్ చెప్పబోతున్నారు.

ఈ సినిమాకు మ్యూజిక్ జునైద్ కుమార్ అందిస్తున్నారు. ప్రసన్న కుమార్ బెజవాడ స్క్రీన్‌ప్లే, డైలాగ్స్‌తో పాటు క్రియేటివ్ హెడ్‌గా కూడా పని చేస్తున్నారు.

తారాగణం: ఆశిష్

# దెందులూరులో మెగా క్రీడా సంబరాలకు శ్రీకారం

**- 'చింతమనేని ప్రీమియర్ లీగ్' ద్వారా దెందులూరులో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహణ**

**- క్యాంపు కార్యాలయంలో అఖఒ పోస్టర్‌ను ఆవిష్కరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్..**

**- క్రీడా స్ఫూర్తితో పోటీలు ఉత్సాహభరితంగా నిర్వహించాలని నిర్వాహకులకు పిలుపు..**

**- క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ - ప్రజా సమస్యల స్వీకరణ**

దుగ్గిరాల (క్యాంపు కార్యాలయం), మే 07: యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు మరియు వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు పేర్కొన్నారు. గురువారం దుగ్గిరాలలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 'చింతమనేని ప్రీమియర్ లీగ్' (అఖఒ)క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటువంటి లీగ్‌లు నిర్వహించడం శుభపరిణామన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి దెందులూరు హైస్కూల్ గ్రౌండ్లో ఈ క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ లీగ్ నిర్వాహకులు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెనుబోయిన మహేష్ యాదవ్ గారిని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడి, క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆకాంక్షించారు. ఈ టోర్నమెంట్‌లో రాష్ట్రస్థాయిలో ఏ క్రికెట్ టీం లైనా కూడా వచ్చి పాల్గొనవచ్చు అని, గెలుపొందిన జట్లకు భారీ నగదు బహుమతులతో పాటు ఆకర్షణీయమైన ట్రోఫీలను అందించనున్నట్లు వెల్లడించారు. మొదటి విజేతగా నిలిచిన జట్టుకు రూ.ఒక లక్ష 11 వేల 111 రూపాయలు బహుమతిగా అందించడం జరుగుతుందని, రెండవ జట్టు విజేతకు రూ.55,555/- , అదేవిధంగా బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్, హ్యాట్రిక్, ఇలా అనేక అంశాల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు ప్రత్యేకంగా బహుమతి ప్రధానం కూడా చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు యువతకు పిలుపునిచ్చారు. టోర్నమెంట్లో పాల్గొనేవారు మరిన్ని వివరాల కోసం 6300598229, 9885509845 నంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు..అనంతరం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. విద్య, వైద్యం, మరియు మౌలిక వసతులకు సంబంధించిన పలు సమస్యలను బాధితులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా.. వాటిపై సానుకూలంగా స్పందించిన ఆయన, తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఏఎంసీ చైర్పర్సన్ గారపాటి రామసీత, కూటమి నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు, కొనకళ్ళ శివమణి, తానంకి సురేష్ సహా పలువురు కూటమి నాయకులు, సిపిఎల్ నిర్వహక టీం సభ్యులు పాల్గొన్నారు..

# భార్య పుట్టింట్లో బంగారు ఆభరణాల చోరీకి పాల్పడిన భర్త అరెస్ట్

**రూ.9 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం,.**

**మద్యం, జూదం వంటి చెడు వ్యసనాలకు బానిసైన వ్యక్తి చోరీకి పాల్పడిన ఘటన.**

**కుటుంబ కలహాల కారణంగా పుట్టింట్లో ఉంటున్న భార్య ఇంట్లో చోరీ.**

గుంటూరు చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేజెండ్ల గ్రామానికి చెందిన సాతర్ల తిరుపతమ్మ తన ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి మెయిన్ డోర్ తెరిచి, ఇనుప బీరువా తాళాలు పగులగొట్టి సుమారు రూ.9,00,000/- విలువైన 72 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు కొన్ని వెండి ఆభరణాలు దొంగిలించారని ఫిర్యాదు చేశారు. దీనిపై



చేబ్రోలు పోలీస్ స్టేషన్ ఎస్సై వీరనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తెనాలి డీఎస్పీ శ్రీ జనార్ధన్ రావు గారి పర్యవేక్షణలో, పొన్నూరు రూరల్ సర్కిల్ సీఐ శ్రీ కృష్ణయ్య గారు, చేబ్రోలు ఎస్సై శ్రీ వీరనారాయణ గారు మరియు సిబ్బంది కలిసి కొత్తరెడ్డిపాలెం సెంటర్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక అనుమానిత వ్యక్తి పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా, వెంటనే అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో సదరు వ్యక్తి ఫిర్యాదిదారురాలి భర్త సాతర్ల గోపి (36 ) గుండవరం గ్రామ నివాసి అని తేలింది. కుటుంబ విభేదాల కారణంగా భార్యాభర్తలు విడిగా ఉంటున్నారని, భార్య తన తల్లి ఇంటి వద్ద వేజెండ్ల గ్రామంలో నివసిస్తోందని విచారణలో వెల్లడైంది. నిందితుడు మద్యం సేవించడం, పేకాట వంటి చెడు వ్యసనాలకు బానిసై డబ్బుల అవసరం ఏర్పడటంతో తన అత్తగారింట్లో చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు.

# ఎల్లార్తి దర్గలో ప్రత్యేక ఫాతెహాల్.



హోళగుంద, :మండల పరిధిలో గురువారం సందర్భంగా రాష్ట్రానికి ప్రసిద్ధి గాంచిన శ్రీ శ్రీ హాజరత్ శేక్షవలి,షాషావలి తాత దర్గాలో భక్తులు ప్రత్యేక ఫాతెహాల్ నిర్వహించారు. అలాగే భక్తులు మన రాష్ట్రం నుంచి కాక కర్ణాటక, తెలంగాణ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి తాతకు ప్రత్యేక ఫాతెహాల్ నిర్వహించి అనంతరం పార్ధనలు చేసి తమ మొక్కు బడులు తీర్చుకున్నారు.

# భూ రికార్డుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

**రైతుల చేతికే భూముల డిజిటల్ లాకింగ్**

**రెండేళ్లకే అసైన్డ్ ఇళ్ల పట్టాలపై సర్వ హక్కులు**

**సింగపూర్ పాలనా విధానాల అనుసరణతో ఉత్తమ రాష్టంగా ఏపీ**

**కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రసంగం**

అమరావతి: గత ప్రభుత్వం విధ్వంస పాలన నుండి రెండేళ్లలోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

గురువారం సచివాలయంలో ప్రారంభమైన కలెక్టరల్ల కాన్ఫరెన్సో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై నమ్మకంతోనే రాష్ట్రానికి 11 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. సూపర్ సిక్సకు మించి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రెవెన్యూ వ్యవస్థలోనూ ఈ రెండేళ్లలో సమూల సంస్కరణలు తెచ్చామన్నారు. భూ రికార్డులు తారుమారు చేయడానికి ఎటువంటి అస్కారం లేకుండా ప్రతి దశలోనూ భూ యజమానికి ఈ కెవైసీ సదుపాయం కల్పించామన్నారు. పట్టా భూముల 1బి, అడంగల్ ను ఆన్లైన్లో భూ యజమానులే స్వంతంగా లాక్ చేసుకునే అవకాశం కల్పించామన్నారు. భూయజమానుల అనుమతి లేకుండా ఏ అధికారి కూడా మ్యుటేషన్లు గానీ, రిజిస్ట్రేషన్లు గానీ చేసే అవకాశం ఉండదన్నారు. కొత్త పాస్ బుక్ కూడా ఈకేవైసీ చేసి డ్రాఫ్ట్ పాస్ పుస్తకాన్ని రైతులకు చూపించి వారు సంతృప్తి చెందిన తర్వాతే ముద్రణకు పంపిస్తున్నామన్నారు. పేదలకు అసైన్ చేసిన ఇళ్ల పట్టాలకు గతంలో పదేళ్ల తర్వాత సర్వ హక్కులు కల్పిస్తే కూటమి ప్రభుత్వం రెండేళ్ల తర్వాత సర్వ హక్కులు కల్పించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీని వల్ల బడుగు కుటుంబాలకు ఆర్థిక భరోసా దొరుకుతుందన్నారు. పట్టణ గరిష్ఠ భూ పరిమితి చట్టం కింద నిషేధ జాబితాలో ఉన్న స్థలాల క్రమబద్ధీకరణ గడువు తేదీని ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు పొడిగిస్తున్నామన్నారు. క్రమబద్ధీకరణ ప్రక్రియను కూడా సులభతరం చేశామని, గతంలో ప్రభుత్వం వద్దకు రావాల్సి ఉండగా ప్రస్తుతం సీసీఎల్ఏదే స్థాయిలోనే ఆదేశాలు ఇచ్చే విధంగా సవరణ చేశామన్నారు. విలేజ్ సర్వీసు ఇనాం భూములను 22ఎ నిషేధిత జాబితా నుండి తొలగిస్తూ 1.36 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించామన్నారు. రాష్ట్రంలో 33,440 ఎకరాల షరతుల గల పట్టా భూములు ఉండగా 33,012 ఎకరాల భూములపై కూడా రైతులకు పూర్తి హక్కులు కల్పించామన్నారు. తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేసిన భూములను రద్దు పరిచే అధికారాన్ని కలెక్టర్లు సక్రమంగా అమలు చేయాలన్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ డిపార్టమెంట్లను అనుసంధానించి బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా భూమి రికార్డులకు అత్యున్నత భద్రత కల్పిస్తున్నామన్నారు. కలెక్టర్లంతా ప్రభుత్వ ఆశయాలు, ఉద్దేశ్యాలను మరింత లోతుగా అర్థం చేసుకొని చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.

# ఓటరు సవరణలో తప్పిదాలకు ఊరుకోబోము



సికింద్రాబాద్ ప్రత్యేక ఓటరు సవరణ లో తప్పిదాలు జరిగితే ఊరుకోబోమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. గురువారం ఆయన పద్మారావు నగర్ లోని ఎస్ఐఆర్ కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమం నిర్వహణ తీరు, సిబ్బంది విధులు, ఓటరు మ్యాపింగ్ విధానం గురించి ఏఈఆర్వో ఖీూ సుజాత, సంబంధిత అధికారులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వివరించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ ాఎఖీ కార్యక్రమంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, ప్రజలు కూడా తప్పని సరిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, తమ ఓటును జాబితాలో ఉండేలా జాగ్రత్త పడాలని చెప్పారు. ాఎఖీ కార్యక్రమంలో సాంకేతికత అనుభవం కలిగిన సిబ్బందిని నియమించాలని, ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. స్వీపర్లను కూడా ాఎఖీ కార్యక్రమంలో సిబ్బందిగా నియమించినట్లు మా దృష్టికి వచ్చిందని, యాప్ ను డౌన్ లోడ్ చేయడం, వివరాలు నమోదు చేయడం వంటి విషయాలలో ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. ఓటు షిఫ్టింగ్ కు సంబంధించి ఇంటి యజమాని వివరాలు ఇవ్వాలని చెప్పడం సరైనది కాదన్నారు. మరణించిన వారి పేరు ను ఓటరు జాబితా నుండి తొలగించాలంటే కుటుంబ సభ్యులు డెత్ సర్టిఫికెట్ తేవాలని చెప్పడం కూడా కరెక్ట్ కాదన్నారు. ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రజలకు తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉంటారని, వారి సహకారాన్ని తీసుకోవాలని కోరారు. ప్రతిసారి ఎన్నికల సమయంలో తమ పేరు ఓటరు జాబితాలో లేదని, ఆందోళన కు గురవుతుంటారని, అలాంటి పరిస్థితులు రాకుండా నెల ఈ కార్యక్రమంలో ప్రజలు జాగ్రత్త పడాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్లు

**బిజినెస్ రిఫార్మర్ అవార్డు సాధించిన ముఖ్యమంత్రికి స్టాండింగ్ ఓవేషన్ తో గౌరవం**

**మరిన్ని పెట్టుబడులు వచ్చేందుకు ఇలాంటి అవార్డులు రావాలి:**

**సీఎం చంద్రబాబు**

**ఈ అవార్డును టీమ్ ఏపీకి అంకితం: ముఖ్యమంత్రి**

అమరావతి, మే 7: బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ ? 2025 అవార్డు సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ అభినందనలు తెలిపింది. గురువారం కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరైన సీఎం చంద్రబాబుకు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."మంత్రులు, సీఎస్ మొదలుకుని... గ్రామ స్థాయి అధికారి వరకు పని చేయడం వల్లే ఈ అవార్డు దక్కింది. బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ పురస్కారం మనందరి సమిష్టి కృషి. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడారు? ఇప్పుడు ఏం మాట్లాడుకుంటున్నారు అనే దానికి ఈ అవార్డు ఉదాహరణ. గతంలో ఇలాంటి అవార్డులు తీసుకోవడానికి ఇష్టపడేవాడిని కాదు... కానీ ఇప్పుడు ఇలాంటి అవార్డులు మరిన్ని రావాలని కోరుకుంటున్నాను. ఎన్ని అవార్డులు వస్తే... మన రాష్ట్రానికి అంత గుర్తింపు దక్కుతుంది... మరిన్ని పెట్టుబడులు వస్తాయి. అందుకే మరిన్ని అవార్డులను మనం సాధించాలని కోరుకుంటున్నాను. ఈ అవార్డును టీమ్ ఏపీకి అంకితం చేస్తున్నాను."అని ముఖ్యమంత్రి చెప్పారు.

## అతి చిన్న వయస్సులోనే అపరజ్ఞానిగావరల్డ్ రికార్డ్స్ లోకి రెండున్నర ఏళ్ల మౌర్య

### మౌర్యను తీర్చిదిద్దన తల్లి రాణీని అభినందించిన ఎమ్మెల్యే మద్దిపాటి



నల్లజర్ల (తూర్పుగోదావరి) :పలక కూడా పట్టని వయసులోనే రెండున్నరేళ్ల బాలుడు మౌర్య అపారమైన జ్ఞానాన్ని ప్రదర్శిస్తూ వరల్డ్ రికార్డ్స్ సృష్టిస్తున్నాడు. నల్లజర్ల మండలం ఘంటావారిగూడెం కు చెందిన వీరబత్తిన మౌర్య రెండున్నరేళ్ల వయసులోనే మూడు సార్లు వరల్డ్ రికార్డ్స్ లోకి ఎక్కాడంటే ఒక్కసారి ఆ చిన్నోడి ప్రతిభ ఏంటో అర్థమవుతుంది. ఆవపాడు సచివాలయ ఏ.ఎన్.ఎం గా పనిచేస్తున్న రాణి తన కొడుకును అందరిలా కాకుండా విభిన్నంగా పెంచాలని విన్నూత్నంగా ఆలోచించింది. అదే చిన్నోడు మౌర్యను వరల్డ్ రికార్డ్స్ లో దూసుకెళ్లేలా చేసింది. కేవలం 50 సెకన్ల సమయంలోనే విశాల భారతదేశ మ్యాప్ లో వున్నా 24 రాష్ట్రాలను గుర్తించినందుకు మౌర్య కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించాడు. ఇదే కాకుండా గతంలో కేవలం ఐదో నెల చిరుప్రాయంలో అదికూడా అన్న ప్రాసన కాకముందే జంతువుల బొమ్మలను, పక్షులను, పండ్లు, పువ్వులను, జాతినేతలను, జాతీయ పతాకాలను... ఇలా ఒకటేమిటి దాదాపు వందల్లో బొమ్మల కార్డులను అతికొద్ది సమయంలో గుర్తించి నోబుల్ వరల్డ్ రికార్డ్ ను మౌర్య అందుకున్నాడు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రపంచ రికార్డ్ అందుకున్న మౌర్య!

చిన్నతనంలోనే అద్భుత ప్రతిభను కనబర్చి రికార్డ్ సాధించిన మౌర్య తనకు వచ్చిన నోబుల్ ప్రపంచ రికార్డ్ ను గురువారం గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు చేతుల మీదుగా అందుకున్నాడు. చిన్నారి మౌర్య లో దాగివున్న ప్రతిభను గుర్తించి అందుకు తగ్గట్టు తయారు చేసిన తల్లి రాణీని ఎమ్మెల్యే మద్దిపాటి ప్రత్యేకించి అభినందించారు. చిన్నారి మౌర్యను మనసారా హత్తుకుని మరెన్నో ఘనవిజయాలు సాధించాలని ఎమ్మెల్యే తమ దివ్య ఆశీస్సులు అందించారు.

మౌర్య తల్లి రాణీకి అభినందనలతో పాటు ఐదు సెంట్లు స్థలం!

అతి చిన్న వయసులోనే అపరజ్ఞానిగా ప్రపంచరికార్డ్ లను సాధిస్తున్న మౌర్య ను తయారుచేసిన తల్లి రాణీకి ప్రభుత్వం తరపున ఐదు సెంట్లు స్థలాన్ని ఇస్తున్నట్టు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రకటించారు. పిల్లల జ్ఞానాన్ని పసిగట్టి అందుకు అనుగుణంగా వారిని ఉన్నత స్థాయిలో ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో తల్లిగా రాణీ చేసిన కృషిని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. తన కుమారుడు మౌర్య సాధిస్తున్న ఘనతను గుర్తించి గౌరవించిన ఎమ్మెల్యే కు రాణీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్, సమాజసేవకులు మల్లిపూడి రాజారావు పాల్గొన్నారు.

## పాఠశాల కోసం పురాతన ఆలయం కూల్చివేత



వరంగల్ సమీకృత పాఠశాల నిర్మాణం కోసం 800 ఏళ్ల పురాతన శివాలయన్ని అధికారులు కూల్చివేసారు. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం అశోక్ నగర్ ప్రాంతంలో 800 ఏళ్ల క్రితం కాకతీయ రాజు గణపతి దేవుడి కాలంలో నిర్మించిన శివాలయం కూల్చివేసారు. రాష్ట్ర పురావస్తు శాఖ పరిధిలో ఉన్న శివాలయాన్ని సమీకృత పాఠశాల నిర్మాణం కోసం బుల్డోజర్తో కూల్చడం అన్యాయం. ఇది తెలంగాణ చరిత్రకు మచ్చ అని తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ మండిపడ్డారు.

## బహిరంగ చర్చకు సిద్ధమా..?

## ఎమ్మెల్యేకు కార్యకర్త సవాల్




గార్లదిన్నె శింగనమల టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణిపై కార్యకర్త తిరుగుబాటు చేసాడు. టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించాడు. డబ్బుకు కక్కుర్తిపడి టీడీపీ నేతలు, కార్యకర్తలను స్వయంగా ఎమ్మెల్యే అణచివేస్తున్నారని ఆవేదనతో సెల్ఫీ వీడియో విడుదల చేసాడు. గార్లదిన్నె మండలం కనుంపల్లి గ్రారోపించాడు. మానికి చెందిన దళిత టీడీపీ కార్యకర్త ప్రసాద్ ఎమ్మెల్యే బహిరంగ చర్చకు వస్తే అన్ని అరాచకాలు బయటపెడుతానని స్పష్టం చేసాడు. సదరు వీడియో సోషల్ మీడియా లో వైరల్ గా మారింది. టీడీపీ కార్యకర్త ప్రసాద్ వీడియో ఇటీవల కనుంపల్లి గ్రామంలో పర్యటించిన టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణి ప్రశ్నించేందుకు వెళ్లినప్పు పోలీసులు ఈడ్చుకెళ్లారు.

## కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం: మంత్రి సీతక్క



హైదరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు.'రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు.'ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క-సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే ప్రజలు బుద్ధి చెప్తారు అని సీతక్క వెల్లడించారు.

## బాల్యాని చిదిమేస్తున్నతలసేమియా

## నేడు ప్రపంచ తలసేమియా దినోత్సవం

లీటర్ల కొద్ది రక్తం తాగే వ్యాధి అది.. బాల్యాని చిదిమేస్తూ, నేడు ప్రపంచాన్ని వనికిస్తుంది. నయం చేసేందుకు ఇప్పటివరకు మందులు లేకపోగా... ప్రతి 20 రోజులకు ఒకసారి చొప్పున జీవితాంతం రక్తం ఎక్కించాల్సిన భయంకరమైన వ్యాధి తలసేమియా. నేడు ప్రపంచ తలసేమియా దినోత్సవ సందర్భంగా కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి తో ప్రత్యేక కథనం :సముద్రానికి వచ్చే రక్తహీనత: ఈ వ్యాధి బాధిత చిన్నారులకు ప్రతి 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. సకాలంలో రక్తం ఎక్కించకుంటే ప్రాణాలకు ముప్పు తప్పదు. గ్రీకు భాషలో తలసా అంటే సముద్రము, హీమ అంటే రక్తము. ఈ రెండు కలిపి తలసేమియా లేదా తలసీమియా అంటారు. సముద్రానికి వచ్చే రక్తహీనత దీని అర్థము. మొదటగా గ్రీసు, ఇటలీ, మధ్యధరా సముద్రంలో ఉండే కొన్ని దేశాలలో ఈ వ్యాధిని గుర్తించారు. కాలక్రమేనా ఆసియాలోని అనేక దేశాలలో ఈ వ్యాధి ప్రబలుతుంది. బిడ్డ పుట్టుకతోనే వచ్చే వ్యాధి. దీని నివారణకు ఇప్పటి వరకు మందులు కనిపెట్టలేదు. కేవలం ప్రతి రెండు మూడు వారాలకోసారి వ్యాధిగ్రస్తులకు రక్తం ఎక్కించడం ఒకటే మార్గం. దీంతో రెడ్ క్రాస్ సొసైటీ, తలసేమియా సొసైటీలు వ్యాధిగ్రస్తులకు ఎప్పటికప్పుడు శుద్ధి చేసిన రక్తం అందించేందుకు తమ వంతు తోడ్పాటును అందిస్తున్నాయి. బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటం వైద్య రంగాన్ని మరింత వణికిస్తుంది. అంతేకాకుండా వ్యాధి మొదటి దశలో గుర్తించడం కష్టమే. సకాలంలో రక్తం లభించక వ్యాధి బాధితుల కుటుంబ సభ్యులు పడరాని పాట్లు పడుతున్నారు. దాతల కోసం ప్రసారమాధ్యమాల్లో ప్రకటనలు సైతం ఇస్తున్నారు అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు. :తల సేమియా అంటే: తలసేమియా రెండు రకాలు. ఒకటి తలసేమియా మైనర్, రెండోది తలసేమియా మేజర్. మైనర్ అంటే కొంతమేరకు రక్తహీనత తప్ప మరో ఇబ్బంది ఉండదు. తలసేమియా మేజర్ ప్రాణాంతకమని చెప్పవచ్చు. వీరికి ప్రతి రెండు మూడు వారాలకోసారి రక్తం ఎక్కించాల్సిందే. లేని ఎడల వారు ప్రాణాలు కోల్పోతారు. తలసేమియా మైనర్ బాధిత దంపతులకు జన్మించే పిల్లల్లో 25% తలసేమియా మేజర్ వ్యాధిగ్రస్తులు అయ్యే అవకాశం ఉన్నట్లు అనేక సర్వేలు చెబుతున్నాయి. సాధారణ మనుషుల్లో ఏర్పడే రక్త కణాలు ఒక్కొక్కటి 120 రోజుల వరకు బ్రతికి ఉంటాయి. తలసేమియా మేజర్తో బాధపడే వారిలో రక్త కణాలు 21 రోజులకే చనిపోతాయి. ఇదే వారిలోని ప్రధాన సమస్య. ఈ సమస్యను అధిగమించేందుకు వారికి రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. తలసేమియా మేజర్ బాధిత ఆరువారాల నుండి 12 నెలల్లో పిల్లలు పాలిపోయినట్లుగా ఉండటం, అలసటగా కనిపించటం, ప్లీహం పెరగటం ఈ వ్యాధి లక్షణాలు. తలసేమియా వ్యాధి గల పిల్లలు ఎక్కువగా ఏడవటం, తరచుగా వాంతులు, విరోచనాలు, జ్వరంతో బాధపడుతుంటారు. ఈ పరిస్థితుల్లో వారికి రక్త పరీక్షలు చేయించాలి. వ్యాధి ఉన్నట్లు తేలితే వారికి ప్రతి మూడు వారాలకోసారి హిమోగ్లోబిన్ 10 గ్రాములకు పైగా ఉండే ఎర్ర రక్త కణాలు ఎక్కించాలి. నిరంతరం ఎర్ర రక్త కణాలు ఎక్కించడం ద్వారా వ్యాధిగ్రస్తులు శరీరంలో ఐరన్ నిల్వలు పెరుగుతాయి. 20 సార్లు ఎర్ర రక్త కణాలు ఎక్కించిన తర్వాత శరీరంలో అధికంగా చేరినటువంటి ఐరన్ నిల్వలను తగ్గించేందుకు ఐరన్ చిలేషన్ థెరపీ చేయించాల్సి ఉంటుంది. వీరికి తరచుగా హెపటైటిస్ బి, సి, హెచ్ ఐ వి స్క్రీనింగ్, పెరేటివ్ లెవెల్, సీరం ,కాల్షియం, ఫాస్ఫరస్ పరీక్షలు చేయిస్తుండాలి. అలాగే డెంటల్ చెక్ అప్, కార్డియాక్ చెకప్, ఎండోక్రిన్ ఫంక్షన్ టెస్టులు కూడా చేయించాల్సి ఉంటుంది అని ప్రొఫెసర్ లిల్లీ మేరి తెలిపారు:

:బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ తో నయం::

తలసేమియా బాధిత రక్తం గ్రూపు ఉన్నటువంటి దాతలు లభిస్తే బోన్ మ్యారో (ఎముక మజ్జ) ట్రాన్స్ ప్లాంటేషన్ తో ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు. ఈ సర్జరీకి లక్షల్లో ఖర్చవుతుంది. కొన్ని కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (ఊఖీ) కింద దేశవ్యాప్తంగా బోన్ మ్యారో (ఎముక మజ్జ) ట్రాన్స్ ప్లాంటేషన్ మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహిస్తున్నాయి. :

పెరుగుతున్న బాధితులు::

ప్రతి ఏడాది తలసేమియా వ్యాధి బాధితుల సంఖ్య పెరుగుతుంది. ప్రపంచ జనాభాలో సుమారు 5శాతం మంది తలసేమియా బాదిన పడుతున్నారు. తలసీమియా తో దేశవ్యాప్తంగా 15 లక్షల మంది చిన్నారులు ఇబ్బంది పడుతున్నారని, దేశంలో ప్రతి ఏటా 10 నుంచి 12 వేల మంది చిన్నారులు ఈ వ్యాధితో జన్మిస్తున్నారు. ఇక తెలంగాణాలో సుమారు 2000 బాధితులు తమ పేర్లను వివిధ జిల్లాలలోని తలసేమియా సెంటర్ల యందు నమోదు చేసుకున్నట్లు సర్వే లెక్కలు చెబుతున్నాయి. తెలంగాణలోని రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రాలలో తలసేమియా సెంటర్ లను నిర్వహిస్తున్నాయి. వ్యాధిపై అవగాహన లేకపోవడంతో పేదలు తమ పిల్లలకు వైద్యం చేయించలేకపోతున్నారు.::

రక్త సేకరణలో సొసైటీలు::

రెడ్ క్రాస్ సొసైటీ అటు తలసేమియా సొసైటీలు ప్రత్యేకంగా తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం సకాలంలో అందించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఎప్పటికప్పుడు ఎంత మేరకు రక్తం అవసరం అనేది గుర్తించి రక్తదాతల నుండి రక్తమును సేకరిస్తున్నాయి. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాయి. ::నిరంతర రక్త దానము::వ్యాధి బారిన పడిన తమ పిల్లలకు పేదలు రక్తం కొనుగోలు చేయలేని పరిస్థితి. వీరి కోసం రెడ్ క్రాస్ సొసైటీ, అటు తలసేమియా సొసైటీలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శిబిరాల ద్వారా రక్తాన్ని సేకరించి వారికి అందిస్తున్నాయి. ప్రధమ ప్రాధాన్యతగా తమ పరిధిలోని తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఎన్ని యూనిట్లు రక్తం అవసరం అనేది గుర్తించి ఎప్పటికప్పుడు ఉచితంగా అందజేస్తున్నారు. ఇందుకుగాను ఈ రెండు సంస్థలు తమ బ్లడ్ బ్యాంకుల్లో ఎప్పటికప్పుడు రక్తం నిల్వలు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారందరికీ హైదరాబాదులోని రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రము, హనుమకొండ, మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్, కొత్తగూడెం, ఖమ్మం, మరియు మహబూబ్నగర్ రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రాలలోనూ మరియు తల సేమియా సొసైటీ రక్తనిధి లోనే రక్తం ఎక్కిస్తున్నారు. ::

అవగాహనతోనే నివారణ:

ప్రొఫెసర్ లిల్లీ మేరి

ఈ వ్యాధిని అరికట్టేందుకు ప్రజలు దీనిపై పూర్తిగా అవగాహన పెంచుకోవాలి. పుట్టే పిల్లలు తల సేమియా వ్యాధి బారిన పడకుండా కాపాడాలంటే పెళ్లికి ముందు యువతి యువకులు హెచ్బిఏ 2 లెవెల్ టెస్టులు చేయించుకోవాల్సి ఉంటుంది. భార్యాభర్తలు ఇరువురు జన్యు లోపంతో ఉంటే వారికి తల సేమియా వ్యాధితో పిల్లలు పుట్టే అవకాశం ఉంది. భార్యాభర్తల్లో ఒకరు జన్యు లోపాలతో ఉన్న సాధారణ వ్యక్తులను పెళ్లాడితే పిల్లలలో ఈ వ్యాధి రాకుండా అరికట్టవచ్చు. ఈ వ్యాధిని అరికట్టేందుకు రక్తపరీక్షలు చేయించుకోవాలి అని ప్రొఫెసర్ లిల్లీ మేరి తెలిపారు.

## చెంచుగూడెములలో 'మా స్వామి మల్లన్న - మా చెంతకే' కార్యక్రమం

### హిందూ ధర్మప్రచారంలో భాగంగా చెంచుగూడెములలో 'మా స్వామి మల్లన్న - మా చెంతకే' కార్యక్రమాలు

### మార్కాపురం జిల్లాలోని చింతల చెంచుగూడెంలో సంప్రదాయబద్దంగా కార్యక్రమ నిర్వహణ

### సాయంకాలం దేవస్థాన ధర్మప్రచారం రథం ద్వారా శోభాయాత్ర

చింతల చెంచుగూడెంలో శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవంహిందూ ధర్మప్రచారంలో భాగంగా పలు చెంచుగూడెములలో 'మా స్వామి మల్లన్న – మా చెంతకే' కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఇందులో భాగంగా ఈ రోజు మార్కాపురం జిల్లా చింతల చెంచుగూడెంలో శోభాయాత్ర అనంతరం కల్యాణోత్సవం నిర్వహించబడుతుంది. ఈ రోజు సాయంకాలం గం. 6.30లకు ముందుగా దేవస్థానం ధర్మప్రచారం ద్వారా శోభాయాత్ర నిర్వహించబడుతుంది. తరువాత కల్యాణోత్సవం జరిపించబడుతుంది. కల్యాణోత్సవంలో ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు కల్యాణోత్సవ సంకల్పాన్ని పఠిస్తారు. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా మరియు శుభప్రదంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడుతుంది.



అనంతరం కంకణపూజ కార్యక్రమాన్ని జరిపి శ్రీ స్వామివారికి కంకణధారణ చేయబడుతుంది. ఆ తరువాత యజ్ఞోపవీత పూజ జరిపి శ్రీ స్వామివారికి యజ్ఞోపవీతధారణ కార్యక్రమం జరిపించబడుతుంది.

శ్రీస్వామివారి యజ్ఞోపవీతధారణ అనంతరం కన్యావరణం కార్యక్రమం, గౌరీపూజ, అమ్మవారి కంకణధారణ కార్యక్రమాలు జరిపించబడుతాయి. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్ల ప్రవర పఠించదుతుంది.

అనంతరం స్వామివారికి వరపూజ నిర్వహించి శ్రీ స్వామిఅమ్మవార్లకు బాషికాలను అలంకరిస్తారు. తరువాత ఈ భూమండలం మరియు శ్రీశైలక్షేత్రవర్ణనతో కూడిన మహాసంకల్పం పఠించబడుతుంది. మహాసంకల్ప పఠన తరువాత అర్చకస్వాములు మంగళాష్టకాలను పఠిస్తూ సుముహూర్త సమయంలో శ్రీ స్వామిఅమ్మవార్ల శిరస్సులపై జీలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సమర్పించనున్నారు. అనంతరం లోకకల్యాణం కోసం అమ్మవారికి మాంగల్యధారణ జరిపించబడుతుంది. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లకు తలంబ్రాలను సమర్పించడం జరుగుతుంది. ఆ తరువాత శ్రీ స్వామిఅమ్మవార్ల వస్త్రాల కొంగులను కలుపుతూ బ్రహ్మముడి వేయడం బడుతుంది. చివరగా శ్రీ స్వామిఅమ్మవార్లకు పున:పూజలు జరిపి ఆశీర్వచనం, భక్తులకు ప్రసాద వితరణ చేయబడుతుంది.

ఈ కార్యక్రమములో పాల్గొనే చెంచు భక్తులందరికీ కూడా ఆశీర్వచనముతో శేషవస్త్రాలను (పురుషులకు పంచ – కండువా మరియు మహిళలకు చీర ? రవిక వస్త్రము) అందజేయబడుతాయి.

## ఆవును జాతీయ జంతువుగా (ప్రాణిగా) ప్రకటించాలి

## ప్రధానికి రైతు సంక్షేమ సేవా సంఘం

## వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ విజ్ఞప్తి



ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోడీకి కి రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. అప్పుడే గోవధ ఆగిపోతుందని,పశు సంపద పెరుగుతుందని తెలిపారు పకృతిలో ఆవుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది అలాంటి ఆవును కొంతమంది దుర్మార్గులు ఆవును బలి చేస్తూ వ్యాపారం చేస్తుంద్రు మన భారత దేశంలో సంవత్సరానికి 50 లక్షల ఆవులు గోవధకు బలి అవుతున్న ప్రభుత్వాలు ఎలాంటి బాధ్యత లేకుండా ఉన్నాయి ఆవు పకృతిలో ఉండాలని ప్రజల మధ్యలో ఉండాలని ఆవుతో ఎన్నో బహు ప్రయోజనాలు ఉన్నాయి కాబట్టి ఆవును ఎట్టి పరిస్థితుల్లో జాతీయ జంతువుగా ప్రకటించడమే ఏకైక మార్గం అని పేర్కొన్నారు.

భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి తెలుగు రెండు రాష్ట్రాల నుండి దాదాపు పది లక్షల మందితో సంతకాల సేకరణ అలాగే ఐదు లక్షల పోస్ట్ కార్డుల ఉద్యమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.అలాగే ఎంతోమంది మహాత్ములు కూడా ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని నానా రకాల ప్రయత్నాలు కూడా చేయడం శుభసూచకం వారందరికీ కూడా మన రైతు సంక్షేమ సేవా సంఘం తరఫున అభినందనలు అని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ కొనియాడారు

# రైతులకు ఎ న్పీ డీ సీ ఎల్ పెద్దపీట వివిధ కార్యక్రమాలతో రైతులకు మరింత చేరువ,

## రైతు వారోత్సవాలలో ఎన్పీడీసీఎల్ చేపడుతున్న కార్యక్రమాలపైఅవగాహన : ఎస్ఈ వెల్లడి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 07 2026 ములుగు**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో, "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా, రైతు వారోత్సవాలలో భాగంగా గురువారం వ్యవసాయ క్షేత్రాలు -- సౌర విద్యుత్ కేంద్రాలు పీఎం కిసాన్ )"అనే అంశంపై రైతులకు ములుగు సర్కిల్ పరిధిలోని అన్ని మండలలలోని రైతువేదికలలో అవగాహన కల్పించామని బి. బిక్షపతి సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పి ఓ ఎస్), సహకార సంఘాలు, ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల నుండి విచ్చేసి పాల్గొన్నారు . ముందుగా తెలంగాణ జాతీయ గీతాన్ని ఆలపించారు . అనంతరం ఎన్పీడీసీఎల్ లో రైతులకు శ్రేయస్సు కొరకు అందిస్తున్న గృహ జ్యోతి , పొలం బాట/ ప్రజా బాట , విద్యుత్ భద్రతల గురించి దృశ్య రూపకంగా రూపొందించిన వీడియో విజువల్ ద్వారా ప్రదర్శన చేశామని చెప్పారు . ఇందులో ఎన్పీడీసీఎల్ లో రైతుల గురించి చేపడుతున్న కార్యక్రమాలను సవివరంగా వివరించారు . రాష్ట్రంలోని వ్యవసాయనికి ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తున్నామని , రైతులకు ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని చెప్పారు .

గతంలో రైతులు చెల్లించే రూ. 20,000 నుండి రూ. 60,000 వరకు ఉన్న ఓ ఆర్ సి చార్జీలను రద్దు చేశామని , రైతులు చెల్లించాల్సిన రుసుము వ్యవసాయ కనెక్షన్ కేవలం కిలోవాట్ కు రూ. 1,000 మాత్రమే అన్నారు . ఈ కొత్త విధానం ద్వారా వినియోగదారులు, రైతులు విద్యుత్ కనెక్షన్లు వేగంగా పొందగలరని ఎంత చార్జీలు చెల్లించాలో ముందుగానే స్పష్టత ఉంటుందని , అనవసర ఆలస్యం పూర్తిగా తగ్గుతుందని వివరించారు . 2030 నాటికి 20,000 మెగావాట్ల పునరుత్పాదక శక్తి జోడించాలని తెలంగాణ రాష్ట్ర లక్షంగా పెట్టుకున్నామని , సౌర, పవన, జల, భూఉష్ణ, బయోమాస్ మరియు గ్రీన్ హైడ్రోజన్ ప్రగతిలో తెలంగాణ సత్తా చాటాలని లక్ష్యం అన్నారు .

పీఎం సూర్యఘర్ పథకం క్రింద సోలార్ రూఫ్ టాప్ ను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు . పీఎం కిసాన్ ఏ పథకం క్రింద రైతులు తమ వ్యవసాయ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా మిగిలిన విద్యుత్ ను డిస్కం కు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు . పీఎం కిసాన్ సి పథకం కింద 7.5 కిలో వాట్ల సోలార్ ద్వారా నడిచే పంపు సెట్ ను లైవ్ డెమో ద్వారా రైతులకు వివరించారు . ఈ పంపు సెట్ వలన వాడనప్పుడు అదనపు ఆదాయం సమకూరుతుందని వివారించారు . రైతులకు రాయితీలతో కూడిన సోలార్ పథకాలు సద్వినియోగపరుచుకోవాలని చెప్పారు . మోడల్ సోలార్ విలేజ్ లో సోలార్ స్వయం సమృద్ధి లక్ష్యంతో రాష్ట్రంలోని 81 గ్రామాలు పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేయడం జరిగిందని . ఈ పథకం క్రింద 38,216 గృహ వినియోగదారులు, 16,078 వ్యవసాయ వినియోగదారులు నమోదు చేసుకున్నారని చెప్పారు.

అలాగే వినియోగదారులకు, రైతులకు విద్యుత్ వినియోగంలో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు మే 1వ తేదీ నుండి 7 వరకు వారం రోజుల పాటు సర్కిల్ పరిధిలో విద్యుత్ భద్రత వారోత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని చెప్పారు .విద్యుత్ ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకురావడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యుత్ వినియోగంలో నిర్లక్ష్యం, అజాగ్రత్త , ఆలసత్వం కారణంగా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, స్వీయ నియంత్రణ ముఖ్యమని అన్నారు .

నిర్లక్ష్యంగా విద్యుత్ పరికరాల వినియోగం, పాడైన నాసిరకం, అతుకుల వైర్ల వినియోగం, ఎర్తింగ్ లేకపోవడం, తడిసిన చేతులతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవడం వలన ప్రమాదాలు జరుగుతాయని చెప్పారు .

రైతులకు కీలక సూచనలు:

తెగి పడిన విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదు, వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి

తడి చేతులతో స్విచ్‌లు, పరికరాలు ఆపరేట్ చేయరాదు

గృహాల్లో, వ్యవసాయ క్షేత్రాల్లో సరైన ఎర్తింగ్ వ్యవస్థ ఉండాలి

మీటర్లు, సర్వీస్ వైర్లు, స్విచ్‌బోర్డులు సకాలంలో తనిఖీ చేయించుకోవాలి

రైతులు మోటార్లు, పంప్‌సెట్లు వాడేటప్పుడు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

మోటార్ స్టార్టర్ల వద్ద ఇన్సులేషన్ సరిగా ఉండాలి

తడి నేలపై నిలబడి స్విచ్ ఆన్ చేయరాదు

విద్యుత్ లైన్లకు సమీపంలో నీటి పైపులు, లోహ పరికరాలు ఉపయోగించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

విద్యుత్ శాఖ సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్రమాదకర లైన్లు, వంగిన విద్యుత్ స్తంభాలు, పాత వైర్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపడుతున్నారు. వినియోగదారులకు నిరంతరాయంగా, సురక్షితంగా విద్యుత్ సరఫరా చేయడం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# జహీరాబాద్ ఎస్సైగా లవ కుమార్




**జహీరాబాద్, మే 7 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ పట్టణ ఎస్ఐ గా లవ కుమార్ బదిలీపై వచ్చారు. వట్టిపల్లి నుండి బదిలీ అయిన ఎస్సై బుధవారం రాత్రి పట్టణ ఎస్ఐగా తన బాధ్యతలను స్వీకరించారు. జహీరాబాద్ ఎస్సైగా పనిచేసిన వినయ్ కుమార్ సంగారెడ్డికి బదిలీపై వెళ్లారు.

## రైతు సంగ్రామ సభ కాదు, బి ఆర్ ఎస్ పార్టీ అక్రోశ సభ.

## ఖమ్మం లో అన్నదాతలకు సంకెళ్లు వేసిన చరిత్ర బి ఆర్ ఎస్ పార్టీది

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 07 2026 ఏటూరు నాగారం**కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చిటమట రఘు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ లో నిర్వహించినది రైతు సంగ్రామ సభ కాదని బి ఆర్ ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన వారి ఆక్రోసా సభ మాత్రమేనని మండల పార్టీ నాయకులు చిటమట రఘు అన్నారు భవిష్యత్తులో అధికారం దక్కదనే భయంతో ఈ సభ నిర్వహించారని అన్నారు

బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతు సంక్షేమాన్ని విస్మరించి నేడు రాజకీయ మైలేజ్ కోసం మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.

బిఆర్ఎస్ పార్టీ 1లక్ష రూపాయల రుణమాఫీ అని చెప్పి 4 దపాలుగా ఇవ్వడం వల్ల బ్యాంకుల్లో అప్పు అట్లనే ఉండి వడ్డీకి ఆ లక్ష రూపాయలు సరిపోయాయని, అసలు అప్పు బ్యాంకు లో ఉండిపోయిందని అన్నారు. ఒక రైతు బంధు అని పేరు చెప్పి

రైతులకు సబ్సిడీ మీద పనిమోట్లు ఇచ్చిన దాఖలు లేవు అని అన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం ఆధునిక వ్యవసాయ రంగ అవిష్కృతమే లక్ష్యంగా ముందుకు పోతుందని అన్నారు

రైతు మేలా లో స్టాల్స్ సందర్శనలో రైతుల ఆసక్తి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల ఎంతో శ్రద్ధతో ఉందని ఆరో తారీఖున హన్మకొండలో హార్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మేళలో 150 స్టాళ్లను ఏర్పాటు చేసి ఆధునిక యంత్ర పరికరాల పశుపోషణ, చేపల పెంపకం, కుందేలు, కముజు పిట్టలు, చిలుకలు, పుంగనూరు పశు సంపద, చిరుధాన్యాలు, వరి నాట్లు వేసే యంత్రాలు, ట్రాక్టర్ వరి కోత మిషన్లు, విత్తనాలు విత్యే మిషన్లో, సోలార్ తో నడిచే మోటర్లు, కల్టివేటర్లు, రోటో వెయిటర్లు, వాటర్ పంపులు, బ్రష్ కట్టర్లు, డ్రోన్లు, ఎరువులు నానో యూరియా పై అవగాహన ఉద్యానవనం పట్ల పరిసరాల స్టాల్స్ పంట మార్పిడి పంటల సాగులో మెలకువలు పంట సరుకు నాణ్యత గురించి రైతులకు అవగాహన కల్పించారు.

వ్యవసాయాన్ని ఆధునికరణ చేస్తున్నారు

తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయాన్ని సంపాదించే విధంగా రైతన్నలను ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకు పోతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు

అదేవిధంగా రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఒకేసారి చేయడం జరిగిందని అన్నారు రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వరి ధాన్యానికి కింటాకు 500 రూపాయల బోనస్ ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని, రైతు భరోసా సంవత్సరానికి 12 వేల రూపాయలు రైతన్నల అకౌంట్లో డబ్బులు వేస్తుందని అన్నారు.

పంట నష్టపరిహారం కింద ఎకరాకు 10వేల రూపాయల చొప్పున సహాయం అందిస్తుందని తెలియజేశారు

# హేమాచల లక్ష్మీనరసింహ స్వామి గుట్టపై. సైనిక స్థావరాలు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 07 2026 మంగపేట** మంగపేట మండలంలోని శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి స్వయంబు దేవాలయమైన మల్లూరు ఆరవ శతాబ్దంలో కాకతీయలచే నిర్మించబడిన శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి స్వయంభు దేవాలయం చూడడానికి అనేక ప్రాంతాల నుంచి స్వామివారి దర్శించుకుని చింతామణి జలపాతం లో స్నానాలు చేసి చింతామణిలో వచ్చే నీరు భక్తులు సేవిస్తూ తమ కున్న అనారోగ్య సమస్యలు ఆ నీటితో తగ్గుతాయని పురాతన గాధలలో లిఖించబడిన చరిత్ర ఆధారంగా వాటిని భక్తులు సేవిస్తూ ఉంటారు ఆరవ శతాబ్దంలో దక్షిణ భారతదేశంలో పరిపాలించిన కాకతీయులు మల్లూరు





గుట్టపై రాజ్య పరిపాలన స్థావరం ఏర్పాటు చేసుకుని పరిపాలన చేసేవారని చరిత్ర ఆధారాలు తెలియజేస్తున్నాయి అలాగే మల్లూరు గుట్టపై కాకతీయుల నిర్మించిన సైనిక గుడారాలు బావులు గిడ్డంగులు భూగర్భ రహస్య ప్రాంతాలు మరెన్నో మల్లూరు గుట్టపై ఇప్పటికి కనబడుతున్నాయి కాకతీయులు నిర్మించిన కట్టడాలు శిథిల వ్యవస్థలో కనబడడంతో భక్తులు మళ్లీ కాకతీయులు ఏర్పాటుచేసిన కట్టడాలను పునరుద్దించాలని కోరుతున్నారు

# పారిశుద్ధ్య పనుల నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం

# పస్తాపూర్ లో పర్యటించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, మే 7 ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ పనుల నిర్లక్ష్యం పట్ల అధికారులపై ఎమ్మెల్యే మాణిక్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలోని పస్తాపూర్ లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. చెత్తను రోడ్ల పక్కన వేయడంతో పాటు, మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండడాన్ని గమనించి అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే తో పాటు స్థానిక నాయకులు తంజిమ్, పురుషోత్తం రెడ్డి శివకుమార్ స్వామి, తదితరులు ఉన్నారు.

## అదుపుతప్పి అడవిలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

## ప్రాణాలతో బయటపడ్డ ప్రయాణికులు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 07 2026 తాడ్వాయి** బుధవారం రాత్రి 12:30 గంటలకు హనుమకొండ నుండి ఏటూరు నాగారం వచ్చే క్రమంలో తాడువాయి మండలంలోని కొండపర్తి వద్ద అదుపుతప్పి అడవిలోకి తీసుకెళ్లింది ఎదురుగా వచ్చే ఇసుక లారీల లైట్ వెలుతురుకు అదుపుతప్పి దూసుకెళ్లినట్లు డ్రైవర్ తెలియజేశారు అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ప్రాణాలు అరచేతుల పెట్టుకొని బయటపడ్డారు ఇసుక లారీలతో ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయని ఆర్టీవో అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని ఇసుక లారీలకు అమ్మర్చిన ఎల్ఈడి లైట్లు తొలగించి ప్రయాణికుల ప్రాణాలను కాపాడవలసిందిగా ఆర్టీవో అధికారులను కోరుతున్నారు

# సమ్మెబాట వీడిన మున్సిపల్ కార్మికులు విధుల్లో చేరిక



**జహీరాబాద్, మే 7 ప్రజాబలం ప్రతినిధి :** జహీరాబాద్ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న పీఎఫ్ ఈఎస్ఐ సమస్య పరిష్కరించాలని జమచేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా సమ్మె నిర్వహించి విజయం సాధించడం జరిగింది. పెండింగ్లో ఉన్న పీఎఫ్ ఈఎస్ఐ ని సుమారు ఒక కోటి 33 లక్షల పైచిలుకు డబ్బులను మున్సిపల్ నుండి జమ చేసిన సందర్భంగా సమ్మెను విరమించి కార్మికులు విధుల్లో చేరిన చేరడం జరిగింది ఈ సందర్భంగా ఉదయం అటెండెన్స్ పాయింట్ వద్ద కార్మికులు మిఠాయిలు పంచుకునీ సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై సిఐటియు నిరంతరం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందని ఆందోళన ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అందులో భాగంగానే ఈఎస్ఐ పిఎఫ్ జమ చేయాలని సమ్మె నిర్వహించడం జరిగిందని భవిష్యత్తులో ఇలా పెండింగ్ ఉండకుండా వెంట వెంటనే చెల్లించాలని కోరారు. పెండింగ్ పీఎఫ్ ఈఎస్ఐ జమ చేసిన మున్సిపల్ కౌన్సిల్ కు అధికారులకు సిఐటియు తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ఐక్యంగా పోరాడిన కార్మికులకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.



సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులోనూ ఉద్యమాలు పోరాటాలు నిర్వహించాలని ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంజీవ్ మోహన్ యశోదమ్మ సిద్దమ్మ తదితరులు పాల్గొన్నారు

# రైతు సంగ్రామ సభ కాదు, బి ఆర్ ఎస్ పార్టీ అక్రోశ సభ.

## ఖమ్మం లో అన్నదాతలకు సంకెళ్లు వేసిన చరిత్ర బి ఆర్ ఎస్ పార్టీది

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 07 2026** ఏటూరు నాగారంకాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చిటమట రఘు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ లో నిర్వహించినది రైతు సంగ్రామ సభ కాదని బి ఆర్ ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన వారి ఆక్రోసా సభ మాత్రమేనని మండల పార్టీ నాయకులు చిటమట రఘు అన్నారు భవిష్యత్తులో అధికారం దక్కదనే భయంతో ఈ సభ నిర్వహించారని అన్నారు

బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతు సంక్షేమాన్ని విస్మరించి నేడు రాజకీయ మైలేజ్ కోసం మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.

బిఆర్ఎస్ పార్టీ 1లక్ష రూపాయల రుణమాఫీ అని చెప్పి 4 దపాలుగా ఇవ్వడం వల్ల బ్యాంకుల్లో అప్పు అట్లనే ఉండి వడ్డీకి ఆ లక్ష రూపాయలు సరిపోయాయని, అసలు అప్పు బ్యాంకు లో ఉండిపోయిందని అన్నారు. ఒక రైతు బంధు అని పేరు చెప్పి

రైతులకు సబ్సిడీ మీద పనిమోట్లు ఇచ్చిన దాఖలు లేవు అని అన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం ఆధునిక వ్యవసాయ రంగ అవిష్కృతమే లక్ష్యంగా ముందుకు పోతుందని అన్నారు

రైతు మేలా లో స్టాల్స్ సందర్శనలో రైతుల ఆసక్తి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల ఎంతో శ్రద్ధతో ఉందని ఆరో తారీఖున హన్మకొండలో హార్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ప్రజా పాలన



ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మేళలో 150 స్టాల్లను ఏర్పాటు చేసి ఆధునిక యంత్ర పరికరాల పశుపోషణ, చేపల పెంపకం, కుందేలు, కముజు పిట్టలు, చిలుకలు, పుంగనూరు పశు సంపద, చిరుధాన్యాలు, వరి నాట్లు వేసే యంత్రాలు, ట్రాక్టర్ వరి కోత మిషన్లు, విత్తనాలు విత్తే మిషన్లో, సోలార్ తో నడిచే మోటర్లు, కల్టివేటర్లు, రోటో వెయిటర్లు, వాటర్ పంపులు, బ్రష్ కట్టర్లు, డ్రోన్లు, ఎరువులు నానో యూరియా పై అవగాహన ఉద్యానవనం పట్ల పరిసరాల స్టాల్స్ పంట మార్పిడి పంటల సాగులో మెలకువలు పంట సరుకు నాణ్యత గురించి రైతులకు అవగాహన కల్పించారు.

వ్యవసాయాన్ని ఆధునికరణ చేస్తున్నారు

తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయాన్ని సంపాదించే విధంగా రైతన్నలను ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకు పోతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు

అదేవిధంగా రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఒకేసారి చేయడం జరిగిందని అన్నారు రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వరి ధాన్యానికి కింటాకు 500 రూపాయల బోనస్ ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని, రైతు భరోసా సంవత్సరానికి 12 వేల రూపాయలు రైతన్నల అకౌంట్లో డబ్బులు వేస్తుందని అన్నారు.

పంట నష్టపరిహారం కింద ఎకరాకు 10వేల రూపాయల చొప్పున సహాయం అందిస్తుందని తెలియజేశారు

# ఆర్థిక సహాయం అందజేసిన ఎలక్ట్రిషన్ అండ్ వైన్డింగ్ మండల కమిటీ



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 07 2026** ఏటూరు నాగారం ఏటూర్ నాగారం మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఎలక్ట్రిషన్ బొగ్గం రామకృష్ణ ప్రమాదవశాత్తు గాయపడినారు రామన్నగూడెం లోని ఒక వ్యక్తి కూలర్ ఫిట్టింగ్ చేసి తిరిగి ఏటూరు నాగారం మోటార్ సైకిల్ పై తిరిగి వస్తుండగా రాత్రి వేళలో ప్రమాదవశాత్తు కల్వర్టు వద్దపడిపోయారు తోటి ఎలక్ట్రిషన్ అండ్ వైండర్స్ మిత్రులు10 ,300 రూపాయలు కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేసినారు ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి గుండ్ల పెల్లి సత్యనారాయణ మండల అధ్యక్షులు దుర్గం దుర్గారావు ప్రధాన కార్యదర్శి ఎంపెల్లి నాగేశ్వరరావు గౌరవ అధ్యక్షులు ఎండి మన్సూర్ పాష పాలకుర్తి పాపయ్య స్వామి కాసర్ల నారాయణ కార్యవర్గ సభ్యులు నాగరాజు రతన్ కుమార్ వెంకటేష్ మనోజ్ కిరణ్ తదిరులు పాల్గొన్నారు

# ములుగు డిఆర్డిఏ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 07 2026 ములుగు** బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వడంలో 117% రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచినందుకు గాను బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు రావడం జరిగింది.

గురువారం ప్రజాభవన్ హైదరాబాదులో గౌరవ పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క చేతుల మీదుగా సిఈఓ సి ఆర్ పి దివ్య మేడం చేతుల మీదుగా అవార్డును గౌరవ ములుగు డిఆర్డిఓ చంద్రశేఖర్ ఏపీ డి శ్రీనివాస్ బ్యాంకు లింకేజీ డిపిఎం శ్రీనివాస్ ములుగు గట్టమ్మ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ తీసుకోవడం జరిగింది.

# సమీకృత కలెక్టరేట్ భవన చివరి దశ సుందరీకరణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 0 7 2026 ములుగు** గురువారం ములుగు గట్టమ్మ వద్ద నిర్మిస్తున్న నూతన సమీకృత కలెక్టరేట్ భవన చివరి దశ సుందరీకరణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండా, సమావేశపు గది,స్టేట్ బోర్డ్,ఛాంబర్,లిఫ్ట్, టాయిలెట్స్,గార్డెనింగ్ సుందరీకరణ పనులను పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండేలా నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవనం



ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఈ ఈ శ్యామ్ సింగ్, ఏ ఈ, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్నపేటలో ప్రజా దర్బార్ : జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మీ 07.2026 ములుగు** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మే 8వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 4.00 గంటలకు ములుగు మండలం జగన్నపేట ఎం పి యు పి ఎస్ ఎస్పాఠశాలలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమక్షంలో జగన్నపేట గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, గ్రామ పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.

గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# కేటీఆర్ గురించి మాట్లాడితే తోలు తీస్తాం

హైదరాబాద్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెజెడెంట్ కేటీఆర్ గురించి అడ్డగోలుగా మాట్లాడితే తోలు తీస్తామని మాజీ ఎంపీ మాలోత్ కవిత హెచ్చరించారు. ఎమ్మెల్యేసీ అద్దంకి దయాకర్ నువ్వు కేటీఆర్ పుట్టుక గురించి మాట్లాడిన మాటలు మీ అమ్మకు చెప్తే నీ దవడ పగలగొడ్తది. నీ పంపకాల గురించి మాట్లాడితే ఎందుకు అంత ఉల్లిక్కి పడుతున్నావు సీతక్క అని ప్రశ్నించారు. మేడారం గద్దెలు కూలి రమేష్ అనే పూజారి కొడుకు కాలు విరిగితే కనీసం పట్టించుకునే సోయి లేదు. మీరు ఎన్ని కేసులు పెట్టినా కేటీఆర్ వెంట్రుక కూడా పీకలేరని అన్నారు.

# ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి :: తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 07 2026 ములుగు**జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి అన్నారు.

గురువారం హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ముఖ్య ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అన్ని స్థాయిలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ పూర్తి చేయాలని, 10వ తేదీలోగా ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు మెటీరియల్ కిట్ లు, గుర్తింపు కార్డులు అందజేయాలని తెలిపారు. స్వీయ గణనపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఇండ్ల గణన శిక్షణకు బ్యాచ్స్ హాజరు, సి ఎం ఎం ఎస్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు.



కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్.జి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించనున్న ఇండ్ల గణన ప్రక్రియ కొరకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు.

ఇండ్ల గణన ప్రక్రియలో విధులు నిర్వహించే వారికి అన్ని స్థాయిలలో శిక్షణ పూర్తి చేయడం జరిగిందని, స్వీయ గణనను చేసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ప్రజలందరికీ తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు స్వీయ గణనపై అవగాహన కల్పించి లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సి పి ఓ ప్రకాష్, ఎస్ ఓ లాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణలో మాక్ డ్రిల్స్ స్పందన కీలకం డి. హరిచందనఐఏఎస్, కార్యదర్శి, రెవెన్యూ డి.ఎం.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 07 2026 ములుగు**మే 15న జరిగే టేబుల్ టాప్ ఎక్సర్ సైజ్‌కు సంబంధించి వివిధ శాఖల అధికారులు మరియు జిల్లాల యంత్రాంగంతో గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆమె మాట్లాడారు.మే 18న వివిధ జిల్లాల్లో రాష్ట్ర స్థాయి మాక్ ఎక్సర్ సైజ్‌లు జరగనున్నాయి తెలిపారు.

2025లో నిర్వహించిన మాక్ డ్రిల్స్ విపత్తు పరిస్థితుల్లో వివిధ శాఖల నుండి త్వరిత స్పందన మరియు సమన్వయ సేవలను నిర్ధారించడం లో ఎంతో ఉపయోగ పడ్డాయని కార్యదర్శి అన్నారు. ఇటువంటి వ్యాయామాలు క్షేత్ర స్థాయిలో లోపాలను గుర్తించడంలో సహాయ పడతాయని మరియు శాఖలు క్రమబద్ధమైన పద్ధతిలో ప్రణాళిక మరియు సంసిద్ధతను మెరుగు పరచుకోవడానికి అవకాశం కల్పిస్తాయని అన్నారు.



తెలంగాణ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ శ్రీ విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ మే 18న జరిగే వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు మరియు అటవీ అగ్ని ప్రమాదాలపై మాక్ ఎక్సర్ సైజ్‌లలో దాదాపు 60 శాఖలు మరియు కేంద్ర ఏజెన్సీలు పాల్గొంటా యని చెప్పారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ (ఎన్ డిఎంఏ) సహకారంతో తెలంగాణ 2025 డిసెంబర్ లో వరదలు మరియు పారిశ్రామిక ప్రమాదాలపై మొదటిసారి మాక్ డ్రిల్స్ నిర్వహించిందని, ఇది అంతర్-శాఖ సంసిద్ధతను మరియు విపత్తులకు త్వరిత స్పందనను గణనీయంగా బలోపేతం చేసిందని ఆయన అన్నారు.

2026 సంవత్సరానికి వరదల సంబంధిత మాక్ డ్రిల్స్ 13 జిల్లాల్లో, పారిశ్రామిక ప్రమాద డ్రిల్స్ ఐదు జిల్లాల్లో మరియు అటవీ అగ్ని మాక్ డ్రిల్స్ నాలుగు జిల్లాల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎక్సర్‌సైజ్‌ల విజయవంతమైన నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అన్ని శాఖలను ఆయన ఆదేశించారు. న్యూఢిల్లీ నుండి వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్న ఎన్ డి ఎం ఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ శ్రీ సుధీర్ బెహ్ల్ (రిటైర్డ్), వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు మరియు అటవీ అగ్ని పరిస్థితుల సమయంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల పాత్రలు మరియు బాధ్యతలపై వివరణాత్మక ప్రజెంటేషన్ ఇచ్చారు. 15వ తేదీన టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్ మరియు 18న జరిగే రాష్ట్ర స్థాయి మాక్ డ్రిల్స్ ఏర్పాట్లకు సంబంధించి ఆయన అనేక సూచనలు కూడా చేశారు.

ఈ ప్రజెంటేషన్‌లో అంతర్-శాఖ సమన్వయం, ప్రణాళిక, ఇన్సిడెంట్ రెస్పాన్స్ సిస్టమ్ మార్గదర్శకాలు, సహాయ శిబిరాల ఏర్పాటు, ఆసుపత్రి సంసిద్ధత, అటవీ అగ్ని ప్రమాదాలను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన నివారణ చర్యల గూర్చి వివరించడం జరిగింది.

ఈ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశపు గది నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి తో కలిసి హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, డి.ఎం.హెచ్.ఓ డా. గోపాలరావు, డి.పి.ఓ వెంకయ్య, డి.ఈ.ఓ సిద్దార్థ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంపత్, ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనుల వద్ద కొండచిలువ ప్రత్యక్షం భయాందోళనకు గురైన ఉపాధి కూలీలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 7 ప్రజాబలం సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండలం పరిధిలోగల, ఎస్,ఇటిక్యాల,గ్రామశివారులో జరుగుతున్నటువంటి, గత రెండు నెలల నుంచి జరుగుతున్నటువంటి, ఉపాధి హామీ పనులలో, ఉపాధి హామీ కూలీలు నీళు , తాగడానికి చెట్ల కింద కూర్చొని నీళ్లు తాగుతుండగా నిన్న బుధవారం ఎక్కడినుండి వచ్చిందో ఏమో కానీ,( కొండ చిలువ ) ఒక్కసారిగా వారు కూర్చున్న చెట్టు నీడకు రావడంతో, కూలీలు ఒక్క సారిగా ఉలిక్కిపడి, ఎక్కడి వారు అక్కడ చెల్లాచెదురై పోయారు, అది ఎట్టకేలకు గుబురు పోదల్లోకి వెళ్లిపోవడంతో, కూలీలు కాస్త నెమ్మదించి ఊపిరి పీల్చుకున్నారు, ఉపాధి హామీ పనులు చేస్తున్నటువంటి కూలీలకు, పని ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, లు గాని, ఎండకు నీడ కోసం టెంట్ గాని, లేకపోవడంతో, కూలీలు విశ్రాంతి కోసం చెట్లను ఆశ్రయిస్తున్నారు, అధికారులు ఈ విషయమై వెంటనే స్పందించి, పని ప్రదేశంలో టెంట్ ఏర్పాటు చేయాలని, అలాగే ఫస్ట్ ఎయిడ్ బాక్సులు కూడా ఇవ్వాలని , కూలీలు అధికారులను కోరుతున్నారు..

# దివ్యాంగులకు అండగా ఉంటాం..

**అర్హులందరికీ త్వరలో ఉపకరణాలు అందిస్తాం**

**ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు త్వరలో సైకిల్ పంపిణీ చేస్తాం**

**దివ్యాంగులకు సేవలందిస్తున్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులకు అభినందనలు**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**ఐఓసీఎల్ సీఎస్ఆర్ కింద జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో దివ్యాంగులకు రూ.83 లక్షల విలువైన 813 ఉపకరణాల పంపిణీ**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**

రాజన్న సిరిసిల్ల దివ్యాంగులకు అండగా ఉంటామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ భరోసా ఇచ్చారు. ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ సీఎస్ఆర్ కింద దివ్యాంగులకు రూ. 83 లక్షల విలువైన 813 ఉపకరణాలు అందించగా, జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సినారే కళామందిరంలో గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినికిడి యంత్రాలు, బ్యాటరీ సైకిల్స్, సుగమ్య కేన్, స్మార్ట్ ఫోన్, ఇతర పరికరాలు అందజేశారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందని, దివ్యాంగుల కోసం రూ. 1600 కోట్లు వెచ్చిందని తెలిపారు. దివ్యాంగులకు ఇప్పటికే సహాయ పరికరాలు ఇచ్చామని, భవిష్యత్తులో అర్హులందరికీ ఇస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. ఎంతో మంది దివ్యాంగులు ఆత్మ స్థైర్యం, మనోధైర్యంతో ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. దివ్యాంగులకు అందరూ మద్దతుగా ఉండాలని, వారిలో స్ఫూర్తి నింపాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం ఇస్తున్నామని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరగాలని, డ్రాప్ ఔట్ ఉండవద్దని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈ మేరకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ ఏడాది కూడా సైకిల్ లు ఇస్తామని, ఈ ఏడాది 15 వేలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. దివ్యాంగులు సంక్షేమానికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులకు అభినందనలు తెలియజేశారు.× ఉపకరణాలతో మరింత ముందుకు వెళ్లాలిశిబిరంలో పంపిణీ చేసే ఉపకరణాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని మరింత ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సుగమ్య భారత్ ... స్వశక్త భారత్ లో భాగంగా దేశ నిర్మాణం, అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు జిల్లాలో ఆరు శిబిరాలు ఏర్పాటు చేశామని, వైద్య పరీక్షలు చేయించి అర్హులను గుర్తించామని తెలిపారు. ఈ ఉప కరణాలతో దివ్యాంగులకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ లో 10 మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో యూ డీ ఐ డీ కేంద్రంలో అన్ని వసతులు కల్పించామని, వైకల్య నిర్ధారణ పరీక్షలు ప్రతి నెలా చేయిస్తున్నామని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వేములవాడ లో మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు హెల్ప్ డెస్క్, దివ్యాంగులకు సహాయం అందించామని గుర్తు చేశారు. సిరిసిల్లలోని డే కేర్ సెంటర్ లో సేవలను దివ్యాంగులు ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారాణి,ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఐఓసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ వినీత్ కౌల్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సీఎస్ ఆర్ హెడ్ హైదరాబాద్ కైలాస్ కాంత్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జడ్పీ సీఈవో వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి ప్రజల హక్కు.

**పూర్వీకుల ఆస్తి వారి వారసత్వానికే చెందాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం.**

**వైసిపి ప్రభుత్వ హయాంలో ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా?**

**వైసీపీ తెచ్చింది ఒకొక్క కుటుంబంపై 8 లక్షల అప్పు మాత్రమే**

**పుట్టపర్తి నియోజవర్గం లో అతి పెద్ద భారీ పరిశ్రమలు**

**1లక్షా 51 వేల 700 కోట్లు పెట్టుబడులతో ఏరోనాటికల్ డిపెన్స్ అకాడమీ ,రిలయన్స్ సోలార్ భారీ విద్యుత్ ప్రాజెక్ట్**

పరిశ్రమలు ఏర్పాటు తో మారనున్న పుట్టపర్తి నియోజవర్గ రూపు రేఖలు ఓడి చెరువు మండలం లో నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.

ఓడి చెరువు :07 మన పూర్వీకుల ఆస్తి వారి వారసత్వానికే చెందాలన్న ఉద్దేశ్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.ఓడి చెరువు మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో 530 మంది రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల భూ హక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వారసత్వ ఆస్తులపై పూర్తి హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి ఒక్క పెద్ద పరిశ్రమ కూడా రాలేదని విమర్శించారు. అయితే ప్రతి కుటుంబంపై సుమారు రూ.8 లక్షల అప్పు మోపారని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు.పుట్టపర్తి నియోజకవర్గంలో రూ.1 లక్షా 51 వేల 700 కోట్ల భారీ పెట్టుబడులతో ఏరోనాటికల్ డిఫెన్స్ అకాడమీ, రిలయన్స్ సోలార్ భారీ విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. ఈ పరిశ్రమల ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పుట్టపర్తి నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని పేర్కొన్నారు

# పిఠాపురం టీడీపీ ఇన్చార్జ్ పదవి నుంచి వర్మ తొలగింపు

పిఠాపురం వర్మకు టీడీపీ అధిష్టానం షాకిచ్చింది. నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ పదవి నుంచి తప్పించింది. ఇన్నాళ్లూ టీడీపీ ఇన్చార్జ్గా ఉన్న ఎస్వీఎస్ఎన్ వర్మ స్థానంలో నియోజకవర్గంలో పార్టీ వ్యవహారాల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనుంది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com